నవతెలంగాణ

స్వాతంత్ర్య దినోత్సవం

ప్రత్యేక అనుబంధం

హైదరాబాద్ | మంగళవారం | 15 ఆగస్టు | 2023 | ADVT FEATURE | I

77వ

అజరామరం మన స్వాతంత్ర్యం

▸▸ స్వేచ్ఛభారత్ ఏమి సాధించింది ▸▸ నామమాత్రం అవుతున్న ప్రజాస్వామ్యం

భారతదేశం సామ్రాజ్యవాదుల చెర నుండి బయటపడి స్వతంత్ర్య దేశంగా అవతరించి 76 సంవత్సరాలైంది. స్వాతంత్ర్య సాధన కోసం నేలకొరిగిన అసంఖ్యాకుల త్యాగనిరతికి పునరంకితమయ్యే ఉద్విగ్న సమయమిది. గాంధీ, నెహ్రూ, పటేల్ అకుంఠిత పోరాట పటిమకు ముందు రాణి లక్ష్మీబాయి, మంగల్ పాండే, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ అష్ఫకుల్లా ఖాన్, రామ్ ప్రసాద్ బిస్మిల్, ఉద్ధం సింగ్ వంటి ఎందరో త్యాగధనుల ఫలితమే మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్ర్యం. దేశానికి స్వతంత్రాన్ని సిద్ధించి పెట్టిన అమరవీరులకు భారత జాతి సర్వదా రుణపడి ఉంటుంది. మన స్వాతంత్ర్య సంగ్రామం అజరామరమైనది, శత్రుశేషం లేనిది.

చాలా దేశాలు స్వాతంత్ర్యాన్ని పొంది ఉండవచ్చు, అట్టి స్వాతంత్రం కోసం ఆ దేశ సైనికులు వీరోచితంగా పోరాటం చేసి ఉండవచ్చు, కానీ మన స్వాతంత్ర్య సంగ్రామంలో అసంఖ్యాకమైన ప్రజానీకమే అన్ని రకాల సైన్యం. అహింసా, శాంతి, సత్యాగ్రహాలే ఆయుధాలుగా పోరాడి సాధించిన ప్రత్యేకత ఇది. దేశానికి స్వాతంత్ర్యంతో పాటు, దాదాపు 12లక్షల మంది చనిపోయి, కోటిన్నర మంది నిరాశ్రయులైన, దేశ విభజన గాయాన్ని మిగిల్చిన ఆంగ్లేయుల దుర్నీతిని ఈ జాతి ఎన్నడు మర్చిపోదు. సంకుచిత వాదనతో మతరాజ్యంగా పాకిస్థాన్ ఏర్పడినప్పటికీ, ఏడు మతాలు వందలకొలది కులాలతో 22 అధికారిక భాషలు 122 బహుళ ప్రాచుర్యం గల భాషలు, 1600 ఇతర మాట్లాడగలిగిన భాషలతో విరాజిల్లుతున్న భారతదేశం సర్వమతాలకు నిలయమై లౌకిక రాజ్యంగా భిన్నత్వంలో ఏకత్వంగా విరాజిల్లుతున్నది.

200 ఏండ్ల ఆంగ్లేయుల పాలన కన్నా ముందే వందల సంవత్సరాలుగా భారతదేశం విభిన్న కులాలకు, భాషలకు, ఆచారాలకు ఆలవాలమై ఉన్నది. మతమనే ప్రస్తావన అత్యాధునికమైనది. ప్రపంచంలోని అనేక దేశాల మాదిరిగానే భారతదేశంపై కూడా ఎందరో సామ్రాజ్యవాదులు దండెత్తడం, కొంతకాలం పాలన సాగించడం ఆ తర్వాత అది మరొకరి సొంతం కావడం జరిగింది. ఆక్రమించుకున్న ప్రతి ఒక్కరూ తమ మతాన్ని, అభిమతాన్ని, ఆచారాలను అమాయక ప్రజలపై బలవంతంగా రుద్ది బలిపశువులను చేశారు. దేశమంతా వివిధ సంస్థానాలుగా ఉండి, సంస్థానాధీశులు బ్రిటిష్‌కు దాసోహంగా ఉన్న పరిస్థితుల్లో విదేశీ పాలనను వ్యతిరేకించాలంటూ రాజుకుంటున్న ప్రతి పౌరుడి కాంక్షనూ మహాత్మా గాంధీ పెల్లుభికేలా చేసి పోరు మార్గం చూపారు. ఆయన ఆధ్వర్యంలో – కుల, మత, ప్రాంత, ధనిక,



బీద అనే తారతమ్యాలు లేకుండా స్వతంత్ర సంగ్రామంలో ఆనాటి ప్రజలంతా పాల్గన్నారు. నాటి స్వాతంత్ర్య సంగ్రామం కేవలం రాజకీయ మార్పు మాత్రమే కోరుకోలేదు. ప్రజా జీవన విధానాలలో మార్పు కోరుకున్నది, బానిసత్వం నుండి విముక్తి కోరుకున్నది, గౌరవప్రదమైన జీవితానికి నిర్దేశిత ఉపాధి లభ్యతను కోరుకున్నది, పాలకుల జవాబుదారీతనాన్ని, ప్రోద్భలాన్ని కోరుకున్నది. నిజం నిప్పులాంటిది. ఆ నిప్పు కూడా అప్పుడప్పుడు కదల్చకుంటే నివురు గప్పి కనుమరుగయ్యే ప్రమాదం ఉన్నది. చరిత్రకు సాక్ష్యాలుగా వాస్తవాలు లిఖించబడిన పుస్తకాలను కల్పిత వార్తల వాట్సాప్ ఫార్వర్డింగ్లు రీప్లేస్ చేశాయి. ఇందులో భాగంగానే స్వాతంత్ర్య సంగ్రామ హీరోలను కనుమరుగు చేసేలా ఒక దుష్ప్రయత్నం జరుగుతోంది. దండెత్తి రాజ్యాలను స్వాధీన పర్చుకున్న నియంతల వలే ప్రజాస్వామ్య యుగంలోనూ సర్వ జనుల సమ్మిళితమైన దేశ చారిత్రక ఐక్యతకు భంగం కలిగేలా అస్తిత్వ విభజన బీజాలను వెదజల్లుతున్నారు. ప్రాంతాలూ, మతాలూ, భాషలకు అతీతంగా సాగిన స్వాతంత్ర్య సంగ్రామాన్ని కొందరు మితవాదులకు ఆపాదించ జూస్తున్నారు. ఇలాంటి ప్రయత్నాల వల్ల దేశ సమైక్యత, మత సామరస్యం ప్రమాదంలో పడ్డాయి. సత్యాగ్రహం, సహాయ నిరాకరణోద్యమం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో అభేద్యమైన పాత్ర పోషించి స్వాతంత్ర్య సాధనలో కీలకంగా నిలిచిన కార్మికవర్గానికి వారసులుగా, విచ్ఛిన్నకర శక్తుల పట్ల జాగరూకులై ఉండటం మన కర్తవ్యం.

స్వేచ్ఛ భారత్ ఏమి సాధించింది

ఈ ముప్పావు శతక కాలంలో చాలానే సాధించాం. రవాణా వ్యవస్థల నుండి భారీ ప్రాజెక్టుల నిర్మాణం, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన విద్యాలయాలు, వైద్య పరిశోధనలకు భారతదేశం నెలవై ఉన్నది. స్వాతంత్రం పొందిన సందర్భంలో కేవలం 14శాతానికి పరిమితమైన అక్షరాస్యత నేడు 70శాతానికి చేరింది, రూ.2 లక్షల 70 వేలుగా నమోదైన దేశ స్థూల జాతీయోత్పత్తి నేడు 2.7 ట్రిలియన్ డాలర్లకు చేరింది (210 లక్షల కోట్ల రూపాయలు). అంతరిక్ష పరిశోధనల్లో దాదాపు స్వయం సమృద్ధి సాధించుకున్నాం. త్రివిధ దళాలతో సహా పరిపాలనా సంబంధిత అధికారులలెప్పుడూ ప్రభుత్వ గీత దాటలేదు. ఇది అభినందనీయం. ఆంగ్లేయుల ఆధీనంలో ఉంటే ఇవన్నీ సాధించగలిగే వాళ్ళమో కాదో చెప్పలేం. కానీ కేంబ్రిడ్జి యూనివర్సిటీ చరిత్రకారుల ప్రకారం 1700 సంవత్సరం వరకు ప్రపంచ స్థూల జాతీయ ఉత్పత్తిలో భారత్ 22.6 శాతం కలిగి ఉన్నది. ఆనాటికి ఐరోపా మొత్తం 23.3 శాతాన్ని మాత్రమే కలిగి ఉంది. ఆంగ్లేయులు భారత్‌ను విడిచి వెళ్లిన తర్వాత, 1952లో ప్రపంచ జీడీపీలో భారత్ 3.8శాతానికి పరిమితమైంది. ఇప్పుడది 3.09శాతం మాత్రమే. ఇవన్నీ ప్రపంచ బ్యాంకు నివేదికలోని వాస్తవాలు. స్వాతంత్ర్యం సిద్ధించే నాటికి 80శాతం జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడి స్థూల జాతీయోత్పత్తిలో 50శాతం వాటాను కలిగి ఉంది. ఇప్పుడు 60శాతం జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడి స్థూల జాతి ఉత్పత్తిలో కేవలం 17శాతానికే మాత్రమే పరిమితమైంది. 76 సంవత్సరాల స్వపరిపాలనను ఇది వెక్కిరించడం లేదా? ప్రత్యామ్నాయనికి బదులు గత్యంతరం లేని ఉపాధిగా వ్యవసాయం మారింది.

1947లో ఆంగ్లేయుల పాలన అంతమై భారతీయుల పరిపాలన మొదలైంది. ఇదేనా స్వాతంత్ర్యం అంటే? ఒక జాతికి స్వాతంత్ర్యం అంటే

మిగతా 5వ పేజీలో...





హరితహారం, పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం

- బడంగ్‌పేట్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు

నవతెలంగాణ-బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని డివిజన్ల పరిధిలో హరితహార కార్యక్రమం నిర్వహించటంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటానికి శానిటేషన్ సిబ్బంది, సంబంధిత అధికారుల సహకరంతో కృషి చేయటం జరుగుతుందని బడంగ్‌పేట్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజలు నూతనంగా నిర్మించే ఇంటి, ఇతర నిర్మాణాలకు మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు. లేని పక్షంలో చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. ప్లాట్లు కొనుగోలు చేసే ముందు వినియోగదారులు పాత గ్రామ పంచాయతీ అనుమతి ఉందా లేదా కొత్త లే అవుట్ చేశారా లేక హెచ్ఎండీఏ అనుమతి ఉందా అనే విషయం తెలుసుకుని ప్లాట్లు కొనుగోలు చేయాలన్నారు.. ప్రభుత్వ భూములను,పార్కులను, నాలాలను కబ్జాలు ఎవరు చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతనంగా ఇండ్ల నిర్మాణం చేసుకోవటానికి మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి తీసుకునే ప్రతీ ఒక్కరు తమ ఇండ్ల పరిసరాలల్లో విధిగా మొక్కలు నాటి పెంచాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు ఎవ్వరైనా చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించామన్నారు. గృహ సంబంధిత, ఇతర పన్నులను ప్రజలు సకాలంలో పూర్తిగా చెల్లించి మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రభుత్వ నిధులతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులను సంబంధిత కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇంజినీరింగ్ అధకారులు అభివృద్ధి పనుల నిర్మాణ విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా నిఘా పెట్టి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్ సిబ్బంది సమయ పాలన పాటించి పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ కోసం కృషి చేయాలని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలను, పార్కులను గుర్తించి అందులో హరితహారంలో భాగంగా మొక్కలను పెంచడంతో పాటు చుట్టు ప్రహరీలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు .ప్రజలు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేని పక్షంలో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ ఆదేశం మేరకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలందికీ చేరే విధంగా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ పథకాలను ప్రజలం దరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికా రులు, ప్రజల సహకారంతో ఆదర్శ మున్సిపల్ కార్పొరేషన్‌గా తీర్చి దిద్దటానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా వారికి రక్షణ కల్పించడం తన ముందున్న లక్ష్యమని కమిషనర్ సుమన్ రావు అన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మంత్రి సబితా

- బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం
- బీఆర్ఎస్ నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీతారెడ్డి

నవతెలంగాణ-చైతన్యపురి



మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అని బీఆర్ఎస్ నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీతా రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆమె నవతెలంగాణతో మాట్లాడుతూ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వందల కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. చేసిన అభివృద్ధి వల్లనే సబితమ్మ భారీ మెజార్టీతో గెలుపొందుతారని తెలిపారు. నియోజకవర్గంలో నిత్యం ప్రతి కార్యకర్తకూ అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వారికి చేరేందుకు మంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధి చేయాలనే పట్టుదల ఉంటే అది ఏ విధంగా చేసి చూపాలో మంత్రి సబితమ్మ చేసి చూపినట్టు చెప్పారు. బడంగ్ పేట, జల్‌పల్లి ,మీర్‌పేట్ మున్సిపాల్టీలకు ప్రత్యేక నిధులు తీసుకువచ్చి ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీ కూడా సబితమ్మకు పోటీలేరని అన్నారు.







విద్యార్థుల బంగారు భవితకు ..లార్డ్స్ విద్యాసంస్థలు

- సంపూర్ణ విద్యార్థిగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- చదువుతోపాటు సామాజిక బాధ్యత నేర్పిస్తాం
- లార్డ్స్ విద్యా సంస్థల చైర్మెన్ సిద్ధాల బీరప్ప


ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్‌రెడ్డి


లార్డ్స్ విద్యాసంస్థల చైర్మెన్ సిద్దాల బీరప్ప


ప్రో కబడ్డీలో మొదటి బహుమతి అందుకుంటున్న లార్డ్స్ విద్యార్థులు

(డి.రాందాస్)

ఎన్నో ఏండ్లుగా మహేశ్వరం నియోజకవర్గం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎంతోమంది విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేస్తున్న ఏకైక విద్యాసంస్థ లార్డ్స్ విద్యా సంస్థలు. కేవలం చదివే కాకుండా విద్యార్థులను అన్ని రంగాల్లో సంపూర్ణంగా తీర్చిదిద్దుతూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతూ ఉన్నత స్థానాల్లో నిలబెడుతున్న విద్యాసంస్థలు లార్డ్స్ విద్యాసంస్థలు. చదువుతోపాటు విద్యార్థులకు సమాజం పట్ల అవగాహన కల్పిస్తూ క్రమశిక్షణతో కూడిన సామాజిక బాధ్యతను విద్యార్థులకు నేర్పిస్తామని లార్డ్స్ విద్యాసంస్థల చైర్మెన్ సిద్ధాల బీరప్ప అన్నారు. 2005 సంవత్సరంలో బడంగ్‌పేట్‌లో ఒక స్కూల్‌ను ఏర్పాటు చేశాం. అప్పుడు 383మంది విద్యార్థులతో ప్రారంభమై నేడు 7 బ్రాంచీలతో 8వేల నుండి 9వేల మంది విద్యార్థులకు విద్యాబోధనలు అందిస్తున్నామని తెలిపారు. ఒక స్కూలు(383 విద్యార్థులు)తో ప్రారంభించి 7స్కూల్స్ వరకు పెరగటానికి ప్రధాన కారణం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతోనే సాధ్యం అయ్యిందని చెప్పారు. పాఠశాలలో కేవలం మొక్కుబడిగా చదువు మాత్రమే చెప్పి వదిలేయకుండా అర్హులైన చాలా అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధనలు చేస్తూ.. సమాజానికి మంచి పౌరులను, రాజకీయ నాయకులు, అధికారులను, వ్యాపార వేత్తలను అన్నీకంటే ముఖ్యంగా క్రమశిక్షణ కలిగిన సామాజిక బాధ్యత కలిగిన సమాజ శ్రేయస్సు కోసం పని చేసే వ్యక్తులను తయారు చేస్తున్నందుకే ఈరోజు మా పాఠశాల దినదిన అభివృద్ధి చెందుతుందని సంతోషం వ్యక్తం చేశారు. దీనికి సహకరిస్తున్న అందరికీ ధన్యవా దాలు తెలిపారు.

చదువుల్లోనే కాదు.. అన్ని రంగాల్లోనూ.. లార్డ్స్ విద్యార్థులు ప్రభంజనం

గత సంవత్సరం పదో తరగతి పరీక్ష ఫలితాల్లో లార్డ్స్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. నియోజకవర్గ పరిధిలోని ఈ పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత 10మంది విద్యార్థులు 10/10 సాధించారు. అలాగే గత సంవత్సరం జరిగిన ప్రో కబడ్డీ కేబిడి జూనియర్స్ సీజన్ 3 లో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు సత్తా చాటారు. హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఫైనల్స్‌లో కేంద్రీయ విద్యాలయం గోల్కొండపై లార్డ్స్ విద్యార్థులు 29 - 14 తేడాతో విజయం సాధించారు. రంగారెడ్డి జిల్లా స్థాయి కరాటే ఛాంపియన్షిప్‌లో లార్డ్స్ స్కూల్ విద్యార్థి రాకేష్ గోల్డ్ మెడల్ సాధించాడు. అక్షర నిర్మాణం ఫౌండేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆంగ్ల ప్రావీణ్యం పదకేతనంలో లార్డ్స్ స్కూల్ విద్యార్థి రిషితశ్రీ ప్రథమ స్థానంలో నిలిచారు. రోబో వేదాలో లార్డ్స్ విద్యార్థులు సత్తా చాటారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఒక ఫ్లాగ్ షీట్ ప్రోగ్రాం. ఈ రెండు ప్రోగ్రాంలు కూడా ఇన్‌స్పైర్‌కు ఎంపిక కావడం గమనార్హం. మొదటిది మెడిసిన్ రిమైండర్ డ్రైవర్ సేఫ్టీ సిస్టం ఈ రెండు భాగాలలో లార్డ్స్ విద్యార్థులు తమ సత్తాను చాటుకున్నారు. యూత్ గేమ్స్ అసోసియేషన్ పాండిచ్చేరిలో జరిగిన స్కూల్ గేమ్స్ అండర్ 17లో లార్డ్స్ విద్యార్థులు విజయకేతనం ఎగరేశారు. చిత్రలేఖనం, సైన్సు ఫెయిర్ తదితర అంశాలపై విద్యార్థులు ప్రావీణ్యం చూపిస్తూ తమతమ ప్రతిభకు వెలుగెత్తి చాటారు. కేవలం విద్యార్థులకే కాకుండా ఉపాధ్యాయులకు సైతం విద్యా బోధనలపై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న ఏకైక విద్యాసంస్థల లార్డ్స్ విద్యాసంస్థలు అని గర్వంగా చెప్పారు. అందుకే లార్డ్స్ విద్యాసంస్థలు అందరి మన్ననలు పొందుతూ దినదిన అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ విజయాలకు కారణం అయిన సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపుతూ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సమస్యలను వెలికితీస్తూ నిరంతరం ప్రజల పక్షంగా నిలుస్తూ నిర్భయంగా వాస్తవాలను ప్రచూరిస్తున్న నవతెలంగాణ దినపత్రిక దిన దిన అభివృద్ధి చెందుతూ ప్రజల కోసం, సమ సమాజం కోసం పనిచేయాలని ఆకాంక్షిస్తూ నవ తెలంగాణ యాజమాన్యానికి, ఉద్యోగస్తులకు, రిపోర్టర్లకు, పాఠకులకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.





జెండాను గుండెల్లో ఎగరేద్దాం..





వందల సంవత్సరాల బానిస సంకెళ్లను వీడి 76సంవత్సరాల కింద స్వాతంత్ర్య పతాకాన్ని ఎగరేసిన మన పూర్వీకుల ఘనతను స్మరించుకోవడం మన కర్తవ్యం. మూడురంగుల జెండా మన అస్తిత్వానికి ప్రతీక. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ అంటే ప్రస్తుత ఏలికలవలే కేవలం మూడురంగుల జెండాను ఎగురేయడం, సంబరాలు చేసుకోవడం ఎంతమాత్రం కాదు. ఆ జెండా రెపరెపల వెనుక దాగున్న లక్షలాది గుండెల తపనను, వేలాది జీవితాల త్యాగాలను గుర్తుచేసుకోవడం. మన స్వాతంత్రం ఎంతవిలువైనదో, రక్తతర్పణలు చేసిన నాటి త్యాగధనుల దేశభక్తి ఎంతగొప్పదో స్మరించడం వారి స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడం. ఇదే త్రివర్ణపతాకానికి మనమిచ్చే నిజమైన గౌరవం.

మనం గొప్పగా చెప్పుకుంటున్న ఈ కాలంలో కూడా ఒంటరిగా పోలీసుస్టేషన్‌కు వెళ్లడానికి జంకుతున్నాం. వ్యవస్థకు వ్యతిరేకంగా గళమెత్తడానికి భయపడుతున్నాం, సామాజిక మాధ్యమంలో కూడా స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేసే సాహసం చేయలేకపోతున్నాం. అటువంటిది వందల సంవత్సరాల బానిసపాలనలో, దేశం బ్రిటిష్ కబంధహస్తాలలో విలవిలలాడుతున్న కాలంలో దేశ స్వాతంత్రం కోసం ఎలుగెత్తడమే కాదు, తమ ధన మాన ప్రాణాలను తృణప్రాయంగా భారతమాత పాదాలముందు నిండు భక్తితో సమర్పించిన నాటి స్వాతంత్ర యోధుల ఘనతను, వారి నిష్కళంక దేశభక్తిని అందిపుచ్చుకోవడమే నేడు మనముందున్న కర్తవ్యం. ప్రపంచ చరిత్రలో అత్యంత పాశవిక ఘటనగా నిలిచిపోయిన 'జలియన్ వాలాబాగ్' సంఘటన ప్రపంచానికి తెలియడానికి నెలరోజులకుపైగా పట్టిందంటే నాటి నిర్బంధాన్ని ఏమని వర్ణించాలి!

నేడు సువిశాల భారతదేశం మన కండ్లముందు సుస్పష్టంగా కనిపిస్తున్నది. కానీ, నాడు 500 సంస్థానాల రూపంలో చిన్నాభిన్నంగా ఉన్న ప్రాంతాన్ని ఒక దేశంగా ఊహించుకుని, మాతృదేశ విముక్తికోసం ఎలుగెత్తిన నాటి తరాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సింది పోయి మనలో కొందరు వారి చిత్తశుద్ధిని ప్రశ్నించడం, వికృత ఉద్దేశాలను నాటి మహనీయులకు ఆపాదించడం దురదృష్టకరం. సర్వసత్తాక ఘనతంత్ర దేశంలో జీవిస్తూ కూడా విదేశీ పెట్టుబడులకు, సామ్రాజ్యవాదులకు దాసోహమంటున్న కొందరు నేటితరం సూడో దేశభక్తులనేమనాలి? నిర్బంధంలో కూడా రాజీపడకుండా గుండె ధైర్యాన్ని ప్రదర్శించిన, జీవితాలను తృణప్రాయంగా త్యాగంచేసిన నాటి స్వాతంత్ర యోధుల నిజాయితీని, నిష్కళంక దేశభక్తిని, ఔన్నత్యాన్ని దురుద్దేశంతో తూలనాడటం ఆకాశం మీద ఉమ్మేయడమే. మువ్వన్నెల జెండావెనుక దాగున్న మన పూర్వుల ఉద్దేశాలను, ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, కులమతాలకతీతమైన శాంతి, సహనం, సామరస్యాల ఔన్నత్యాన్ని నిలబెట్టడం, కొనసాగించడంలోనే మన దేశభక్తి దాగున్నదనేది అక్షరసత్యం. ఏడున్నర దశాబ్దాల కిందట ఆ స్ఫూర్తిదాతలు మనకందించిన ఆ జయకేతాన్ని నిజంగా ఎగురేయాల్సింది మనింటి గోడలమీదనో, సందుచివర జెండాగద్దెలమీదనో కాదు, మన గుండెల మీద.

విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఎమినెంట్ విద్యాసంస్థలు



- క్రమశిక్షణతో కూడిన విద్య ఏమినెంట్ లక్ష్యం
- ఎమినెంట్ విద్యాసంస్థల చైర్మెన్ వీవీ.రామారావు



(డి.రాందాస్)

చాలా సంవత్సరాల నుంచి ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఏకైక విద్యాసంస్థ ఎమినెంట్ విద్యా సంస్థలు. కేవలం చదివే కాకుండా విద్యార్థులను అన్ని రంగాల్లోనూ ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దుతూ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతూ విద్యావంతులుగా తీర్చిదిద్దుతూ ఉన్నత స్థానాల్లో నిలబెడుతున్న విద్యాసంస్థలు ఏమినెంట్ విద్యాసంస్థలు. చదువుతోపాటు విద్యార్థులకు సమాజం పట్ల అవగాహన కల్పిస్తూ క్రమశిక్షణతో కూడిన సామాజిక బాధ్యతను విద్యార్థులకు నేర్పిస్తామని ఏమినెంట్ విద్యాసంస్థల చైర్మెన్ వీవీ.రామారావు అన్నారు. రోజురోజుకూ మా విద్యాసంస్థలల్లో మంచి ఫలితా లు రావడానికి ప్రధాన కారణం ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు సహకారం తోనే ఇది సాధ్యం అయ్యిందని చెప్పారు. దానికితోడు పాఠశాల లో కేవలం మొక్కుబ డిగా డబ్బుల కోసం కాకుండా సేవా ధృక్పథంతో పాఠశాలను ఏర్పా టు చేశామని తెలిపారు. పేద విద్యార్థులకునాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. చదువు మాత్రమే చెప్పి వదిలేయకుండా అర్హులైన చాలా అనుభవం కలిగిన ఉపాధ్యా యులతో విద్యా బోధనలు చేస్తూ.. సమాజానికి మంచి పౌరులను అందిస్తున్నామని వివరించారు. అన్నికంటే ముఖ్యంగా క్రమశిక్షణ కలిగిన సామాజిక బాధ్యత కలిగిన సమాజ శ్రేయస్సు కోసం పని చేసే వ్యక్తులను తయారు చేస్తున్నందుకే ఈరోజు మా పాఠశాల దినదిన అభివృద్ధి చెందుతుందని సంతోషం వ్యక్తం చేశారు. దీనికి సహకరిస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మా పాఠశాలలో పూర్తిగా పేద విద్యార్థులు చదువుకోవడం జరుగుతుందని తెలిపారు. మా పాఠశాలలో దాదాపు 35శాతం మంది పిల్లలకు ఉచితంగా చదువు చెప్తున్నట్లు చెప్పారు. పేద విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించి సమాజ శ్రేయస్సు పని చేసే పౌరులను తయారు చేయడమే మా పాఠశాల ప్రధాన కర్తవ్యం అని తెలిపారు. ప్రతిఒక్కరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.





(మొదటిపేజీ తరువాయి)

తమను తాము స్థానిక భౌగోళిక సాంస్కృతిక పద్ధతుల ప్రకారం పాలించుకోవటమే కావచ్చు, కానీ సామ్రాజ్య వాదము ఈ 76 సంవత్సరాలలో అనేక రూపాలు తీసుకున్నది. సామ్యవాద పోకడలులేని ఏ రాజ్యమూ స్వేచ్ఛాయుత ప్రదేశం కాదు. సామ్రాజ్యవాద కాంక్ష వదిలిపెట్టని, పూర్తి పెట్టుబడిదారీ దేశమైన అమెరికా పౌరులకు అక్కడ ఉన్నంత స్వేచ్ఛా సమానత్వాలు, సమాన అవకాశాలు సమాన గౌరవాలు ప్రస్తుతం భారతదేశంతో సహా అనేక దేశాల్లో లేవు.

నామమాత్రం అవుతున్న ప్రజాస్వామ్యం

ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ఊపిరి పోస్తే పార్లమెంటు దానిని నిరాఘాటంగా కొనసాగించడానికి ప్రయత్నిస్తుంది. ఎన్నికల్లో ఓటమిని అంగీకరిస్తూ అధికార మార్పిడికి అందరూ సహకరిస్తుండటం ఇప్పటికైతే మనం సాధించిన ఘనతే. రిసార్టు రాజకీయాల నేపథ్యం దీనిపై అనుమానాలు రేకెత్తిస్తున్నది. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికల నిర్వహణకు మాత్రమే పరిమితమైంది. ఎన్నికల అనంతరం ప్రభుత్వ ఏర్పాట్లలో ప్రజాస్వామ్య విధానాలు పాటించబడటం లేదు. మెజార్టీ ఓట్లు పొందిన రాజకీయ పార్టీలు గద్దెనెక్కి పాలన చేస్తాయన్న నమ్మకం లేదు. ఎవరైనా ఎప్పుడైనా డబ్బుకు అమ్ముడుపోయి మెజార్టీ ప్రభుత్వాలు మైనార్టీగా, మైనార్టీ ప్రభుత్వాలు మెజార్టీగా మారుతున్న అసహజ పరిస్థితులు నేడు నెలకొన్నాయి. యథేచ్ఛగా పార్టీ ఫిరాయింపులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలన్నీ కూడా ప్రజా సమస్యలపై కాకుండా కుల మత ప్రాంతీయ విద్వేషాల ఆధారంగా జరుగుతున్నవి. సమాజ అసమానతలకు కారణం కులమేనని, దాని ప్రక్షాళనకు నడుం కట్టిన అంబేద్కర్ ఆశయం కొంతైనా సాధించగలమని భావించిన వాళ్లకి 76 సంవత్సరాల తర్వాత అదే చేదునిజం బయటపడుతోంది. కులమే రాజకీయాలను శాసించే స్థాయికి చేరింది. ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభాలుగా వ్యవహరించాల్సిన శాసన నిర్మాణం, కార్యనిర్వహణ, న్యాయ వ్యవస్థ, మీడియా అన్యాక్రాంతమైపోతున్నవి. శాసన నిర్మాణాలలో సలహాలకు, మార్పు చేర్పులకు తావు లేకుండా ఏకపక్షంగా సాగుతున్నది. రైతు చట్టాలు, విద్యుత్ సవరణల బిల్లు, కార్మిక చట్టాల సవరణ, ఢిల్లీ బిల్లు వంటివన్నీ కొన్ని ఉదాహరణలు. కార్యనిర్వహణ న్యాయవ్యవస్థలు కనీసం శాసనాలను తూచా తప్పకుండా పాటించడం వదిలిపెట్టి ఆ సమయంలోని పాలకులకు ఏజెంట్లుగా వ్యవహరించే స్థితికి పడిపోయాయి. రాజ్యాంగ నిర్దేశాల కన్నా రాజుల ఆజ్ఞలకే ప్రాధాన్యమి స్తున్నాయి. నాలుగో స్తంభమైన మీడియా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించేలా ప్రజలను మేల్కొల్పాసిన బాధ్యతను వదిలి ప్రభుత్వానికి వంది మాగదుల్లా వంత పాడుతున్నది. మీడియాలోని మెజార్టీ భాగం ఇలా వ్యవహరించడం వలన కాస్తో కూస్తో ప్రశ్నించిన వారందరినీ నిర్దాక్షిణ్యంగా జైలు పాలు చేస్తున్న సంఘటనలు ఉన్నవి. మణిపూర్ ఘటనలు బయటకు రాకుండా ప్రభుత్వాలు తొక్కిపెట్టేందుకు ప్రయత్నించినా సోషల్ మీడియా ప్రభావంతో బయటకు వచ్చింది. అయినా ఆ ఘటన గురించి మాట్లాడేందుకు ప్రధాని మోడీ మాట్లాడకపోవడం బాధాకరం. ప్రధాని మోడీ మాట్లాడ లేదు అని చెప్పేందుకు కూడా మెజార్టీ మీడియా సాహసం చేయలేదు. గత తొమ్మిదేండ్లకాలంలో చేయని నేరాలకు జైలు పాలైన పత్రికా ప్రతినిధులు 22 మంది. ప్రభుత్వ తీరును, వైఫల్యాలనూ ప్రజలకు వివరించగలరన్న మేధావి వర్గాన్ని జైల్లో నిర్బంధించి కనీసం వాదించుకునే అవకాశం లేకుండా చేస్తున్న ఫాసిస్టు ధోరణి నేడున్నది.

సర్వమత సమ భావన ప్రమాదంలో ఉన్నది

భారతదేశం సర్వమతాలకు, సంస్కృతులకు ఆచారాలకు నిలయమైనప్పటికీ 76 సంవత్సరాలుగా ఐక్యంగా ఉండగలగడం గొప్ప విషయమే కాదు విజయం కూడా. అదే సమయంలో స్వేచ్ఛాయుత రాజ్యాలుగా అవతరించిన పాకిస్థాన్ వంటి అనేక దేశాల్లో ఇంత ఐక్యత కొనసాగటం లేదు. ఇంతటి సహనాన్ని, మెజార్టీ అభిప్రాయానికి గౌరవాన్నీ ప్రదర్శిస్తున్న ప్రజలూ, పార్టీలూ అభినందనీయులే. కానీ ఈ ఐక్యత శత వసంతాల స్వతంత్ర్య భారత్ వరకు కొనసాగగలదా? సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్‌ను గౌరవించకుండా ఇది అసాధ్యం. ఎందుకంటే ఇప్పుడు లౌకికత్వం గురించి మాట్లాడటం అంటే మెజార్టీ మతాన్ని అవమానించినట్లేనని భావి ంచబడుతున్నది. మైనార్టీలైన ఇస్లాం, క్రైస్తవ మతాలు పరదేశీయమైనవిగా భావింపబ డుతున్నవి. కేవలం భావనకే పరిమితం కాకుండా అట్టి మైనార్టీలపైన విపరీతమైన దాడులు కొనసా గుతున్నవి. హిందూ మతానికి ఈ రెండు మతాలతో వైరమున్నట్లుగా భావితరాల మెదళ్లలో విషబీజాలు వేస్తున్నారు. ఇతర మతాల ప్రస్తావన హిందూ మత మనుగడ కు ప్రమాదమని తప్పుడు సంకేతాలు ప్రచా రంలో పెట్టబడుతున్నవి. ఇట్లాంటి పోకడల ను రాజ్యమే నేరుగా ప్రోత్సహిస్తున్న ది. మతపరమైన ఏకీకరణ కోసం దేవుడి గుళ్ల పేర భక్తి భావనను అడ్డం పెట్టుకొని ప్రజల భావోద్వేగాలను రెచ్చగొడు తూ సమా జంలో ఒక జాతి పై మరొక జాతికి వైరం విపరీతమయ్యేలా నేటి పాలకులు వ్యవహరి స్తున్నారు. ఈ పరిణామాలన్నీ, నివారించ కుంటే, భవిష్యత్తులో తీవ్ర రూపం దాల్చి మారణహోమానికి దారి తీయవని చెప్పలేం. అభ్యుదయవాదం అంటే అసాధ్య మైనదిగా భావవాదం, భక్తివాదం అంటే ఫలి తాలు ఇచ్చేదిగా ప్రజాజీవనంలో చూపించబడుతున్నది. దీనిని తిప్పి కొట్టే వారి సంఖ్య రోజురోజుకు తగ్గిపోతుంది. దేశ విభజనకు మత సంకుచితత్వం కారణం, మరి నేడు ఆ సంకుచితత్వం పెరిగిందా తగ్గిందా? విశాల భారత్ కోరుకునే వారు ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన సమయమిది.







మెడికల్ కోర్సు మాదిరిగానే ఆడియాలజీ స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజీ కోర్సు



నవతెలంగాణ-మల్కాజిగిరి

నాలుగు సంవత్సరాల గ్రాడ్యుయేట్ కోర్సు, నాలుగు సంవత్సరాల రిహాబిలిటేషన్ గ్రాడ్యుయేట్ కోర్సు, ఈ ప్రొఫెషనల్ కోర్సు చాల మంది ప్రజలకు తెలియదు. దీనిని అలైడ్ మెడికల్ కోర్సు అంటారు. ఈ కోర్సుకు సంభందించి హెలన్ కిల్లర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ రిహాబిలిటేషన్ ఫర్ ది డిజెబుల్ చిల్డ్రెన్, చైర్మెన్ లయన్ పఠాన్ ఉమ్మర్ ఖాన్‌తో నవతెలంగాణ ప్రతినిది ముఖాముఖి..

న.తె : ఈ కోర్సు మన దేశంలో, రాష్టంలో ఎక్కడ ఉంది.? ఎప్పుడు ప్రారంభించారు.?

ఖాన్ : మెడికల్ కోర్సు మాదిరిగానే ఈ రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనే సంస్థ (స్వతంత్ర ప్రతిపాదిత గల సంస్థ) డిల్లీ వారి అనుమతితో ఈ కోర్సు బ్యాచిలర్ ఇన్ ఆడియాలజీ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజీ దేశంలో దాదాపు 90 డిగ్రీ కళాశాలలు, 40 పీజి కాలేజీలు ఉన్నాయి. మన తెలుగు రాష్ట్రాల్లో కేవలం నాలుగు కాలేజీలు మాత్రమే ఈ కోర్సును నడుపుతున్నాయి. ఈ నాలుగు కాలేజీలు హైద్రాబాద్‌లో ఉన్నాయి. ఒకటి మాత్రం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, మూడు ప్రయి వేటు యాజమాన్యం ఆధ్వర్యంలో నడుస్తున్నాయి.

న.తె : మీరు ఎంతకాలంగా ఈ కళాశాల నడుపుతున్నారు.. ? ఇది ఏ యూనివర్సిటీ గుర్తింపు కలిగి ఉంది..?

ఖాన్ : హెలన్ కిల్లర్ కళాశాల గత 22 సంవత్సరాల నుండి బిఏ ఎస్ఎల్‌పి యూజి కోర్సును, అదే విధంగా 15 సంవత్సరాల నుండి పిజీ కోర్సు నడుపుతున్నాము. ఇది ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధంతో నడుస్తుంది.

న.తె : పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పిజీ)లో స్పెషలైజేషన్ ఏమైనా ఉందా..?

ఖాన్ : మొదట్లో పిజీ కోర్సు ఎంఏ ఎస్ఎల్‌పి ఉండేది. ప్రస్తుతం గత నాలుగు సంవ త్సరాల నుండి ఈ కోర్సు ఎంఎస్సీ ఆర్డి యాలజీ, అదే విధంగా ఎంఎస్సీ స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజీ రెండుగా స్పెషలైజేషన్ కలిగి ఉన్నాయి. ఈ రెండు పిజీ కోర్సులు మా దగ్గర ఉన్నాయి.

న.తె : బి.ఏ. ఎస్ఎల్‌పి యుజీ కర్సు చేసిన వారికి ఎలాంటి ఉద్యోగ అవకాశాలు ఉంటాయి..?

ఖాన్ : ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులల్లో స్పీచ్ అండ్ హీయరింగ్ క్లినిక్‌లల్లో, ప్రత్యేక పాఠశాలల్లో, చైల్డ్ గైడెన్స్ సెంటర్లలో, రిహాబిలిటేషన్ సెంటర్లలో ఉద్యోగం పొందవచ్చును. అంతే కాకుండా (ఆర్‌సిఐ) రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో రిజిష్ట్రేషన్ చేసుకొని స్వంతంగా క్లినిక్‌లు ఏర్పాటు చేసుకొని ప్రాక్టీస్ చేసుకోవచ్చును.

న.తె:కోర్సులకు విదేశాల్లో ఎలాంటి డిమాండ్ ఉంది?

ఖాన్ : దాదాపు 30 శాతం మంది విద్యార్థులు యుజీ, పిజీ కోర్సుల తర్వాత మా విద్యా సంస్థ, భారతదేశంలోని ఇతర విధ్యా సంస్థల్లో ఉత్తీర్ణులైన వారు యు.ఎస్,ఏ, కెనడా, యుకే, సింగ పూర్, మలేషియా,నైజీరియా, సౌత్ అరేబియన్ దేశాల్లో ఉద్యో గులుగా పనిచేస్తున్నారు.

న.తె:నాలుగు సంవత్సరాల బి.ఏ. ఎస్ఎల్‌పి తర్వాత ఎటువంటి చదువులుచదువచ్చు.?

ఖాన్ : ఇంతకు ముందు చెప్పినట్లుగా ఎంఎస్సీ ఆడియాలజీ, ఎంఎస్సీ ఎస్ఎల్‌పి, ఎంఏ లింగ్విస్టిక్, ఎంఎస్సీ సైకాలజీ, ఎంఏ ఇంగ్లీష్, ఎంబిఏ హాస్పిటల్ మేనేజ్‌మెంట్. అమెరికాలో ఐతేఏయూడి (డాక్టర్ ఐన్ ఆడియాలజీ) యూకెలో ఆడియాలజికల్ మెడిసిన్, ఆస్ట్రేలియాలో ఐతే ఆడియో టెక్నాలజీ కోర్సులు చేయవచ్చును.

న.తె : బిఏ ఎస్ఎల్‌పి తర్వాత ప్రభుత్వ ఉద్యోగాలకు ఎలాంటి పోటీ పరీక్షలు రాయవచ్చును..?

ఖాన్ : బిఏ ఎస్ఎల్‌పి అనునది అన్న ప్రొఫెషనల్ కోర్సుల మాదిరిగానే ఇది ప్రభుత్వం గుర్తించిన ఒక ప్రొఫెషనల్ కోర్సు. ఈ విద్యార్హతలతో ప్రభుత్వ ఆస్పత్రిలో ఉద్యోగాలు సం పాదించడమే కాకుండా అన్ని పోటీ పరీక్షలకు వీరు అర్హులు.

న,తె: కోర్సుల్లో చేరడానికి ఏఏ విద్యార్హతలు ఉండాలి..?

ఖాన్ : ఇంటర్ లేదా తత్సమానమైన కోర్సు బైపిసి,లేదా ఫిజిక్స్, బైలాజి, లేదా ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెకు నుంచి 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైవుండాలి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 45 శాతం మార్కులు ఉండాలి.

న.తె. అకాడమిక్ ఇయర్ ఎప్పుడు మొదలవుతుంది..?

ఖాన్ : ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి వారంలో నోటిఫికేషన్ విడుదల అవుతుంది, సెప్టెంబర్ మొదటి వారంలో తరగతులు ప్రారంభమవుతాయి,

న.తె.: బిఏ ఎస్ఎల్‌పిలో చేరేందుకు నిభందనలు ఏమిటి.?

ఖాన్ : ప్రస్తుత విద్యా సంవత్సరానికి గాను మాహెలెన్ కిల్లర్ ఇనిస్టిట్యూట్‌లో అడ్మిషన్ జరుగుతున్నాయి. చేరదలుచుకున్నవారు కళాశాల కరస్పాండెంట్‌ను సంప్రదించాలన్నారు. మా సంస్థ వెబ్‌సైట్ దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చున్నారు.

పండగ అంటే జరుపుకునేది..ప్రదర్శించేది కాదు..

"హర్ గర్ తిరంగా" పేరున దేశంలో జరుగుతున్న హడావిడి అంతా ఇంతా కాదు. హర్‌గర్‌తిరంగా అంటే ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగుంవేయాలి అని అర్థం. జాతీయ జెండాను ఎగురవేయాలి అన్నంతవరకు సరే కానీ ఆ జెండాను ఎగరవేయడానికి వున్న నియమ నిబంధనలు, వాటిని ఎలా పాటించాలి అన్న అంశాలను ప్రజలకు తెలియజేయకుండా, ప్రతిఇంటి పైన జెండా ఎగురవేయండి అని చెప్పడంలో జెండాకు గౌరవం ఇప్పించడం కన్నా చెప్పిన వారి మాటలకు గుర్తింపు ఇప్పించుకో వడమే ప్రధానంగా కని పిస్తున్నది. ఒక్కసారిగా అడిగితే ఎన్నుకోబడిన చాలామంది ప్రజా ప్రతినిధు లలో కూడాజెండారంగుల్లోవరుసక్రమంగాని, అవరోహణ ఆరోహణ క్రమంలో రంగులను గాని చెప్పడం అసాధ్యమే! అలాంటప్పుడు పల్లెల్లో నివసించే వాళ్ళు, ఎప్పుడో స్కూల్ చదువులు మానేసి పట్టణాల్లో అసంఘటిత రంగంలో పని చేసే వాళ్ళందరూ ఈ జెండాను ఎగరేసే క్రమంలో తప్పులు చేసే అవ కాశం ఉన్నదా లేదా? జాతీయ జెండాను తలకిందులుగా ఎగురవేస్తే నేరం. జెండా కర్రకుపైభాగం వరకు చేర్చకుండా ఎగరేస్తే అది సంతాపానికి సూచ కం(అవనతం). ఇలాంటి అనుకోని పొరపాట్లు జరిగితే వాటిని సోషల్ మీడి యాలో ఫోటోలు తీసి ప్రచారంలో పెడితే తెలిసో తెలియక చేసిన అలాంటి తప్పుల పైన ఎంతోమందిని శిక్షించాల్సి రావచ్చు. ఇలాంటి పని చేసే అవకా శం సరాసరి ప్రభుత్వమే ఇచ్చింది అని అంతర్జాతీయ సమాజము నిందించే అవకాశం ఉన్నది. పాఠశాలల్లో ప్రతిరోజు జాతీయ గీతాన్ని ఆలపించడం, కనీసం రెండుసార్లు జాతీయ పతాకాన్ని ఎగురవేయడం ఒక ఆనవాయితీ మాత్రమే కాదు తప్పనిసరి. అది సరైనదే. ఎందుకంటే బాల్యంలో ప్రతి ఒక్కరూ ఆ రకమైన దేశభక్తిని అలవర్చుకోవడం అవసరం.పెద్దయ్యాక కూడా జనగణమన పాడడానికి ఎవరూ సంకోచించరు, పాడుతున్నంత సేపు అందరూ పరవశించిపోతారు. విద్యాభ్యాసం అయిన తర్వాత ఏదో ఒక ఉపాధిలో స్థిరపడ్డాక క్రమం తప్పకుండా జాతీయ గీతాన్ని ఆలపించడం గానీ, జెండా వందనం చేయడం గానీ జరగదు. అలాంటి వాళ్ళని ఉన్నఫళంగా జండా ఎగంవేయండి ఇంటి పైన అంటే అది ఇబ్బందికరమైన పరిస్థితే! ఇంకో సమస్య ఏమంటే ఏదో ఒక కారణం వలన అనగా ఇంట్లోని అశుభం వల్లనో లేదా తెలియకపోవడం వల్లనో లేదా సరిగ్గా ఎగరేస్తామో లేదోననే భయం వల్లనో తమ ఇంటిపై జెండా ఎగరవేయకుంటే దానిని కూడా సమస్యాత్మకంగా మలిచే అల్లరి మొక్కలు లేవనగలమా? నివాస కాలనీల్లో ఘర్షణకు ఇది తావీయదా? ఈ అతి జాతీయ భావనల వల్ల జెండా ఎగరేయడమే కాదు ఎంత పెద్ద జెండా ఎగరేస్తే అంతా ఎక్కువ దేశభక్తి ఉన్నట్లుగా అనేకమంది అత్యుత్సాహపడుతుంటారు. అనేక చోట్ల పెద్ద పెద్ద జాతీయ జెండాలను తయారుచేసి ప్రదర్శిస్తారు ఆ తర్వాత రోజు ఆ జెండా వస్త్రము ఏమైందో ఎవరికీ తెలియదు. కొందరు ఉత్సాహవంతులు జాతీయ జెండాలను జేబుకు పెట్టుకునేలా సప్లై చేస్తారు. జెండా వందనం అయిన తర్వాత రోడ్డుపైన అట్లాంటి జెండాలన్నీ పడి వాటిపైన వాహనాలు మనుషులు తిరుగుతుంటారు. ఇది జాతీయ జెండాకు గౌరవంగా మనం భావించవచ్చా? గతంలో కొందరు అత్యుత్సాహకులు జాతీయ జెండా రంగుల్లో కేకు కట్ చేసినందుకు జాతీయ జెండా రంగున్న చీరను ధరించినందుకు చట్టరీత్యా ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటనలు మనం చూశాం. ఇప్పుడు కూడా జాతీయ జెండా రంగుల్లో టీషర్టు మరియు ఇతర వస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నారు. ఇది అంత ప్రోత్సహించదగినది కాదు. ఎందుకంటే జాతీయ జెండా రంగుల వరుస క్రమము ఎట్టి పరిస్థితుల్లోనూ మారకూడదు. దాని కొలతల్లోనూ మార్పు రాకూడదు. మనిషి సైజును బట్టి వస్త్రాలు ధరిస్తే అది జాతీయ జెండాకు అగౌరవం కూడా. సినిమా థియేటర్లలో జాతీయగీతం ఆలపించాలని చట్టం చేశారు. కొన్నాళ్ళ తర్వాత దానిని ఉపసంహరించుకున్నారు. ఇప్పుడు కొన్ని హాళ్ళల్లో జాతీయ గీతాలాపన జరుగుతున్నది కొన్ని చోట్ల జరగడం లేదు. థియేటర్లలో జాతీయ గీతాలాపన సందర్భంగా అందరూ లేచి నిలబడాలి కానీ కొందరు పాటిస్తున్నారు కొందరు పాటించడం లేదు. ఈ క్రమంలో అనేక చోట్ల వాగ్వాదాలు చట్టపరమైన చిక్కులు ఏర్పడ్డాయి. ఇలాంటి పోకడలన్నీ దేశభక్తిని జాతీయ భావాన్ని అందరిలో పెంపొందిస్తాయని అనుకోవడం అంత సరైంది కాదు.

ప్రగతి మెరిపించి...పట్టణం మురిపించి..!

- దేశంలోనే అతిచిన్న వయస్కురాలైన మేయర్ కావ్య అభివృద్ధిలో అందరికి ఆదర్శం
- 30ఏండ్ల నాటి సమస్యలు..త్వరితగతినే శాశ్వత పరిష్కారం
- అభివృద్ధి చేయడంలో ఇంజనీర్ అయిన మేయర్ కావ్య
- ప్రజా సమస్యలపైనే ఆమె దృష్టి..రూ.150కోట్లతో కార్పొరేషన్ అభివృద్ధి ఘనత ఆమెది
- మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డిల సహకారంతో జవహర్‌నగర్ రూపురేఖలు మార్చింది
- రాజకీయాల్లో తనదైన శైలితో... ప్రత్యర్థులకు చిరునవ్వుతో సమాధానం
- త్వరలోనే రూ.100 కోట్లతో చెన్నాపూర్ సర్కిల్ నుంచి నలువైపులా 100ఫీట్ల రోడ్ల విస్తరణ
- గతంలో ప్రగతికి నోచుకోలేని పరిస్థితి..నేడు ప్రగతి పనులతో ముందజ
- మౌలిక వసతులతో కొత్త పుంతను సంతరించుకుంటున్న జవహర్‌నగర్
- భగీరథతో ఉచితంగా నల్లా కనెక్షన్లు..మహిళల ముఖాలలో ఆనందాల వెల్లువ


ప్రధాన రహదారి పనులను పరిశీలిస్తున్న మేయర్ కావ్య



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఉమ్మడి రాష్ట్రంలో వెనుకబడ్డ ప్రాంతంగా తెలంగాణ ముందు వరుసలో ఉండేది.. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అనతి కాలంలోనే దేశం గర్వించే స్థాయికి చేరిందంటే ఉ ద్యమ స్ఫూర్తితోనే అభి. వృద్ధి జరిగిందని కండ్ల ముందే కనిపిస్తుంది. సీఎం కేసీఆర్ విజన్‌తో తెలంగాణ ప్రాంతంలో అభివృద్ధి సంక్షేమంలో పల్లెలు, పట్టణాలు రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. గ్రామ పంచాయతీగా ఉన్న జవహర్‌నగర్‌లో గతంలో కరెంటు లేక దీపాలతో, తాగడానికి నీరుదొరక్క, సరైన వసతులు లేక గడిపిన చేదు జ్ఞాపకాలను గుర్తు చేసు కుంటే కండ్లల్లో నీళ్ళు తిరగాల్సిందే. ఇంతింతై వటుడింతైఅన్న చందంగా..జవహర్‌నగర్ రూ.2.50 లక్షల జనాభాతో అతి పెద్ద కార్పొరేషన్‌గా అవతరించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే కార్పొరేషన్ దశదిశ మారిపోయింది.

అంతర్గత రోడ్లతో కార్పొరేషన్ ప్రగతి

జవహర్‌నగర్ పిల్లబాటలోనే ముండ్ల కంచెలు, చెట్లపొదల్లో ప్రజల నడుచుకుంటూ వెళ్ళేవారు... ప్రభుత్వం ఏర్పాటుతోనే కార్పొరేషన్‌లోని అం తర్గత రోడ్లు అద్దంలా మెరుస్తున్నాయి. వర్షా కాలం వచ్చిందంటే అడుగుతీసి అడుగు వేయ లేని మోకాళ్లలోతు నీటిలో నడువలేని స్థితిలో ఉండేవి. ఇక వాహనాలు అయితే బురదలో కూరుకుపోయిన ఘటనలు కోకొల్లాలు. రోడ్ల దుస్థితిని చూసి ప్రజలు బాధపడని రోజం టూ లేదు. కలలో కూడా ఊహించని విధంగా అంతర్గత రోడ్లు అభి వృద్ధి చెందడంతో కార్పొరేషన్ ప్రజల ఆనం దానికి అవధుల్లేకుండా రయ్...రయ్...మం టూ పోతున్న వాహనాలు చూస్తుంటే అభి వృద్ధే ముంగిట వెలిసిందని సంబుర పడుతున్నారు ప్రజలు.

భూగర్భ డ్రయినేజీతో...మురుగు మాయం...

కార్పొరేషన్‌లో మురుగు కాలువలు లేక రోడ్లపై మురుగు నీరు ఏరులై పారేది. మురుగు నీటిలో పందులకు పాన్పుగా మారేది. మురుగుతో బురదమైన నీటిలో దోమలు, ఈగలు చేరి ప్రజలు అనారోగ్యాలకు గురైయ్యేవారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి డివిజన్లో మురుగు కాలువలు నిర్మించడంతో మురుగు సమస్య శాశ్వతంగా తొలగిపోయింది.

కార్పొరేషన్‌లో దశాబ్దాల కల నెరవేరింది

జవహర్‌నగర్‌లోని బాలాజీనగర్, అంబేద్కర్ నగర్, గబ్బిలాలపేట, బీజేఆర్‌నగర్, మల్కారం ప్రాంతాల్లో నీరు దొరక్క ఇబ్బం దులు పడేవారు. గతంలో ఇంట్లో అవస రాలకే నీరు దొరక్క పడే కన్నీటి బాధలు తలచుకుంటేనే వణు కుపుడుతుం ది... పనికి వెళ్ళలేక నీటి కోసం ట్యాంకర్ల వద్ద మహిళలు పడి గాపులు కాసేవారు. నీరు దొరుకుతేనే ఇంట్లో అవసరాలు తీరేవి... నీటి బిందెలతో ఆడబిడ్డల కొట్లాటలు అన్ని ఇన్నీ కావు. పూర్తిగా పేద ప్రజలే నివసించే కార్పొరేషన్‌లో భగభగ మండే ఎండలో నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం దొరికిందంటే మిషన్ భగీరథ పుణ్యమే.

కార్పొరేషన్ ప్రజల ప్రశంసలు

చదువుకున్న వ్యక్తి మేయర్ కావడంతోనే జవహర్ నగర్ అభివృద్ధి చెందుతుందని కార్పొరేషన్ ప్రజలు సంబురపడుతు న్నారు. ఆసియా ఖండంలోనే అత్యధిక నిరుపేద ప్రజలున్న జవహర్‌నగర్‌కి బి.టెక్ చదవిన తొలి మేయర్‌గా మేకల కావ్య కావడం విశేషం. జవహర్‌నగర్ అభివృద్ధికి నిధులు వస్తున్నా యని ప్రజా సమస్యలు వెనువెంటనే పరిష్కారమవుతున్నా యన్నారు. ఏండ్ల నాటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతు న్నాయని ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. పేద ప్రజల కష్టసుఖాలు తెలిసిన కావ్య... ప్రతి డివిజన్‌ను ప్రగతి పనులతో అభివృద్ధి చేసి చూపిస్తుంటంతో ప్రజలు ఆనందపడుతున్నారు.



జరిగిన పలు అభివృద్ధి పనులను మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డికి వివరిస్తున్న మేయర్ మేకల కావ్య

మంత్రుల సహకారంతోనే పట్టణం అభివద్ధి

జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య

మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డిల నాయకత్వంలో జవహర్ నగర్ అభివృద్ధి చెందుతుందని మేయర్ అన్నారు. కార్పొరేషన్ గతంలో అభివృద్ధికి అందనంత దూరంలో ఉండేది. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రగతి పనులతో పట్టణం పరిమిలిస్తుందన్నారు. అంతర్గత డ్రయినేజీ, సీసీ రోడ్లతో అభివృద్ధి పరుగులు పెడు తుందని, సీఎం కేసీఆర్ కలలు కన్న బంగారు తెలంగాణలో భాగ స్వాములవుతున్నందుకు ఆనందంగా ఉందని అన్నారు. పేదలు అత్యధికంగా నివసించే జవహర్‌నగర్‌పైనే మంత్రి మల్లారెడ్డి దృష్టిపెడుతూ అభి వృద్ధికి అత్యధిక నిధులు కేటాయి స్తున్నారు. ప్రతి డివిజను కోటీకిపైగా నిధులు కేటాయిస్తూ... మౌలి వసతులు కల్పిస్తూ ఆదర్శ వంతమైననగరంలా తీర్చిదిద్దుతున్నట్లు ఆమె తెలిపారు.

పండగలన్నీ ఇంట్లో మొదలై.. వీధుల్లో జరుగుతున్నాయి



ఈరోజుల్లో పండగలన్నీ ఇంట్లో నుండి వీధుల్లోకి వచ్చాయి. అనగా ఇంటిలో కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవాల్సిన వాటిని, వీధిలో ప్రదర్శిస్తూ తమ ఆర్థిక, భావోద్వేగ బలానికి ప్రతీకగా మారుతున్నాయి. ఓ నాలుగు దశాబ్దాల క్రితం వరకు వినాయకుని పండుగ ఇంటికే పరిమితమై ఉండేది. కాలక్రమేనా ఊరికొక వినా య కుడు వెలిశాడు, ఆ తర్వాత వీధికొక్కటి, ఆ తర్వాత మూలకు ఒకటి. గౌరవంగా ఊరేగింపు చేసి నీటిలో నిమజ్జనం చేయాల్సిన వినా యక విగ్రహాన్ని విపరీతమైన శబ్ద వాయిద్యాలతో ఊరేగించి పోటాపోటీ నిమజ్జనమే నిజమైన భక్తిగా మార్చారు. వినాయక నిమజ్జనంతో పాటు ఓదశాబ్ద కాలం కింద మొదలైన దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట లు, అర్థ దశాబ్ద కాలం కింద మొదలైన హనుమజ్జయంతి ఊరేగింపులు ఇవే కోవలోకి చేరుతున్నాయి. వీటన్నిటిలో భక్తి ఉందా లేక బల ప్రదర్శన ఉందా, భావోద్వేగం ఉందా ఎవరికి వారే ఆత్మ విమర్శ చేసుకోవాలి. పెళ్లయిన కొత్త జంటను మేర్నె లేదా భారాత్ వంటి పేర్లతో ఊరేగించి బొడ్రాయి దగ్గర పూజలు చేయించి ఊరంతా పరిచయం చేస్తూ సంబరం చేసుకునేవారు. అలాంటి మనుషుల మధ్య సంబంధాల పెంపుదల కోసం జరిగే ఊరేగింపులను కన్నా ఉత్సవ విగ్రహాలనుకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామా! ఆలోచించుకోవాలి.నిజానికి భారత స్వేచ్ఛా స్వాతంత్ర్యలను బలిగొన్న ఆనాటి ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకంగా, ఆనాటి సంస్థానాధీశుల దాష్టీకాలకు వ్యతిరేకంగా స్వాతంత్ర దినోత్సవము అధికారికంగా నిర్వ హించాలి. ఆనాటి ఆంగ్లేయుల పాలనలోని లోపాలను ఎత్తిచూపకుండా, ఆనాటి సంస్థానాధీశుల బలవంతాలను వ్యతిరేకించకుండా కేవలం అతి జాతీయతా భావంతో జండా ప్రదర్శన చేయడం సందర్భోచితం కాదు. భారత స్వాతంత్ర్య గ్రామంలో కుల మత ప్రాంతాలకు అతీతంగా ప్రాణాలర్పించిన అశేష అమరవీరులకు నివాళులర్పిస్తూ ప్రభుత్వం అధికారిక లాంఛనసలతో జరపడం అవసరం. దీనిని మించి.. నెరవేరని స్వాతంత్ర్య లక్ష్యాలను మరొక్కసారి నెమరు వేసుకుని, వాటి సాధనకు పునరంకితమవుతామన్న ప్రతిజ్ఞ తీసుకోవడం నిజమైన స్వాతంత్ర దినోత్సవ సంబరం.

76 వసంతాలు నిండిన భారతావని



నిశ్శబ్దంతో పడే మంచుబిందువులు ..సుగంధపరిమళాలను వెదజల్లే పుష్పాలు.. వికసించడానికి దోహదపడినట్లే భారతీయసంస్కృతి, ప్రపంచ దేశాలను ప్రభావితం చేస్తూ వచ్చింది. ఈ భూ మండలంలో పుణ్యభూమి అని ప్రశంసించబడే ప్రదేశం ఏదైనా ఉందంటే అది కేవలం భారత దేశం మాత్రమే. అలాంటి భారతావనికి స్వాతంత్ర్యం సిద్ధించి 76 వసంతాలు నిండిపోయాయి. స్వతంత్రభారతం ఈ 76 సంవత్సరాలలో ఎన్నో రంగాలలో ఎంతో ప్రగతిని సాధించింది. ఇది నిర్వివాదాంశం. బాహ్యస్వాతంత్ర్యం మిరుమిట్లు గొలుపుతున్నా వేర్పాటువాదాలు, పరమత ద్వేషాలు, పరస్పర కలహాలతో సతమతమవుతూనే ఉంది నేటి భారతం. స్త్రీలపై దాడులు హత్యలు, ఆత్మహత్యలు పెరిగిపోయాయి. స్వాతంత్ర్య సమరం చేసి బాహ్యశత్రువులైన ఆంగ్లేయుల్ని తరిమికొట్టాం కానీ, అరిషడ్వర్గాలను జయించలేదు. ఈ అంతరింగిక శత్రువుల్ని ఎదుర్కొని 'ఆత్మ స్వాతంత్ర్యం 'సాధించడంలో ఘోరంగా విఫలమైనందువల్లనే, దేశప్రజలను ధర్మమార్గంలో పాలించి, శాంతిసౌఖ్యాలను అందించవలసిన దేశరక్షకులు దేశభక్షకులుగా తయారవుతున్నారు.ఈ సకల అశుభ లక్షణాలు స్వతంత్రదేశంకు నిర్వచనాలా?

మన ముఖం మనకు కనబడనట్టే మన ప్రవర్తనలో ముడతలూ మనకు కనిపించవు.ముఖానికి మెరుగులు దిద్దుకోవాలంటే అద్దం ఎలాగో మనలో మంచి మార్పు రావాలంటే ఆత్మవిమర్శ అలాగే.పూర్వాకాలంలో రాజులు, చక్రవర్తులు తమ పాలనను, ప్రవర్తనను సమీక్షించుకొనేందుకు మారువేషాల్లో వెళ్లి సామాన్య ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని తమ పాలనను విశ్లేషించుకుంటూ, తమలోపాలను సరిదిద్దుకొనేవారు.ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యధోరణి వల్ల ప్రజాస్వామ్యం అడుగంటుతోంది, వారిని మరుగుజ్జు వృక్షాల్లా మార్చేస్తోంది. ఈ విధంగా నేటి పాలకుల ప్రవర్తనవల్ల ఒక విధమైన నిరాశావాదంతోదేశం నిండిపోయింది."భ్రష్టులతోనిండిన ఈ దేశాన్ని తీర్చిదిద్దలేం" అనే నిరాశావాదం భారతీయులలో చోటుచేసుకుంది. నేను ఒంటరిగానైనా సరే దేశాన్ని కాపాడగలను, నా స్పర్శతో ఎడారులు నందనోద్యానవనాలవుతాయి, భీకరమైన పిడుగుధ్వని శ్రావ్యగానమౌతుందనీ, మహామృత్యువు మధురముక్తిగా మారుతుందన్న ఆశావాదంతో ప్రతిపౌరుడూ ముందుకు సాగాలి.నా దేశం అమరధామమని చాటాలి. ఇదే విధంగా పాలకులు త్యాగంలోనే శాశ్వతానందముందని,సర్వజనుల హితంలోనే నిజమైన సౌఖ్యముందని గుర్తెరగాలి.అప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం.

(వేమూరి శ్రీనివాస్)

ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

- సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం

నవతెలంగాణ-సిటీబ్యూరో



స్వాతంత్రోద్యమ విలువల ను, వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది అని సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వారు నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. 'బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా అనేక ప్రవాహాలు ఒక మహా ప్రవాహంగా తయారై స్వాతంత్ర్యాన్ని సాధించారు. కులాలకతీతంగా, మతాలకతీతంగా దేశ ప్రజలంతా సమైక్యంగా ఉద్యమించడం వల్లే స్వాతంత్రం సిద్ధించింది. స్వాతంత్రోద్యమ సమరంలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రముఖ పాత్ర పోషించింది. స్వాతంత్రోద్యమంలో మొట్టమొదట సంపూర్ణ స్వాతంత్రం కోరింది కమ్యూనిస్టులే. మొదట ఏ.ఐ.టి.యు.సి, ఏ.ఐ.ఎస్.ఎఫ్, ఏ.ఐ.కె.ఎస్ తదితర ప్రజా సంఘాలు స్థాపించి వివిధ తరగతులను స్వాతంత్రోద్యమంలో భాగస్వాములు చేసింది కమ్యూనిస్టులు. కార్మిక వర్గ పోరాటాలే కాక సామాజిక సమస్యల పైన కమ్యూనిస్టులు స్పందించారు. భూ సమస్యను దేశ ఎజెండా మీదికి తీసుకువచ్చింది కమ్యూనిస్టులే. భూస్వామ్య వ్యతిరేక, రాచరికం సంస్థానాల కు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాయుధ పోరాటాలు నిర్వహించి ప్రజలని విముక్తి గావించిన ఘన చరిత్ర కమ్యూనిస్టులది. ఈ క్రమంలో అనేకమంది తమ విలువైన ప్రాణాలను, జీవితాలను త్యాగం చేశారు. దురదృష్టవశాత్తు స్వాతంత్రోద్యమంతో సంబంధంలేని, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ముందు మోకరిల్లిన సావర్కర్ వారసులు బీజేపీ వారు దేశభక్తులుగా ముద్ర వేసుకోవడం విడ్డూరంగా ఉంది. స్వాతంత్రోద్యమ విలువలతో ఫెడరల్ స్ఫూర్తితో ఏర్పడిన సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వా మ్య, గణతంత్ర రాజ్యాంగంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తుంది. తమ రాజకీయ లబ్ది కోసం బిజెపి ప్రభుత్వం విద్వేషాలను పెంచుతుంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల ఆర్థిక అసమానతలు తీవ్రం గా పెరిగిపోతున్నాయి. ధరలు, నిరుద్యోగం పెరుగుతున్నాయి. స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో కేంద్రంలోని బీజేపీ కార్పొరేట్ అనుకూల, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా సమైక్యంగా ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైంది.



అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ అధ్యక్షురాలు లిక్కీ ఊర్మిళా రెడ్డి



నవతెలంగాణ-చైతన్యపురి

రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ఆర్కేపురం డివిజన్ బిఆర్ ఎస్ మహిళా అధ్యక్షురాలు లిక్కీ ఊర్మిళా రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆమె నవతెలంగాణతో మాట్లాడుతూ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని అన్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి నియోజకవర్గం రూపురేఖలు మారే విధంగా కృషిచేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతీ ఇంటికి ఏదో ఒక రూపంలో సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. దళిత బంధు పథకంతో దళితుల కుటుంబాల్లో వెలుగును నింపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందన్నారు.



జాతీయ జెండాలు పంపిణీ

నవతెలంగాణ-కాప్రా

భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆజాద్ కా అమృత్ మహెూత్సవ్ కార్యక్రమంలో భాగంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీల అసోసియేషన్ సభ్యులకు చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సోమవారం జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ప్రధాన మంత్రి , తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా అనే నినాదంతో చర్లపల్లిలోని కార్పొరేటర్ ఇంటిపై జెండాను కట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను వారి ఇంటిపై ఎగురవేయాలని కోరారు.జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది ద్వారా అన్ని కాలనీలకు జెండాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది రాజ్ కుమార్, నరేష్,లక్ష్మిశివ కృష్ణ, ఇన్‌చార్జ్ బాల్ రెడ్డి, నాయకులు ప్రభు గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,ధనుంజయ గౌడ్,వెంకట్ రెడ్డి, ముత్యాలు, కనకయ్య, నజీర్, గోపి, సోమయ్య, కుమారి,స్వామి, శ్యామ్,సాగర్,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




ఆర్కే పురం డివిజన్ చిత్రాలేఔట్ కాలనీలో ఇంటింటికీ జెండా కార్యక్రమంలో భాగంగా కాలనీవాసులకు జెండాలు పంపిణీ చేస్తున్న కాలనీ అధ్యక్షులు పెండ్యాల నగేష్, కార్యదర్శి గోదా కృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రేగట్టే సుధాకర్ రెడ్డి, మర్రి సత్యనారాయణ రెడ్డి,కిషోర్ రెడ్డి, వీర్ కుమార్,నర్సింగ రావు, ప్రకాష్, తిరుపతి రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.


నవతెలంగాణ-చైతన్యపురి



అన్ని రంగాల్లో యువత రాణించాలని బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో చర్లపల్లి డివిజన్ లో ఏర్పాటు చేసిన బీఎల్ఆర్ యూత్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా యువత కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు అందులో భాగంగా త్వరలోనే జాబ్ మేళా పెడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ యువకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా











అభివృద్ధి పథంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్

- స్వచ్ఛ సర్వేక్షన్‌లో కార్పొరేషన్‌కు జాతీయ స్థాయిలో 3వ స్థానం
- ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ అవార్డులు స్వీకరించిన మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, కమిషనర్
- 3 సంవత్సరాల కాలంలో రూ.226కోట్ల నిధులతో శర వేగంగా అభివృద్ధి
- రాష్ట్ర స్థాయిలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు ఉత్తమ 3వ ర్యాంకు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

శర వేగంగా అభివృద్ధి చెందుతున్న మున్సిపల్ కార్పొరేషన్‌లలో బడంగ్ పేట్ ఒకటి. ఈ క్రమంలో రాష్ట్రంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు మంచి గుర్తింపు వచ్చింది. గ్రామ పంచాయతీ నుంచి 2014లో మున్సిపల్‌గా 2019లో 8గ్రామ పంచాయతీలు బడంగ్ పేట్,అల్మాస్ గూడ,గుర్రంగూడ, నాదర్ గుల్,కూర్మల్ గూడ,బాలాపూర్,మల్లాపూర్,మామిడి పల్లి గ్రామాలతో కలిపి 32 డివిజన్లతో కలిపి మున్సిపల్ కార్పొరేషన్‌గా రూపాంతరం చెంది రాష్ట్రంలోనే అభివద్ధిలో ముందుకు దూసుకెళ్తోంది. మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పాలక మండలి,అధికారుల,ప్రజల సహకరంతో ఆదర్శ మున్సిపల్



కార్పొరేషన్ గా పేరు ప్రఖ్యాతులు సాధించుకుంది. 2020 జనవరి నెలలో చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మొదటి పాలక మండలి ప్రమాణ స్వీకారం చేసింది. అనంతరం అభివృద్ధిలో ఎంతో వెనుక బడి ఉన్న మున్సిపల్ కార్పొరేషన్‌లో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తు రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లకు ధీటుగా ముందుకు సాగుతున్నది.

మేయర్‌గా పారిజాత నర్సింహారెడ్డి ప్రజా ప్రతినిధుల, అధికారుల సహకరంతో కోట్లాది రూపాయల నిధులతో సీసీ,బీటీ రోడ్లు, డ్రయినేజీలు విద్యుత్ దీపాలు,అవుట్ లెట్, మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికీ తాగునీటి సౌకర్యం కోసం పైపు లైన్ నిర్మాణ పనులు,అవుట్ లెట్ నిర్మాణాలతో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎంతో కృషి చేస్తున్నారు. అదేవిధంగా ప్రజల సౌకర్యం కోసం రంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయం, నూతన మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణం,ప్రజా భవనం, క్రీడా మైదానం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనం, రూ.60 కోట్ల ఎస్.ఎన్. డి.పి.నిధులతో వరుద కాల్వల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. చెరువుల సుందరీకరణ చేయటం కోసం కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులు మంజూరు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 32 డివిజన్లలో ఉన్న ప్రభుత్వ పార్కు స్థలాలను గుర్తించి వాటిని ఆక్రమణకు గురి కాకుండా చేస్తున్నారు.

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ స్వరూపం

కార్పొరేషన్ ఆవిర్భావం : 2019 జూలై23.
విస్తీర్ణం 74.59చదరపు కిలోమీటర్లు
జనాభా 2లక్షల పైన,
మొత్తం డివిజన్లు 32,
కో ఆప్షన్ సభ్యులు 5
మొత్తం ఉద్యోగులు 350

అభివృద్ధి పనులు....

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.139కోట్లతో ప్రధాన రహదారుల నిర్మాణాలు, రూ.60 కోట్ల నిధులతో వరుద కాల్వల నిర్మాణ పనులు, రూ.4కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, రూ.10 కోట్లతో చెరువు సుందరీకరణ పనులు, రూ.6కోట్లతో సెంట్రల్ లైటింగ్ ఇంకా కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. నర్సరీల ఏర్పాటు, బటెల్ గుట్ట ఆధునీకరణ, మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవనం,ప్రజా భవనం,క్రీడా మైదానం ఇలా అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి సంక్షేమ కోసం ప్రత్యేక దృష్టితో కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాం. మున్సిపల్ అధకారుల,ప్రజా ప్రతినిధులు సహకారంతో ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేశాం,ఇంకా చేయాల్సి ఉంది.మూడు సంత్సరాల కాలంలో శర వేగంగా అభివృద్ధి జరిగింది.రానున్న కాలంలో ప్రజలకు అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి చేయటానికి తమ వంతు కృషి చేస్తాను.

– మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

ఓటరు జాబితాలో పేరు లేని వారు ఓటరుగా నమోదు చేసుకోండి

- హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

18 సంవత్సరాల వయస్సు నిండిన, ఆ పై వయస్సు గల వారు ఓటరు జాబితాలో పేరు లేని పక్షంలో ఓటరుగా నమోదు చేసుకోవచ్చని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు దాటిన వారికి ఓటరుగా నమోదుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించిన నేపథ్యంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటరు నమోదుకు www.voters.eci.gov.in లేదా ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌ను ఆన్‌లైన్‌లో డౌన్ లోడ్ చేసుకొని ఫారం-6లో పూర్తి వివరాలతో సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో సమర్పించవలెనని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ తెలిపారు. అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు వయస్సు పూర్తయ్యేవారు ముందస్తు గా ఓటరుగా నమోదు చేసుకోవచ్చునని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ చెప్పారు. పూర్తి వివరాలకు ఓటర్ హెల్ప్ లైన్ నెంబర్ 1950కు సంప్రదించవచ్చన్నారు.



పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సూచనల మేరకు సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ శామీర్‌పేటలోని అలియాబాద్, పల్లె దవాఖానలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్‌ఓ.. పల్లె దవాఖానలో అన్ని ఆరోగ్య సంరక్షణ రికార్డులను తనిఖీ చేసి, ప్రజలను చైతన్యపర్చాలని, ఆరోగ్య కేంద్రంలో సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవలను స్థానిక ప్రజలందరికీ అందించడంపై దష్టి సారించాలని వైద్యాధికారి, ఆశాలను ఆదేశించారు. ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు ప్రజల మరింత చేరువగా ఉండేందుకు మాతా, శిశ ఆరోగ్య సేవలు, నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్‌కు అవసరమైన ఔషధాల ఉచిత సరఫరా, తెలంగాణ రోగనిర్ధారణ సేవలు అందించాలని ఆదేశించారు.

సామాజిక వజ్రాలు



పుట్టిన ప్రతి జీవికి లింగ బేధం సహజం
ఆడజన్మ సార్ధకత
మగపుట్టుక అస్తిత్వం
రెండూ ప్రకృతి ప్రసాదించిన సహజాతాలే
మరి మూడవ శ్రేణికి చెందిన వారి మాట ఏమిటి?
వికృతి ప్రసాదించిన ఆకృతి అందామా?
ప్రకృతిలో వచ్చిన వింత పరిణామం అందామా?

శారీరక కోరికలు అందరికీ ఉంటాయి
మానసిక రుగ్మతలు కొందరికే ఉంటాయి
కోరికల కొలిమిలో కాలిన ఇనుప మనసులు ఇవి
లింగ, జాతి భేదాలు తెలియని తమస్సులు ఇవి
వెకిలి చేష్టలు, ఛీత్కారాలు భరించే వెటకారపు బతుకులు ఇవి
సమాజం వెలివేసిన బలి పశువులు ఇవి

శరీరంలో వచ్చిన అంద విహీనత వీరిదైతే
మన మనసులో ఉన్న మనోవికారాన్ని ఏమనాలి?
వీరికీ కలలూ, కోరికలూ ఉంటాయి
వీరికీ హక్కులూ, మొక్కులూ ఉంటాయి

సామాజిక హెూదా కు నోచుకోని అభాగ్యులు వీరు
విద్య, వైద్యం, వ్యాపారం, చట్టసభల్లో ఎండమావులు వీరు
వీరినీ ప్రామాణిక జీవులుగా గుర్తిస్తేనే కదా
అది సామాజిక బాధ్యత అవుతుంది

సృష్టికి భిన్నంగా యాతన భరిస్తూ
ప్రకృతికి విరుద్ధంగా జీవిస్తూ
అవమానాల అగ్నిగుండంలో నిరంతరం కాలుతున్న హిజ్రాలు
కారా సిసలైన వజ్రాలు?

సయ్యద్ ఖాసీం అలీ,
ప్రిన్సిపాల్,
శ్రీ చైతన్య టెక్నో స్కూల్,
కర్మన్ ఘాట్,
హైదరాబాద్.
9059022889

ది బెస్ట్ మేడిపల్లి పోలీస్‌స్టేషన్

నవతెలంగాణ-బోడుప్పల్

రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ దేశంలోనే ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా కేంద్ర హెూంశాఖ ఎంపిక చేసింది. దేశంలోని టాప్ 75పోలీస్ స్టేషనల్లో ది బెస్ట్ పోలీస్‌స్టేషన్‌గా మేడిపల్లి పోలీస్‌స్టేషన్ నిలిచింది. తెలంగాణ రాష్ట్రం నుంచి మూడు పోలీస్ స్టేషన్లను సెలెక్ట్ చేశారు. అందులో రాచకొండ కమిషనరేట్ పరిధిలో మేడిపల్లి పోలీస్ స్టేషన్‌ను కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ నుంచి ముగ్గురు సభ్యుల గల బందం ఆగస్టు 13న సందర్శించింది. పోలీస్‌స్టేషన్ పనితీరు, పౌరులకు అందిస్తున్న సేవలు, కేసుల నమోదు, పరిశీలన, మౌలిక సదుపాయాలు, పౌరుల అభిప్రాయంతోపాటు వివిధ భాగాలల్లో అందించిన సేవలను పరిగణలోకి తీసుకున్నారు.

దేశంలోనే ఉత్తమ ప్రతిభ

రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ దేశంలోని దాదాపు 17000 (17వేల) పోలీస్ స్టేషన్లలో 2023 సంవత్సరానికి గాను దేశం మొత్తం మీద ఉత్తమ ప్రతిభ కనబరిచిన 76 పోలీస్ స్టేషన్లలో ఒకటిగా కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఎంపిక చేసింది. స్టేషన్ పరిసర ప్రాంతాలు, స్టేషన్ మేనేజ్మెంటు,అడ్మినిస్ట్రేషన్ ఏ విధంగా ఉంది, కేసుల దర్యాప్తు వివరాలు, మహిళలు, చిన్నారులపట్ల జరుగుతున్న నేరాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో పరిశీలించారు. ముఖ్యంగా కేసు నమోదు, దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి కోర్టులో ఛార్జ్‌షీట్ ఏ విధంగా దాఖలు చేస్తున్నారో తెలుసుకున్నారు. అంతేకాకుండా పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంగతనాలను ఏ విధంగా నివారిస్తున్నారు, ప్రజలతో సత్సంబంధాలు ఏ విధంగా మెయింటైన్ చేస్తున్నారు అనే తదితర అంశాలతోపాటు సిటీజన్ ఫీడ్ బ్యాక్‌ను పరిగణలోకి తీసుకున్నారు. శాంతి భద్రతలను ఏ విధంగా కంట్రోల్ చేస్తున్నారు, సేఫ్టీ, సెక్యూరిటీ విషయంలో ప్రజలకు ఏ విధంగా పోలీసు సిబ్బంది ఎలాంటి సహాయ సహకారాలు అందిస్తున్నారో పరిశీలించారు. అత్యవసర సమయంలో డయాల్ 100 వ్యవస్థ ద్వారా ప్రజలకు ఏ విధంగా చేరువవుతున్నారో పరిగణలోకి తీసుకున్నారు.

ప్రత్యేకంగా అభినందించిన సీపీ

మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా ఎంపికకావడంతో అధికారులను, సిబ్బందిని సీపీ డీఎస్ చౌహాన్ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి తెలంగాణ పోలీసులకు అన్ని వర్గాల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయని సీపీ అన్నారు. రాచకొండ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలం దిస్తున్నామని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేస్తున్నామన్నారు. మహిళలు, చిన్నారుల భద్రతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి డీసీపీ జానకి ధరావత్, ఏసీపీ నరేష్ రెడ్డి, ఎస్‌హెచ్‌ఓ గోవర్ధనగిరి, స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్స్, సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. దేశంలోని ఉత్తమ పోలీస్ స్టేషన్ లలో మేడిపల్లి పోలీస్‌స్టేషన్ ఎంపిక కావడంతో సంతోషంగా ఉందని ఎస్‌హెచ్‌ఓ గోవర్ధనగిరి తెలిపారు.









ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా నేడు మనం స్వాతంత్ర ఫలాలు అనుభవిస్తున్నా మని వారు సదా. స్మరనీయులని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి సంస్థ చైర్మెన్ డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం లోని ఎన్. టీ.అర్ కళా మందిరం లో అర్. కె. ఫౌండేషన్ నిర్వహణలో పింగళి వెంకయ్యకు నివాళిగా కళా సమితి సౌజన్యంతో నృత్య నీరాజనం అర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ వేణు గోపాలాచారి మాట్లాడుతూ రంజిత్ కుమార్ స్ఫూర్తి ని నింపారని అభినందించారు.కళా పోషకుడు చిల్ల రాజశేఖర రెడ్డి అధ్యక్షత వహించారు.రంజిత్ కుమార్ ను ఢిల్లీ ప్రతినిధులతో కలసి వరల్డ్ రికార్డ్ ను అందజేశారు. కళా కారులకు పింగలివెంకయ్య విశిష్ట పురస్కారాలు అందజేశారు. వేదిక పై విశ్రాంత న్యాయమూర్తి మధుసూదన్, కళా అభిమానులు హరికృష్ణ,సూర్యారావు తదితరులు పాల్గొన్నారు






రిలే దీక్షకు అనుమతివ్వాలి..

- సౌత్ జోన్ డీసీపీ సాయి చైతన్యకు సీపీఐ(ఎం) వినతి పత్రం



నవతెలంగాణ - ధూల్ పేట్

ప్రజా సమస్యల భాగంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఆగస్టు19 తేదీన జరిగే బండ్లగూడ ఎమ్మార్వో కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సౌత్ జోన్ డీసీపీ సాయి చైతన్య ను సీపీఐ(ఎం) సౌత్ జిల్లా ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు కోటిరెడ్డి, సత్తార్, కృష్ణ , కిషన్ మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కై ప్రభుత్వం చేయిస్తున్న సర్వే ప్రజలకు ఆందోళన కలిగిస్తుందని అన్నారు. ప్రజల అవసరతను ఆసరాగా చేసుకుని ఎక్కువ శాతం చిన్న చిన్న విషయాలు ఒరిజినల్ ఆన్‌లైన్ చేసిన స్లిప్ లేదు అనీ, ఇంకా ఏదో లేదని విధంగా అధికారులు తిరస్కరిస్తున్నారన్నారు.అర్హులైన వారికి తిరస్కరించకుండా ఇండ్లు వచ్చే విధంగా అధికారులు ఆలోచనలు ఉండాలన్నారు. ఈ ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ నెల 19న ఉదయం11గంటలకు బండ్లగూడ ఎమ్మార్వో కార్యాలయం ముందు జరిగే రిలే దీక్ష ప్రజలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దీంతో డీసీపీ సానుకూలంగా స్పందిస్తూ ఎవరికి ఇబ్బందులు లేకుండా శాంతియుతంగా దీక్ష జరుపుకోవాలని తెలిపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.





అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బీఆర్ఎస్‌కు ఓటేయండి..

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - మీర్ పేట్

మహేశ్వరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4,7వ డివిజన్లలో రూ 2 కోట్ల 25 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మీర్ పేట్ కార్పొరేషన్ ను ఆదర్శ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతాం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహేశ్వరం పర్యటనలో విడుదల చేసిన రూ. 50 కోట్లతో మీర్ పేట్ కార్పొరేషన్ లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. తాగునీటి సమస్య లేకుండా చేయటానికి 210 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపడుతున్నట్లు నూతన పైప్ లైన్లు, ట్యాంకులు, రిజర్వాయర్లు కడుతున్నా మని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు తొందరగా ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మేయర్ దుర్గా దీప్లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిద్దాల లావణ్య, స్థానిక కార్పొరేటర్లు సిద్దాల బీరప్ప, సిద్దాల పద్మ అంజయ్య, పార్టీ అధ్యక్షులు కామేష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.







మిరాలం ఎస్టీపీ సందర్శించిన జలమండలి ఎండీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్టీపీల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఎండీ దానకిశోర్ అధికారులకు సూచించారు. మిరాలం చెరువు, జలమండలి ఎస్టీపీల ప్రాజెక్టు ప్యాకేజీ - 2 లో భాగంగా అక్కడ నిర్మిస్తున్న మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ఆయన హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ, నీటిపారుదల శాఖల అధికారులతో కలిసి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ మొత్తం 41.5 ఎంఎల్డీల సామర్థ్యంతో ఎస్టీపీని నిర్మిస్తున్నామన్నారు. నిర్మాణ పనులు పరిశీలించి పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. మిరాలం చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. చెరువులోకి మురుగు చేరకుండా అక్కడున్న పైపు లైన్లను అనుసంధానం చేసి కొత్తగా నిర్మిస్తున్న ఎస్టీపీలోకి మళ్లించడానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీటిని హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ, నీటిపారుదల శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలన్నారు. చెరువులోకి మురుగు చేరకుండా చూడాలని సూచించారు. పని జరిగే ప్రదేశంలో రక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా ట్రయల్ రన్ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం.సత్య నారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, ఎస్టీపీ సీజీఎం సుదర్శన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





విద్వేష శక్తులను ఓడించడమే స్వాతంత్ర ఉద్యమ లక్ష్యం



వివిధ మతాలవారు ఐక్యంగా పోరాడి సాధించుకున్న స్వాతంత్రాన్ని నేడు మత విద్వేష శక్తులు అధికారంలో చేరి మతసామరస్యాన్ని దెబ్బతీస్తూ దేశ సమైక్యతకే ప్రమాదంగా మారారు. స్వాతంత్ర పోరాటానికి సంబంధం లేని బీజేపీ నేడు అధికారాన్ని చేజిక్కించుకొని స్వాతంత్ర విలువలను, ప్రజాస్వామ్యాన్ని, లౌకిక తత్వాన్ని, రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నది. ఏడు దశాబ్దాల్లో సాధించిన అభివృద్ధిని, ప్రజల ఆస్తులను నేటి బీజేపీ పాలకులు కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తున్నారు. సామాన్య ప్రజలపై వెన్నువిరిచేలా పన్నుల బారాలు మోపుతున్నారు. ఈ పాలకులను గద్దె దించడమే నేటి స్వాతంత్రోద్యమ లక్ష్యంగా భావించాలి.

-సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీకార్యదర్శి ఎం.శ్రీనివాస్

'నాట్య శ్రీ' అవార్డు -2023..



నవతెలంగాణ - ధూల్ పేట్

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య కళా సమితి ఆధ్వర్యంలో ఆదివారం నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ లో నిర్వహించిన 'నాట్య శ్రీ' అవార్డు -2023 కార్యక్రమంలో అద్భుతంగా కూచిపూడి నృత్య ప్రదర్శన చేసిన మంజుల డాన్స్ అకాడమీ కి చెందిన పార్వతి అక్షయ, గండి గీతికా శ్రీ లకు 'నాట్య శ్రీ' అవార్డు -2023 ను ముఖ్య అతిధి గా హాజరైన కేంద్ర మాజీ మంత్రి, రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్. ఎస్.వేణుగోపాల్ చారి అందజేశారు.



అసంక్రమిక వ్యాధులపై శిక్షణా కార్యక్రమాలు

- హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె.వెంకటి

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అసంక్రమిక వ్యాధులపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ జె.వెంకటి తెలిపారు. సికింద్రాబాద్ యశోదా హాస్పిటల్‌లో సోమవారం శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ నెల 17, 21, 22 తేదీల్లో కూడా వైద్యులు, వైద్య సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు డీఎంఅండ్‌హెచ్ వెంకటి తెలిపారు. ఈ శిక్షణలో మధుమేహం, రక్తపోటు. క్యాన్సర్ వంటి జీవన శైలి వ్యాధులపై పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. మొదటి రోజు శిక్షణా కార్యక్రమంలో భాగంగా 'హ్యాండ్స్ ఆన్'పై శిక్షణ ఇచ్చినట్టు డాక్టర్ వెంకటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆశితారెడ్డి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శ్రీకళ, రుక్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







కాలుష్యాన్ని నివారిద్దాం..

- 'ఇ20 సమ్మిట్-ఇంటర్నేషల్ కాన్ఫరెన్స్' బ్రోచర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీ20 పారిశ్రామిక రంగంలో పొల్యూషన్‌ను సున్నా శాతం తీసుకుని రావాలన్న లక్ష్యంతో ఇ20 సమ్మిట్‌ను నిర్వహిస్తున్నామని ఇఎస్‌సీఐ డైరెక్టర్ డాక్టర్ జీరామేశ్వర్‌రావు తెలిపారు. ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా(ఇఎస్‌సీఐ), ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్(ఐఎస్‌ఏ) భాగస్వామ్యంతో 'ఇ20 సమ్మిట్, ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్'ను నిర్వహిస్తున్నారు. గచ్చిబౌలీలోని ఇఎస్‌సీఐ క్యాంపస్‌లో ఈ నెల 24 నుంచి 26 మూడురోజులపాటు నిర్వహిస్తున్న ఈ సమావేశంలో పారిశ్రామిక రంగంలో కాలుష్యా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలతోపాటు తదితర అంశాలపై చర్చిస్తామని ఇఎస్‌సీఐ డైరెక్టర్ డాక్టర్ జీరామేశ్వర్‌రావు తెలిపారు. పొల్యూషన్ నివారణకు ప్రజలు, విద్యా, పారిశ్రామిక రంగాల ప్రోత్సాహం ఎంతో అవసరమన్నారు. ఈ సమావేశంలో పారిశ్రామికులు, వక్తలతోపాటు పలువురు పాల్గొని తమ అభిప్రయాలను పంచుకుంటారని తెలిపారు. సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను సోమవారం క్యాంపస్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఈఐ అధ్యక్షులు శివానంద్‌రాయ్, ఐఈఐ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ జే.సీ.సింఘాల్, ఆర్గనైజింగ్ కమిటీ చైర్మెన్ పీ.సుర్యప్రకాష్, ఐఈఐ, టీఎస్‌సీ చైర్మెన్ బ్రాహ్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





బ్రిక్స్ ఇన్నోవేషన్ ఫోరమ్‌లో ప్రసంగించడానికి కరుణా గోపాల్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

రష్యాలోని మాస్కో సిటీలో ఈనెల 27-29వ తేదీ వరకు జరగనున్న 'బ్రిక్స్ ఇన్నోవేషన్ ఫోరమ్'లో ప్రసంగించడానికి ఫౌండేషన్ ఫర్ ఫ్యూచరిస్టిక్ సిటీస్ ప్రెసిడెంట్, ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్ ఇండిపెండెంట్ డైరెక్టర్, పాలిసిస్, రీసెర్చ్ కోసం బీజేపీ నేషనల్ ఇన్‌చార్జి కరుణా గోపాల్‌కు ఆహ్వానం అందింది. మాస్కో సిటీ ఆఫ్ మాస్కో ఇన్నోవేషన్ క్లస్టర్ డైరెక్టర్ జనరల్ ద్వారా ఈ ఆహ్వానం అందుకున్నారు. ఈ ఫోరమ్ నగరాలు, సాంకేతికత భవిష్యత్‌పై చర్చించడానికి ఒక గ్లోబల్ ప్లాట్‌ఫారమ్. బ్రిక్స్ దేశాల నుంచి మేయర్లు, సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ నిపుణులు, హైటెక్ కంపెనీలు, స్టార్టప్‌ల ప్రమోటర్లు, ఆర్‌అండ్‌డీ నిపుణులు, 50 కంటే ఎక్కువ బ్రిక్స్, ఎంఈఎన్‌ఏ (మిడిల్ ఈస్ట్, నార్త్ ఆఫ్రికా) నగరాల నుంచి పాలసీ, నిర్ణయాధికారులు పాల్గొంటారు. పరిశోధకులు, ప్రభుత్వ అధికారులు కూడా ఉంటారు. స్మార్ట్, సస్టైనబుల్ సిటీస్, ఇన్నోవేషన్, టెక్నాలజీ, పీపుల్ సెంట్రిక్ గవర్నెన్స్‌పై ఆమెకున్న అపారమైన అంతర్జాతీయ నైపుణ్యంతో బ్రిక్స్ ఇన్నోవేషన్ ఫోరమ్‌కు స్పీకర్‌గా కరుణా గోపాల్ పాల్గొనడం ఔచిత్యాన్ని, విలువను కలిగిస్తోందని ఆహ్వాన పత్రిక పేర్కొంది. ఈ సందర్భంగా కరుణా గోపాల్ వర్తకవి మాట్లాడుతూ రెండు కారణాల వల్ల భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మొదటిది టెక్నాలజీ, ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్, సహకార అంతర్జాతీయ భాగస్వామ్యాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను అందించడంలో మన దేశ పురోగతిని పంచుకునే అవకాశం ఉందన్నారు. ఇది ఇండియా టెక్నాలజీ విజన్ 2047లో భాగమైనప్పటి నుంచి అన్నారు. రెండో కారణం ఆధునిక పట్టణ డిజిటల్ సాంకేతికతలు, మౌలిక సదుపాయాల్లో మాస్కో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించడం అన్నారు. ఇన్నోవేటివ్ డెవలప్‌మెంట్‌పై బహుపాక్షిక మాస్కో డిక్లరేషన్‌పై సంతకం చేయడానికి ఎంపిక కావడం గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.





స్వాతంత్ర్య దినోత్సవ కవి సమ్మేళనం

నవతెలంగాణ-కల్చరల్

పరవశించిన నా జన్మభూమి పేరిట వై.ఎస్.ఆర్. మూర్తి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో సంస్థ సౌజన్యంతో హ్యాపీ ఫ్రెండ్స్ సర్కిల్ ఆఫ్ ఇండియా వారిచే సోమవారం కవి సమ్మేళనం జరిగింది. సుమారుగా ముప్పై మంది కవులు స్వాతంత్ర ఫలితాలు నేటి రాజకీయ ఆర్థిక సాంఘీక పరిస్థితులు పై స్వీయ కవితా గానం చేశారు. ముఖ్య అతిథిగా విద్యావేత్త విశ్వసాహితి అధ్యక్షుడు డాక్టర్ బీ జయరాములు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారత్ అగ్రదేశం గా ఎదిగేందుకు కార్మికులు కర్షకులు శ్రమజీవుల కృషితో పాటు విద్యావేత్తలు పారిశ్రామిక వేత్తలు పాలుపంచుకోవటం అవసరమని పేర్కొన్నారు. ట్రస్ట్ చైర్మెన్ వై.ఎస్.ఆర్.మూర్తి అధ్యక్షత వహించి కవులు సాహితీవేత్తలు తమ రచనలతో ప్రజలను జాగృతం చేయాలని కోరారు. ఆర్థిక శాస్త్ర వేత్త డాక్టర్ లక్ష్మణ రావు, సహాన,శ్రీదేవి,రామా గౌడ్ తదితరులు సభలో పాల్గొన్నారు





ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి సమస్యను పరిష్కరించాలన్నారు. దీనివల్ల ప్రభుత్వం మీద నమ్మకం కలుగుతుందన్నారు. ఈ ప్రజావాణి ప్రజలకు, జిల్లా అధికార యంత్రాంగానికి వారధిగా సమస్యల పరిష్కారానికి వేదికగా ఉపయోగపడుతుందన్నారు. దీనిని విజయవంతమైన వేదికగా తీర్చిదిద్దాలన్నారు. ప్రజావాణిలో ఏదైనా మండలానికి సంబంధించిన ఫిర్యాదు వస్తే వెంటనే ఆ మండల తహసీల్దారుతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో మొత్తం 190 దరఖాస్తులు వచ్చాయి. అందులో హౌసింగ్‌కు సంబంధించినవి 159 ఉండగా, ఆసరా పెన్షన్‌ల కోసం 19 దరఖాస్తులు.. ఇతర శాఖల దరఖాస్తులు 12 ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్, డీఆర్వో వెంకటాచారి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హమాలి కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

నవతెలంగాణ - ధూల్ పేట్



హమాలి కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు , సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాములు నాయక్ , సీఐటీయూ జిల్లా కార్యదర్శి మీసాల శ్రావణ్ కుమార్‌లు డిమాండ్ చేశారు. కిషన్ గంజ్ సీఐటీయూ కార్యాలయంలో ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీఐటీయూ) బేగం బజార్ డివిజన్, ముక్తార్ గంజ్, మహారాజ్ గంజ్ హమాలి కార్మికుల విస్తృత స్థాయి సమావేశం యూనియన్ నాయకులు అర్. సాయిలు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై ప్రసంగించారు. హమాలి కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. కార్మికులు రాత్రి అనక, పగలనక పనులు చేస్తారని, వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సౌకర్యాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి వారికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు రూ 5వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. ఇండ్లు లేని హమాలి కార్మికులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని, హమాలి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

నూతన కమిటీ: అనంతరం 19 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ముక్తార్ గంజ్, మహారాజ్ గంజ్ హమాలి యూనియన్(సీఐటీయూ) అధ్యక్షులుగా పి. చెన్నయ్య, కార్యదర్శిగా ఆర్. సాయిలు, కోశాధికారిగా జి. నర్సింహ్మా, గౌరవ అధ్యక్షులుగా కె.జంగయ్య , ఉపాధ్యక్షులుగా పి.కుర్మయ్య , నిరంజన్, బాల్ రాజు, గోపాల్, సహాయ కార్యదర్శులుగా కన్ కేష్, గణపతి, మచ్చయ్య, శివాజీ, కమిటీ సభ్యులుగా యం.సత్యానారయణ, కడపయ్య, సిద్దులు, అశోక్, సంతు, వెంకటేష్ , గణపతి లను ఎన్నుకున్నారు.



నెహ్రూ జూలాజికల్ పార్క్ డైరెక్టర్‌గా వి.ఎస్.ఎన్.వి. ప్రసాద్

నవతెలంగాణ - ధూల్ పేట్



నెహ్రూ జూలాజికల్ పార్క్ డైరెక్టర్‌గా వి.ఎస్.ఎన్.వి. ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. జూ పార్క్స్ డైరెక్టర్‌గా వినయ్ కుమార్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డైరెక్టర్ బదిలీ కాగా తెలంగాణకు హరితహారం ప్రత్యేక కమిషనర్‌గా డిప్యూటేషన్‌పై ఉన్న ప్రసాద్‌గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి బదిలీ అయి జూ పార్క్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జూ పార్క్ క్యూరేటర్ ఐఎఫ్ఎస్ ప్రశాంత్ బాజీరావు పాటిల్, జూ నిర్వహణ వ్యవస్థ, దాని లక్ష్యాల గురించి వివరించి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. జూ క్యూరేటర్, ఎగ్జిక్యూటివ్ సిబ్బందితో పాటు ఆయన జూను చుట్టేశారు. పురోగతిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను, జంతు మార్పిడి కార్యక్రమం వాటి ఆరోగ్యం, పరిశుభ్రత నిర్వహణను నిశితంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సిబ్బందితో డైరెక్టర్ మాట్లాడుతూ.. అన్ని ప్రమాణాలను యథాతథంగా కొనసాగించడంలో ప్రతి ఉద్యోగి కీలక పాత్ర పోషించాలన్నారు. డిప్యూటీ క్యూరేటర్ ఏ నాగమణి, వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ ఎం ఏ డాక్టర్ హకీం, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శంబులింగం, అసిస్టెంట్ క్యూరేటర్ లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన వనస్థలిపురం డివిజన్ కమిటీ నియామకం


నవతెలంగాణ- వనస్థలిపురం

ఎల్బీ నగర్ నియోజవర్గంలో జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని ముందుకు తీసుకొని వెళ్ళడానికి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి

జనసేన

, తెలంగాణ ఇన్‌చార్జి శంకర్ గౌడ్, తెలంగాణ ముఖ్య నాయకులు రామ్ తాళ్లూరి , రాధారం రాజలింగం సూచనల మేరకు వనస్థలిపురం డివిజన్ కమిటీని సోమవారం నియమించారు. వనస్థలిపురం జనసేన అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా చైతన్య నాయుడు,రవి, అరవింద్, ప్రధాన కార్యదర్శిగా పద్మావతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తాతా జీ, వాణి, సెక్రెటరీగా నాగరాజు, నాగబాబు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పవన్ కుమార్, కళ్యాణి, సాయి కుమారి, శశిధర్, గణేష్, శ్రీనివాస్, అనూష నియమితులయ్యారు. కొత్తగా నియమితులైన అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ. సంస్థాగత నిర్మాణంలో పార్టీ కోసం ఎప్పటి నుండో పని చేస్తున్నవారందరికీ అవకాశం కల్పించారని నాయకులు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు తీసుకవెళతామని ఎల్బీనగర్ నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ శిరీష పొన్నూరు తెలియజేశారు.







75 మీటర్ల జాతీయ పతాకం

నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

ఆజాదిక అమృత మహోత్సవంలో భాగంగా సోమవారం పాతబస్తీలో 75 అడుగుల జాతీయ పతాకాన్ని తయారుచేసి ఉరడి. సత్యనారాయణ రాజన్న భాయ్ నుంచి పాతబస్తీలోని అలియాబాద్ లాలదర్వాజా, ఛత్రినాక, ఫుల్ బాగ్ చమన్, పలు ప్రాంతాలలో సరస్వతీ శిశుమందిర్ విద్యార్థులతో కలిసి ప్రదర్శించారు. భారత్ మాతాకీ జై అంటూ భారతదేశ అభివృద్ధిలో భారత పౌరులు అందరూ కలిసికట్టుగా పనిచేసి ప్రపంచంలో దేశాన్ని అగ్రగామిగా నిలబెట్టే ఉద్దేశంగా దేశ ఆర్థిక అభివృద్ధిలో అందరూ పాల్గొనాలని. భారత్ మాతాకీ జై వందేమాతరం అంటూ బాల బాలికలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉరడి సత్యనారాయణతో పాటు జుర్కి రాజేందర్, ప్రభాకర్, కే. శ్రీనివాస్, వై విజయ్, సి. విజయ్ కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.









గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలను ప్రతీక తీజ్ ఉత్స వాలని ఘనంగా నిర్వహించాలని మాజీ కార్పొరేటర్ సామా స్వప్న సుందర్ రెడ్డి అన్నారు. ఐ ఎస్ సదన్ డివిజన్ సింగరేణి కాలనీ లో మేరమ్మ యాడి ఆశీస్సులతో గిరిజనులు దినదిన అభివృద్ధి చెందాలని గిరిజన నాయకుల ఆధ్వర్యంలో జరిగిన బంజారాల 'తీజ్ ఫెస్టివల్' ఉత్సవాలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో కుల, మతాలకు అతీతంగా పండుగలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని కొనియాడారు. దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సంతోష్‌నగర్







బాధితుడికి మంత్రి సబితా పరామర్శ

నవతెలంగాణ-బడంగ్‌పేట్

అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టు బిరుదు చందర్‌ను విద్యాశాఖ మంత్రి పీ. సబితా ఇంద్రారెడ్డి. వారి సగృహంలో సోమవారం పరామర్శించారు. ఆరోగ్యం పట్లతగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని చందర్ సతీమణి బిరుదు యశోదకు వారి కుటుంబ సభ్యు లకు సూచించారు. మంత్రితో పాటు డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, స్థానిక కార్పొరేటర్ సూర్నగంటి అర్జున్, బీఆర్ఎస్ నాయకులు పెద్ద బావి ఆనంద్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, సమైక్య అశోక్ కుమార్,హనుమ గళ్ళ చంద్రయ్య, కర్రే కృష్ణ, రాజు నాయక్, గుర్రం వెంకటరెడ్డి, శ్రీనివాస్ రాజు తదితరులు ఉన్నారు.





మంత్రుల నివాసం ఎదుట ప్లకార్డులతో నిరసన



నవతెలంగాణ-బంజారాహిల్స్

తమ డిమాండ్లు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సోమ వారం రెడ్డి సంఘాల నాయకులు మంత్రి జగదీశ్‌రెడ్డికి విన్నవించారు. బం జారాహిల్స్‌లోని మంత్రుల నివాసంలో 33 జిల్లాల నుండి రెడ్డి సంఘాల నాయకులు ఆయన నివాసానికి వచ్చి తమ డిమాండ్లు విన్నవిస్తుండగా మాట్లాడి పరిష్కారిద్దా మని చెప్పిన మంత్రి విషయాన్ని పూర్తి గా వినకుండానే వెళ్లిపోయి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మంత్రుల నివాసంలోనే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తక్షణమే హామివ్వా లంటూ ఆ సంఘ అధ్యక్షుడు మాధవరెడ్డి ఆధ్వర్యంలో మంత్రుల నివాసం ఎదుట ప్లకార్డులు ప్రదర్శిస్తూ బైఠాయించి నిరసన చేపట్టారు. అనంతరం బంజారాహిల్స్ పోలీసులు వారిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

కెనరా బ్యాంక్ బ్రాంచ్‌లో దేశ విభజన ఛాయాచిత్ర ప్రదర్శన

సమరయోధుల కుటుంబాలను సన్మానించిన కార్పొరేటర్ దీపిక



నవతెలంగాణ-కంటోన్మెంట్

నగరంలోని కెనరా బ్యాంక్ రీజినల్ ఆఫీస్ బ్రాంచ్ కార్యాలయాల్లో సోమవారం దేశ విభజన నాటి గుర్తులకు సంబంధించిన ఫొటో ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు. విభజన నాడు లక్షలాది మంది మరణించిన సంఘటనకు సం బంధించిన ఫొటోలు కూడా ప్రదర్శనలో పొందుపరిచారు. ఈ కార్యక్రమానికి కెనరా బ్యాంక్ డీజీఎం బాలకృష్ణ కూడా ముఖ్య అతిథిగా హాజరై ఛాయాచిత్ర ప్రద ర్శనను తిలకరించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యు లను కూడా కార్పొరేటర్ దీపిక సన్మానించారు.

16న,యూనివర్సిటీల కార్యాచరణతో బంద్‌తో ముందుకు

- ఓయూ కాంట్రాక్టు అధ్యాపకులు జేఏసీ
- ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయకుంటే పెన్‌డౌన్



నవతెలంగాణ-ఓయూ

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఈ నెల 16న,యూనివర్సిటీల బంద్‌కు పిలుపు ఇస్తున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీ కాంటాక్ట్ అధ్యాపకుల జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట విలేకరుల సమావేశంలో డా.ఈ. ఉపేందర్ రావు, తల్లపల్లివెంకటేశం,డా.విజయేందర్ రెడ్డి, డా.అనూరాధలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు వారి సర్వీస్‌లను క్రమబద్ధీకరించాలని అనేక రూపాలలో ఉద్యమాలు చేస్తూ ప్రభుత్వానికి నివేధించుకున్నప్పటికీ ప్రభుత్వం వైపు నుంచి అధికారికంగా ఒక్క అడుగు ముందుకు వేయలేకపోతుందని, ఇక ఓపిన నశించి ఇక ఉద్యమం చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రా ష్ట్ర వ్యాప్తంగా అన్న విశ్వవిద్యాలయాల్లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, విద్యార్థి సంఘాల మద్దతు, సహకారంతో ఈనెల 16న అన్ని విశ్వవిద్యా లయాలను పూర్తిస్థాయిలో బంద్ చేసి యూనివర్సిటీల బంధ్‌ను చేపడతామని, ఇందిరా పార్క్ వద్ద 48 గంటల సామూహిక సమర దీక్షను ఈ 19, 20 తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అయినా ప్రభుత్వం స్పందించకుంటే వెంటనే విశ్వవిద్యాలయాలను కార్యకలాపాలు స్తంభించేలా చేస్తామని తెలిపారు. పెన్‌డౌన్ చేసి నిరాహార దీక్షలు చేపడతామని తెలిపారు. 16వ, తారీఖు జరిగే బంధ్‌కు విద్యార్థి సంఘాలు, ఓయూ టీఏ నాయకులు, నాన్‌టీచింగ్ సిబ్బంది సహకరించాలని కోరారు. రాష్ట్ర జేఏసీ చైర్మెన్ డా.వేల్పుల, కుమార్, డా.ఓ. కృష్ణయ్య డా.కిరణ్, డా.నరేంద్రర్ రెడ్డి, డా.వెంకటేశ్వర్లు, డా.సత్యం, డా.సనత్, డా.అనురాధ, పాల్గొన్నారు.

ఘనంగా ఇన్వెస్టిచర్ సెర్మని వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థ సోమవారం పాఠశాల ప్రాంగణంలో ఇన్వెస్టిచర్ సెర్మనీ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలో లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థ చైర్మెన్ డాక్టర్ కె. సదానంద్, ప్రిన్సిపాల్ జ్యోతి సదానంద్, వైస్ ప్రిన్సిపాల్ పివిలీపాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థ చైర్మన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మార్గం తెలిసిన మనిషి చక్కటి దారిని చూపి, దిశా నిర్దేశం చేస్తాడని అతడే ఉత్తమ నాయకుడు కాగలడన్నారు. ఉన్నత లక్షణాలు కలిగిన విద్యార్థులను తమ నాయకులుగా ఎంచుకున్న తోటి విద్యార్థులను అభినందించారు. విద్యార్థి నాయ కులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన వారిని అభినందిస్తూ, వారు నిర్వర్తించాల్సిన బాధ్యతలను తెలియజేశారు.తమ సంస్థ నాణ్యమైన విద్యతో పాటు సాహిత్య, సామాజిక, సాంస్కృతిక అంశాలలో ప్రతిభ కనపరుస్తున్న విద్యార్థులనైపుణ్యానికి మెరుగులు దిద్దుతున్నామని, ప్రతి విద్యార్థి ఉత్తమ పౌరునిగా ఎదగడానికి తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మార్చ్ ఫాస్ట్‌ను ఎంతో సమర్థవంతంగా నిర్వహించి ఆహుతులను అలరించారు.

నగరంలో అగ్రగామి నియోజకవర్గంగా

అంబర్‌పేటను తీర్చిదిద్దుతా

- సీసీ రోడ్లు, సివరేజ్ పనులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ శంకుస్థాపన



నవతెలంగాణ-అంబర్‌పేట

నగరంలోనే అగ్రగామి నియోజకవర్గంగా అంబర్‌పేటను తీర్చిదిద్దుతానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్‌లోనీ ఐస్ ఫ్యాక్టరీ గల్లీలో రూ.8.2 లక్షలతో, ప్రేమ్ నగర్‌లోని భాష్యం స్కూల్ పక్కగల్లీలో రూ.4.5 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా వేయనున్న సీసీ రోడ్డు పనులను అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తని ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని పారిశుధ్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్‌లో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్ర మాలు పూర్తి చేశామని , ప్రజల అవసరాల మేరకు ఇంకా అవసరమైన చోటా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తా మని తెలియజేశారు, ఈ సందర్భంగా కార్పొరేటర్ మా ట్లాడుతూ ప్రేమ్‌నగర్‌లో ఈరోజు రెండు గల్లిలలో సు మారు రూ.10.70లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారం భించామని, అంబర్‌పేట డివిజన్‌లో ప్రతి బస్తిలో అవస రమైన ప్రతి చోట అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తా మ ని, కాచిగూడలో రూ.15 లక్షలతో వాటర్ పైప్ లైన్ పైపు లైన్‌లకు ఎమ్మెల్యే, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమ రమేష్ యాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘు, విశ్వజిత్, యాదగిరిరెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ, రమేష్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్య క్షుడు సిద్ధార్థ ముదిరాజ్, కాచిగూడ డివిజన్ అధ్యక్షులు ఎర్ర భీష్మ దేవ్, సీనియర్ నాయకులు డాక్టర్ ఓం ప్రకాష్ యాదవ్ మాజీ కార్పొరేటర్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,బస్తీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గద్దర్ మరణం ప్రజాస్వామిక ఉద్యమాలకు తీరని లోటు



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ నరసింహ

నవతెలంగాణ-ఓయూ

పీడిత ప్రజల గొంతుకలు గద్దర్ అన్న, జహీర్ అలీ ఖాన్‌సాబ్ సంస్మరణ సభ కాంపల్లి శ్రీనివాస్ అధ్యక్ష తన బీఎస్ఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి నరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులైన గద్దర్, జహీర్‌అలీ ఖాన్‌ల మరణం ప్రజాస్వామిక వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. సమాజంలో దోపిడీ, అసమానతలు,వివక్ష, హింస ఉన్నంతకాలం గద్దర్ పాట సజీవంగా ప్రశ్నిస్తూనే ఉంటుందని, సమాజానికి బీజేపీ,ఎంఐఎం లాంటి మతోన్మాద పార్టీ లు చాలా ప్రమాదకరమని, పాతబస్తీలోని యువత మతోన్మాదం వైపు వెళ్లకుండా నిత్యం వారిని చైతన్య పరుస్తూ చదువు ఉపాధి మార్గం చూపించేవాడన్నారు. ఈ సభలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పల్లె నరసింహ బృందం గద్దర్ పాడిన అనేక పాటలు పాడుతూ వారి త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో కామ్రేడ్ ఛాయాదేవి సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి, స్టాలిన్ జిల్లా సహాయ కార్య దర్శి,ప్రజా కళామండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజనర్సింహ, ఓయూ నాయకులు కోట శ్రీనివాస్,మందల భాస్కర్, వివిధ రాజకీయ పార్టీ నాయకులు సీపీఐ(ఎం)మహేందర్, టీడీపీ మల్లారపుశ్రీనివాస్, ఎంసీపీఐమల్లేష్ , కాంగ్రెస్ మాయ బ్రహ్మన్న, పాల్గొన్నారు.

జాతీయ జెండాతో మానవహారం

నవతెలంగాణ-బంజారాహిల్స్

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని థ్రిల్ సిటీ, నెక్లెస్‌రోడ్‌లో 'ట్రై కలర్ వాక్'లో సోమవారం వివిధ విద్యాలయకూ చెందిన విద్యార్థిని,విద్యార్థులు,యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.100 మీటర్ల పొడవైన జాతీయ జెండాతో మానవ హారం నిర్వహించారు. ఈ ర్యాలీ హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల నుంచి వెళ్లారు. రోటరీ క్లబ్‌తో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

అబిడ్స్ ఇన్‌స్పెక్టర్‌గా నరసింహరాజు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

అబిడ్స్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా టి.నరసింహరాజు ఇటీ వలే బాధ్యతలు స్వీకరించారు. సోమవారం అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లోని ఆయన ఛాంబర్‌లో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఆయన అన్నారు.

డ్రయినేజీ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తాం



- ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-అడిక్‌మెట్

ముషీరాబాద్ నియోజకవర్గంలో డ్రయినేజీ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు నియో జకవర్గంలోని అడిక్ మెట్ డివిజన్ రామాలయం వీధిలో సేవరేజ్ పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ సునీత ప్రకాష్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గత పాలకుల నిర్లక్ష్యం వలన సివేరేజ్ వ్యవస్థ పూర్తిస్థా యిలో అస్తవ్యస్తమైందన్నారు. డ్రయినేజీ పైప్‌లైన్‌లు శిథిలావస్థకు చేరి తరచూ డ్రయినేజీ లీకేజ్ జరుగుతుందని తెలిపారు.ఈ సమస్యను శాశ్వత పరిష్కారానికి అత్యధిక నిధులతో నూతన పైప్ లైన్ పనులు ప్రారంభిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో అభివృద్ధి పనులు చక చక జరుగుతున్నాయని త్వరలోనే పూర్తిస్థాయిలో పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేస్తామని తెలిపారు. ప్రజలు ఏమైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో యువ నాయకులు ముఠా జై సింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ బల్ల శ్రీనివాస్ రెడ్డి, మత్స్యకుర్తి ప్రభాకర్, సురేందర్, రవి యాదవ్, శ్రీధర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, బొట్టు శ్రీను, గురుదీప్ సింగ్, ప్రవీణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

వివిధ ప్రక్రియల్లో కృషి చేస్తున్న వారికి ధర్మనిధి సాహిత్య పురస్కారాలు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

2023 సంవత్సరానికి తెలంగాణ సారస్వత పరిషత్తు వివిధ ప్రక్రియల్లో కృషి చేస్తున్న వారికి ధర్మనిధి సాహిత్య పురస్కారాలను ప్రకటించిందని పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య సోమవారంతెలిపారు. తెలం గాణ రాష్ట్రంలోని వివిధ ప్రదేశాల్లో ఉన్న సాహితీమూర్తులను పురస్కారాలకు ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. తన పేరుతో ఆచార్య రావికంటి వసు నందన్ నెలకొల్పిన పురస్కారాన్ని వి.పి.చందన్‌రావుకు, ఆచార్య పి.సుమతీ నరేంద్ర అమ్మమ్మ ఎర్రం రెడ్డి రంగనాయకమ్మ పేరుతో వారి కుటుంబ సభ్యులు నెలకొల్పిన పురస్కారాన్ని కాసుల ప్రతాపరెడ్డికి, డాక్టర్ లక్ష్మీరెడ్డి నెలకొల్పిన ఆచార్య పాకాల యశోదారెడ్డి సాహితీ పురస్కారాన్ని డాక్టర్ తంగెళ్ల శ్రీదేవి రెడ్డికి, ఆలూరి అజయ్ కుమార్ నెలకొల్పిన ఆలూరి బైరాగి పురస్కారాన్ని సిద్ధార్థ కు, డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య నెలకొల్పిన డాక్టర్ వానమామలై వరదాచార్య పురస్కారాన్ని ఆచార్య ఫణీంద్రకు, డాక్టర్ చింతపల్లి వసుంధరా రెడ్డి ఆధ్వర్యంలోని జానపద సాహిత్య పరిషత్తు నెలకొల్పిన జానపద విజ్ఞాన పురస్కారాన్ని డాక్టర్ పాకనాటి జ్యోతికి అందజేయన్నట్లు తెలిపారు. ఈ నెల 23వ తేదీ ఉదయం 10:30 కు పరిషత్‌లోని డాక్టర్ దేవులపల్లి రామాను జరావు కళామందిరంలో జరిగే ఉత్సవంలో ఈ పురస్కారాలను ప్రదానం చేయనున్నట్టు పేర్కొన్నారు. పురస్కారం కింద రూ.5000 రూపాయల నగదు, జ్ఞాపిక, శాలువాతో వారిని సత్కరిస్తారని తెలిపారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

- గత పాలకుల నిర్లక్ష్యంతోనే కుంటుపడిన అభివృద్ధి : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరడానికి చాలా మంది ఆసక్తి చూపుతున్నారని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం గోల్నాక డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోబాగ్‌అంబర్‌పేట డివిజన్ చెందిన ఉప్పర సంఘం నాయకులు వెంకట్రావు, యాదయ్యసాగర్‌వారి ఆధ్వర్యంలో 200 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. పెండింగ్‌లో ఉన్న డ్రయినేజీ, సీసీ రోడ్లు మంచినీటి సౌకర్యాలు నియోజవకర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్‌లో చేరుతు న్నాంన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతోనే నియోజక వర్గం లో అభివృద్ధి కుం టుపడిందన్నారు. సీనియర్ నాయ కు లు పులిజాల గేల్వెయ్య, డివిజన్ అధ్యక్షులు చంద్రమో హన్, నాయకులు రమేష్ నాయక్, జమ్మిశెట్టి బాలరాజ్, దీపక్ కుమార్, నర్సింగ్‌యాదవ్ నాయకులు పాల్గొన్నారు.

బీసీబంధు ప్రవేశపెట్టకపోతే వారి ఆగ్రహానికి గురికాక తప్పదు

- రూ.లక్ష స్కీము 130 బీసీ కులాలకు వర్తింప చేయాలి



నవతెలంగాణ-అడిక్‌మెట్

ప్రభుత్వం లక్ష రూపాయల పథకాన్ని దరఖాస్తు చేసు కున్న సుమారుగా రూ. 5 లక్షల 28 వేల వేల మందికి మం జూరు చేయాలని, 15 కులాలతో పాటు బీసీ జాబితాలోని 130 కులాలకు లక్ష రూపాయలు స్కీమును అమలు చే యాలని ఎంపీ.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ నా యకులు గుజ్జకృష్ణ, వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యానగర్‌లో భారీర్యాలీ నిర్వహించారు. కృష్ణయ్య మాట్లాడు తూ 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఒక్కరికి కూడా బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వలేదని, కనీసం ఇప్పుడు ఎన్నికలు రావడంతో ఇవ్వడానికి ముం దుకు వ చ్చారన్నారు. ఫీజుల బకాయిలు రూ.5వేల కోట్లు బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకు పూర్తి ఫీజులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్నారు. మైనార్టీ ముస్లింలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ జి.ఓ. జారీచేశారు. కాని బి.సి.లు ఉద్య మాలు చేస్తుంటే కూడా బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావడంలేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలు న్యాయమైన డిమా ండ్లు పరిష్కరించకపోతే తీవ్ర పరిణామం ఎదురుకొక తప్పదని హెచ్చరించారు.ఈ ర్యాలీలో వేముల రామకృష్ణ, గుజ్జ కృష్ణ, అంజి, బిసి వెంకట్, అరవింద్, అశోక్, భాస్కర్ ప్రజా పతి, చంద్రశేఖర్, రాజేందర్, శ్రావణి, సురేఖ, కవిత, హరీష్ కుమార్, అనిల్, ప్రవీణ్, వంశీ పాల్గొన్నారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం

పాల్గొన్న మాజీ మంత్రి సి. కృష్ణ యాదవ్

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేటలోని సీపీఎల్ రోడ్ తిరుమలనగర్‌లోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షి కోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞం,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు రామచంద్ర ముదిరాజ్, నరసింహ, దడిగ జగన్ మజార్ భాయ్ దేవాలయ నిర్వాహకులు అంబర్‌పేట పుర ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

- కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

నవతెలంగాణ-మల్కాజిగిరి

ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ అన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీలో సోమవారం ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు కార్పొరేటర్ ప్రేమ్ కు మార్ రూ.23 లక్షల సోమవారం సీసీ రోడ్ల పనులను ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమంలో డి.ఈ లౌక్య, ఏ.ఈ శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షులు సత్యమూర్తి , అధికార ప్రతినిధి సతీష్ కుమార్, నా యకులు సత్యనారాయణ, బాబు, సంపత్ రావు, ఉమాపతి, బ్రహ్మయ్య ,రాము తదితరులు పాల్గొన్నారు.



ప్రజలందరికీ 76వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

నవతెలంగాణ-బాలానగర్



76వ స్వాతంత్రం దినోత్సవ సందర్భంగా పులి శివ కుమార్ గౌడ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 76 సంవత్సరాలు గడిచినా నిజమైన స్వాతంత్ర్యం రాలేదన్నారు. నిజమైన స్వాత ంత్ర్యం రావాలంటే దేశ ప్రజలందరిలోనూ చైతన్యం రావాలని పేర్కొన్నారు. మంచి, చెడును గ్రహించి మంచి నాయకత్వ లక్షణాలు ఉన్న అత్యున్నత నా యకులను ప్రజలు ఎన్నుకోవాలని తెలిపారు. ఓటు వేసే ముందు ప్రతి ఒక్క రూ మద్యం సేవించకుండా, మంచి నిర్ణయంతో ఓటు వేయాలన్నారు. మన దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఎన్నికల పోలింగ్ బూత్‌ల వద్ద ఎనలైజ్ చేసి తాగిన వారికి ఓటు హక్కును వినియోగించకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలు తీసుకో వాలన్నారు. నవతెలంగాణ 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

- కలెక్టరేట్‌లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించనున్న మంత్రి మల్లారెడ్డి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్

నవతెలంగాణ-సిటీబ్యూరో



జిల్లా వ్యాప్తంగా 77వ స్వాతంత్ర్య దినోత్స వేడుకలను ఘనం గా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని మేడ్చల్-మల్కాజి గిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ తెలిపారు. నేడు స్వాతంత్ర దినోత్సవ సంబురాలను అంతాయి పల్లి సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయంలో ఘ నంగా నిర్వహించనున్నట్టు తెలి పారు. కలెక్టరేట్‌లో ఉదయం నుంచి వేడుకలు ప్రారంభమ వుతాయని తెలి పారు. ఉదయం 10.40 గంటలకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్, 10.45 గంటలకు జిల్లా కలె క్టర్ వస్తారని, అనంతరం 10.55 గంటలకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పనశాఖ, ఫ్యాక్టరీలు, నైపుణ్యాభి వృద్ధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి వచ్చి 11 గంటలకు జాతీ య పతాకాన్ని ఆవిష్కరించి 11.05 గంటలకు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తారని పేర్కొన్నారు. 11.10 గంట లకు ముఖ్య అతిథి సందేశం ఉంటుందన్నారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు జిల్లాలోని ఆయా పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం 12 గంటలకు జిల్లా వ్యాప్తంగా ఆయా శాఖల్లో ప్రతిభ చూపిన అధికారులు, సిబ్బందికి అవార్డుల ప్రధానోత్సవం చేసిన తర్వాత 12.25 గంటలకు వందన సమర్పణ ఉంటుందని వివరించారు. అలాగే ప్రముఖులు, వీఐపీలు, స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబాలు పాల్గొంటారు అని తెలిపారు.

ప్రభుత్వ భూమి కబ్జా ఆపాలని తాసిల్దార్‌కు వినతి



నవతెలంగాణ దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాల్టీ తండాలోని ప్రభుత్వ భూమి 684 సర్వే నంబర్‌లో తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో అధికారులను మభ్యపెట్టి వేరొకరికి విక్రయిస్తూ నిర్మాణం చేపడుతున్నారని దుండిగల్ నివాసితులు సోమవారం మండల తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామ్‌కి కంపెనీ ముందుగా 4.0 ఎకరాల ప్రభుత్వ భూమిని కొండూరు పక్క న సంగారెడ్డి జిల్లా నాయకులు కబ్జా చేసి తప్పుడు డాక్యు మెంట్లు సృష్టించి, కబ్జా చేసి, వేరొకరికి విక్రయించడంతో వారు నిర్మాణం చేస్తున్నారని, నిర్మాణా లపై అధికారులకు ప్రజలు తెలియచేసిన అధికారులు పట్టించుకోవడం లేదని తహసిల్దార్‌కు తండావాసులు తెలిపారు. వెంటనే స్పందించిన తహసిల్దార్ పూర్తి వివరాలు తెలుసుకొని విచారణ చేపట్టే వరకు నిర్మాణ పనులపై చర్యలు తీసుకొని వెంటనే ఆపాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ నాయక్, శంకర్ నాయక్, ప్రేంసింగ్ నాయక్, రాజు నాయక్, నెహ్రూ నాయక్, శాంతా బాయి, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

లైంగిక దాడులకు పాల్పడిన నిందితులను శిక్షించాలి



- సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌లో బాలికలపై లైంగిక దాడు లకు పాల్పడిన ప్రత్యేక అధికారి హరికృష్ణపై వెంటనే విచా రణ జరిపి కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) మేడ్చల్-మ ల్కాజిగిరి జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమ వారం పార్టీ జిల్లా కార్యదర్శి పి.సత్యం ఒక ప్రకటన విడుదల చేశారు. స్పోర్ట్స్ స్కూల్స్‌లో ఒక అధికారి నియమిం చాలంటే పీహెచ్డీ అవసరం కానీ ప్రభుత్వం హరికృష్ణను స్పెషల్ ఆఫీసర్‌గా ఎలా నియమించిందని ప్రశ్నించారు. ఇప్పుడిప్పుడే బాలికలు కూడా ఆటల మీద దృష్టి పెట్టి స్పోర్ట్స్ స్కూల్స్‌లో జాయిన్ అవుతుంటే ఇలాంటి అధికారుల వల్ల ఆడపిల్లలు భయపడే పరిస్థితి ఉందన్నారు. స్పెషల్ ఆఫీస ర్‌గా నియమించబడ్డ హరికృష్ణకి ఇంతకు ముందే అక్కడ పనిచేసే వారితో వివాహేతర సంబంధం ఉందని తెలిపా రు. రాత్రి సమయాల్లో ప్రత్యేక అధి కారి బాలికల హాస్టల్‌లో ఉంటూ వారి మీద లైంగిక దాడులకు పాల్పడుతున్నట్టు సమాచారం ఉందని, దీని మీద ఉన్నతాధికారులకు ఫిర్యా దు చేసినా మంత్రి అండదండలు హరికృష్ణకు ఉండటంతో చర్యలకు ఉన్నతాధికారులు వెనకడుగు వేసినట్టు కనిపిస్తు న్నదని తెలిపారు. దీనిపైన తూతూ మంత్రంగా కా కుండా సమగ్రంగా విచారణ జరిపి లైంగిక దాడులకు పాల్పడుతు న్న ప్రత్యేక అధికారి హరికష్ణను వెంటనే ఉద్యోగం నుంచి తొలగించి కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) మేడ్చల్-మ ల్కాజిగిరి జిల్లా కమిటీ తరుపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేదంటే హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

బి.ఆర్.ఎస్. పార్టీ సోషల్ మీడియా కన్వీనర్లు క్రిశాంక్ మన్నె, దినేష్, సతీష్ రెడ్డి , పాటిమీది జగన్మోహన్‌లు రూపొందించిన "100 అబద్ధాల బీజేపీ" సీడీ, బుక్‌లెట్‌లను ప్రగతి భవన్‌లో సోమవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐ.టి. పురపాలక శాఖ మంత్రివర్యులు కేటీఆర్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ బి.బి. పాటిల్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఆలయ సమస్యలపై గోపాల్ రెడ్డిని కలిసిన నాయకులు

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెర్ల ఎల్లమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సీనియర్ నాయకులు బొర్రా చందు ముదిరాజ్, ఆవుల జగన్ యాదవ్, ముదిరాజ్ సంఘం సభ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, రాజు, గోపా ల్, కృష్ణ, ఆంజనేయులు, రాజేందర్, పాల్గొన్నారు. అదే విధ ంగా 4వ డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ మురళీధర్ కలిసి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వ హించు వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని ఆహ్వానించారు..ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ వైస్ ప్రెసి డెంట్ ఆశి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమృత్ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఓయూ

ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగం గా ప్రధాని మోడీ పిలుపు మేరకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భ ంగా హర్ ఘర్ తిరంగ్ కార్య క్రమంలో భాగంగా మంగళవారం డివిజన్‌లోని కాకతీ యనగర్, రవీంద్రనగర్ ,వివినగర్, జెన్‌ప్యాక్, వద్ద జాతీయ జెండాల పతాకా విష్కరణ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సంజయ్‌పటే ల్, జిల్లేలరవీందర్‌రెడ్డి, న్యాలకొండసుమన్ రావు,ప్రధాన కార్యదర్శి చెల్మోజు ఎల్లాచారి, వేములకోండ వెంకన్న, రంగ రవి, ముసిగంపల శివ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన గాంధీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్ఎమ్‌టీ శాతవా హన నగర్ కాలనీలో రూ. 35 లక్షల నిధుల అంచనావ్య యంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణం పనులను, కార్పొ రేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జీహెచ్ఎమ్‌సీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ పరి శీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లా డుతూ సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకంలో, మంత్రి కేటీఆర్ సహకారంతో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి ని యోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా ఆల్విన్ కాలనీ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ, హెచ్ఎమ్‌టీ శాతవాహన నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించుకోవడం చాల సంతోషకరం అని, అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తా నని, పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికా రులను ఆదేశించారు. నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విప్ గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎమ్‌సీ అధికారులు, ఏఈ. శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు కాశినాథ్ యాదవ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బౌరంపేట్ సీనియర్ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి జన్మదిన సందర్భంగా శంభీపుర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపుర్ క్రిష్ణని కలిశారు. ఈ సందర్భంగా క్రిష్ణ, బుచ్చిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అమర్నాథ్, నాయ కులు కుంటి నాగరాజు, విష్ణువర్ధన్ రెడ్డి, గణేష్ పాల్గొన్నారు.



నవతెలంగాణ-దుండిగల్

మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-కూకట్‌పల్లి



ఆల్విన్ కాలనీ డివిజన్, సాయి నగర్ ఈస్ట్ కాలనీలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు ఆధ్వర్యంలో, 75వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకొని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు, బీజేపీ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, బీజేపీ వైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్, స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటడం నాటారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు మాట్లాడుతూ ప్రధాన నరేంద్ర మోడీ దేశ సమగ్రత కోసం, జాతి నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నా రు. దేశంలో హరిత సంపదను పెంచే విధంగా అడవులను సంరక్షించుకునే విధంగా మోడీ ప్రయత్నం చేస్తున్నారని. అందుకే ప్రతి ఒక్కరు కూడా ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక యజ్ఞం లాగా తీసుకోవాలని తెలిపా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు ఆర్‌కే.చారి, నరసింహారెడ్డి, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ రెట్టించిన ఉత్సాహంతో పనిచేశారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేని తన కార్యాల యంలో కలిసి పలు సమ స్యలపై వినతి పత్రాలు అందజే శారు. ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. ఎటువంటి సమస్యలు ఉన్నతన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు.



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఘనంగా హౌజ్ కెప్టెన్ల ప్రమాణ స్వీకారోత్సవం



నవతెలంగాణ-బేగంపేట

సికింద్రాబాద్ సోమసుందరం వీధిలోని కొత్తఎల్లయ్య హైస్కూల్‌లో హెడ్‌గర్ల్, హెడ్‌బాయ్, వివిధ హౌజ్ కెప్టెన్ల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. వారికి పాఠ శాల కరస్పాండెంట్ కొత్త శంతన్ కుమార్, ప్రిన్సిపల్ కొత్త ఝాన్సీరాణిలు బ్యాడ్జీలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల కార్యదర్శి కొత్త నాగనాథం పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ అందిస్తాం..

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్



కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని అర్హులైన నిరు పేదలందరికీ త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేస్తామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలి పారు. సోమవారం ఎమ్మెల్యే , కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌తో కలిసి ఫతేనగర్ డివిజన్ పరిధిలోని అమృతనగర్ తండా, దీన్ దయాల్ నగర్, జింకలవాడ, హెచ్‌బీ రోడ్, సమతానగర్, వెంకటేశ్వరనగర్, భవానినగర్, కార్మికనగర్, శివాలయం హాట్స్ మీదుగా పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు జరిగిన అభివృద్ధికి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ మహి ళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఒకప్పుడు తండాల్లో మంచి నీటికి ఎంతో ఇబ్బంది పడే వారమని, ఇప్పుడు గల్లీ, గల్లీకి రోడ్లు వేసి, మంచినీరు అందించి 24 గంటలు విద్యుత్తు సదుపాయం కల్పించినందుకు కృతజ్ఞత లు తెలిపారు. అదేవిధంగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు అందిన లబ్ధిదారులు పాదయాత్రలో కలిసి ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ఫతేనగర్‌లోని నిరుపేదలు ఎక్కువగా ఉండే ప్రాం తాలైన దీందయాళ్ నగర్, అమృతనగర్ తండా, కార్మికనగర్ మొదలగు ప్రాంతాల్లో ప్రజలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి అతి త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ అందించే బాధ్యత నాదని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకు లు, యువకులు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కలిసిన బస్తీ వాసులు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం 129 డివిజన్ పరిధిలో గల సోనియా గాంధీ నగర్‌లో స్మశాన వాటిక స్థలానికి సంబంధిం చినటువంటి సమస్యపై బస్తీ వాసు లు స్థానిక డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్‌తో కలిసి సోమవారం ఎమ్మెల్యే కేపీ వివేకానందకి వినతి పత్రం అందజేశవారు. ఎన్నో ఏండ్లుగా స్మశాన వాటికగా ఉన్నటువంటి ఆ స్థలాన్ని అటవీశాఖ వారు ఆ యొక్క స్థలంలోకి బస్తీవాసులను అమతించకపోవడంతో బస్తివాసులు ఈ విషయమై ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. త్వరలో రెవెన్యూ, అటవీశాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్, అక్బర్, బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నూతన కమిటీ సభ్యులను అభినందించిన మాజీ కార్పొరేటర్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



సోమవారం మోడీ బిల్డర్స్ నూతన కమిటీ సభ్యులు అందరూ కలిసి 130 డివిజన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డిని కలిశారు. సురే ష్ రెడ్డి కొత్తగా నియామి తమైన అధ్యక్షులు మహేష్‌కి శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జె సత్య కిషన్ రాజు, సీతారామ రాజు, రామరాజు, శ్రవణ్, శ్రీనివాస్, భూ లక్ష్మి రేణుక సభ్యులు పాల్గొనారు.

రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దెదించాలి



- నందికంటి శ్రీధర్

నవతెలంగాణ-మల్కాజిగిరి

రానున్న ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీని, రాష్ట్రంలోని బీఆర్ఎస్‌ను గద్దె దించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ ప్రజలకు పిలుపుని చ్చారు. సోమవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లోని కాంగ్రె స్ పార్టీ కార్యాలయం నుండి కాలనీ నేస్తం - కాంగ్రెస్ హస్త ం అనే నినాదంతో డీసీసీ అధ్యక్షులు నంది కంటే శ్రీధర్ ఇం టి, ఇంటికి వెళ్లి రేపు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజ లకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అక్క డ కేంద్రంలోని బీజేపీని, ఇక్కడ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీల ను మళ్లీ అధికారంలోకి రాకుండా చూడాలని, కాంగ్రెస్ పార్టీ నీ అధికారంలోకి తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రజల ను కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్ డివిజన్ అధ్యక్షుడు ఉమేష్ సింగ్, బుచ్చిబాబు, సూర్య ప్రకాష్, వేణు, మజీద్, మోయిన్, గుత్తి రామచందర్, వాయిద్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో 17న ప్రజాకవి గద్దర్ సంస్మరణ సభ : ఆచార్య సి.కాశీం



నవతెలంగాణ-ఓయూ

ప్రజాకవికి మరణం ఉండదని, ప్రజల నోట జీవిస్తాడని ఆచా ర్య సి. కా శీం కొనియాడారు. ఉస్మా నియా విశ్వవిద్యాలయంలో ఈ నెల 17న తల పెట్టిన గద్దర్ సంస్మరణ సభ పోస్టర్స్‌ను సోమవా రం ఓయూ ఆర్ట్స్ కళాశాల లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ పాట హిమాలయమంతటిదని తెలుగు సాహిత్యంపై గద్దర్ పాట విశేషమైందని పేర్కొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంకు గద్దర్‌కి విడదీయరాని అనుబంధం వుందన్నా రు. యూనివర్సిటీ పూర్వ విద్యార్థి అని ఈ సందర్భంగా గుర్తు చేశా రు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా,,అనుపమ, ప్రొ. సూర్య ధనుంజయ్, ప్రొ. లావణ్య ప్రొ. ఇందిరా, డా,, కొండా నాగేశ్వర్, ప్రొ. కమలాకర్ శర్మ డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ రఘు, డాక్టర్ స్వాతి పాల్గొన్నారు.

జెండాలెగరేద్దాం ?

నవతెలంగాణ-బాలానగర్

ఆకలి అరుపులను
తట్టుకోలేక
అభాగ్యులు కడుపెండి అరిసేటప్పుడు
జాతీయ గీతాన్ని ఆలపించండి.

మా గుడిసెలు గూడారాలు
గాలికి వానకు గాలిపటాలై ఎగిరిపోతున్నప్పుడు
నింగిన తొంగిచూస్తూ
జాతీయ జెండాలను ఎగరేయండి..

పేదరికం దేశానికి పెనుముప్పై
ప్రపంచ బ్యాంకు ముందు మోకరిల్లినప్పుడు
ఆకాశమంత విగ్రహాలను కట్టి
దేశభక్తి పాటలను పాడమనండి.

దేశం కష్టకాలంలో ఉన్నప్పుడు
చప్పట్లు కొట్టమనండి
దీపాలు వెలిగించమనండి
డీపీలు మార్చమనండి.

ఈ దేశానికి గడ్డుకాలం వచ్చినప్పుడల్లా
దేశభక్తి పేరిట
మా జనాల బుర్రలపై
పాసిపోయిన ఆలోచనలను రుద్ది
మీ రాజకీయ జెండాలను ఎగరేసిపోండి.



అడ్డుగా ఉన్న రాయిని తొలగించే పనులను ప్రారంభం

- మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ఆంజనేయ నగర్ రో డ్ నెంబర్ 9, మసీదు దగ్గర గత కొంత కాలంగా అడ్డుగా ఉన్న రాయి గుండును తొలగించేందుకు కెమికల్ కటింగ్ జరుగుతున్న పనులను మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూ రావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికులకు ఇబ్బంది కలుగకుండా రాయిని తొలగించాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా రోడ్ పక్కన ఉన్న రాయిని తొలగించే ప్రక్రియను ప్రారంభించామన్నా రు. రోడ్ విస్తరణ జరిగి వచ్చి, వెళ్లేందుకు వీలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సీహెచ్ ప్రభాకర్ గౌడ్, ఏఈ శ్రీనివాస్, బందప్ప, భాస్కర్ రావు, సుశీల్ కుమార్, శారద తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు, పార్టీ శ్రేణులు సోమవారం శంభీపూర్ కార్యాలయంలో కలిశారు.

నవతెలంగాణ-దుండిగల్

ఆర్మీ జవాన్‌ను సత్కరించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కార్గిల్ యుద్ధంలో పాల్గొని దేశానికి సేవలు అందించిన ఆర్మీ జవాన్, బీ.శ్రీనివాసులుని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు సత్కరించారు. మేరీ మిట్టి మేరా దేశ్ (నా మట్టి నా దేశం) ఆగస్టు 9వ తేదీ నుంచి 15వ తేదీ వరకు భారతీయ జనతా పార్టీ కేంద్ర శాఖ ఇచ్చినటువంటి పిలుపు మేరకు, కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్‌లో అమర వీరులకు వందనం కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నిర్వహించారు. కార్గిల్ యుద్ధంలో పాల్గొని దేశానికి సేవలు అందించిన ఆర్మీ జవాన్, స్పెషల్ పోలీస్ ఆఫీసర్ బీ.శ్రీనివాసులుని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్మీ జవాన్ శ్రీనివాసులు తను సేవలందించిన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలతో భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగా మిగా నిలుపు తున్నారన్నారు. అనంతరం రాజేశ్వర్ రావు భరత మాత చిత్రపటాన్ని, జాతీయ పతాకాన్ని శ్రీనివాసులుకి అందజే శారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్షణపల్లి సూర్యరావు, బీజేపీ నాయకులు సురేందర్ రెడ్డి తులసి రామ్, అభిలాష్ యాదవ్, సాయి, ఫణి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా రంగోలి పోటీలు

నవతెలంగాణ-కంటోన్మెంట్

స్వాతంత్ర్య దినోత్సవ పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఛైర్మెన్ మన్నె క్రిశాంక్ ఆధ్వర్యంలో రంగోలి పోటీలు నిర్వహించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ వార్డు 5 సం జీవయ్య కాలనీలో మహిళలకు రంగోలీ (ముగ్గులు) పోటీలు, యు వతకు క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆసక్తి ప్రతి భ కనబరిచినందుకు వారికి క్రిశాంక్ ఈ సందర్భంగా అభినందన లు తెలిపారు.



ఉప్పల్ తహశీల్దారుగా వెంకట్ నరసింహారెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ ఎమ్మార్వోగా ఎం.వెంకట్ నర్సింహారెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో షామీర్‌పేట్ డిప్యూటీ ఎమ్మార్వోగా విధులు నిర్వహించిన వెంకట్ నరసింహారెడ్డి పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్‌లో ఎమ్మార్వో కార్యాలయంలో అన్ని విధులు సక్రమంగా జరిగేలా చూస్తానని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సహకార అందిస్తామన్నారు.

గోషామహల్ సర్కిల్ - 14 టౌన్ ప్లానింగ్ డీసీపీగా సాంబయ్య



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ పరిధిలోని జీహెచ్ఎంసీ గోషామహల్ సర్కిల్- 14వ సర్కిల్ టౌన్ ప్లానింగ్ డిప్యూటీ సిటీ ప్లానర్‌గా కె. సాంబయ్య ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోషామహల్ సర్కిల్-14 పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి పరిశీలిస్తానన్నారు. సర్కిల్ పరిధిలో అక్రమ భవన నిర్మాణాల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. బోనాలు నిర్మించేటప్పుడు అన్ని అనుమతులు తీసుకోవాలని సూచించారు

బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-కాప్రా

ప్రజలు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి సూచించారు. కాప్రా మీర్‌పేట్ హెచ్ బీ కాలనీలో అల్లూరి సీతారా మరాజు విగ్రహం నుంచి యాదాద్రి (యాదగిరిగుట్ట) వరకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన బస్సు స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి కలిసి ప్రారంభించారు. కుషాయిగూడ డిపో (580 హెచ్) బస్సు ప్రతి రోజు 3 ట్రిప్పులు వయా కీసర, బొమ్మల రామరం, తుర్కపల్లి మీదుగా బయలుదేరుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కుషాయిగూడ బస్సు డిపో మేనేజర్ చంద్రకాంత్, డిపో సూపరిండెంట్ బాల్‌రెడ్డి, స్థానిక సంక్షేమ సంఘ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



దేవాలయాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఉప్పల్

దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. సోమవారం శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ చైర్మెన్ కట్ట నాగయ్య ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చిల్కానగర్ డివిజన్ లోని అభయాంజనేయ స్వామి దేవాలయం చైర్మెన్, పాలక మండలి సభ్యులకు అభినందనలు తెలియజేశారు. పాలకమండలి సక్రమంగా పనిచేస్తూ దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టెంపుల్ ఈవో భాగ్యలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, పాలక మండలి సభ్యులు వేణుగోపాల రెడ్డి, సంతోష్ నంద, నాయబ్ వెంకటేశ్వర రావు, చెంచల శ్రీనివాస్, బాలకృష్ణ గౌడ్, రాజేశ్వరి, పూజారి రవీంద్ర శర్మ పాల్గొన్నారు

జాతీయ పతాక కీర్తిని చాటాలి : మేయర్ కావ్య



నవతెలంగాణ-జవహర్‌నగర్

జాతీయ పతాక కీర్తిని నలుదిక్కుల చాటీ స్వాతంత్ర్య స్ఫూర్తిని భావితరాలకు అందిచాలని మేయర్ మేకల కావ్య అన్నారు. సోమవారం కార్పొరేషన్‌లోని 1వ డివిజన్ చర్చి మల్కారంలో కార్పొరేటర్ రాజ్ కుమార్, సీఆర్పీఎఫ్ సిబ్బంది ఆధ్వర్యంలో ఆజాద్‌కా అమృత్ మహెూత్సవ్, హర్ ఘర్ తిరంగ్ కార్యక్రామాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడు తూ.. ప్రతి ఒక్కరూ ఇంటింటికీ జాతీయ జెండాను ఎగరవేసి జాతీయతను చాటాలని అన్నారు. అనంతరం హరితహారంలో భాగంగా కార్పొరేటర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జామాల్‌పూర్ నవీన్ కుమార్, గొడుగు వేణు, శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, సీఆర్పీఎఫ్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

అమ్మ ఒడి వాహనాల తనిఖీ



నవతెలంగాణ-శామీర్‌పేట

తెలంగాణ ప్రభుత్వ సహకారంతో శామీర్‌పేట మండల కేంద్రంలో జీవీకే ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో నడుస్తున్న 108 అత్యవసర వాహనాన్ని, 102 అమ్మఒడి వాహనాలను మేడ్చల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ వసంత్ పాపయ్య, జిల్లా కోఆర్డినేటర్ సతీష్‌లు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనంలోనీ రికార్డులను మెడికల్ ఎక్విప్‌మెంట్‌ను తనిఖీ చేశారు. మండల ప్రజలందరూ అత్యసవసర వాహనాలను సద్వినియోగం చేసుకోగలరని పేర్కొన్నారు. సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఈఎంటీ మల్లేష్, పైలెట్ కరుణాకర్, మహేందర్ పాల్గొన్నారు.

షుగర్ వ్యాధి బాధితురాలికి రూ.15వేలు సాయం



నవతెలంగాణ-కాప్రా

డివిజన్ పరిధిలోని భగత్ నగర్ కాలనీకి చెందిన రాంబాబు భార్యకు షుగర్ సమస్య ఉండడంతో ఆమెకు ఒక కాలు తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ సీనియర్ నాయకులు శరత్ చంద్ర రాంబాబు కుటుంబాన్ని పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సహాయం చేశారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన శరత్ చంద్రకు భగత్ నగర్ కాలనీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు. కార్యక్రమంలో పాకాల రాజన్న, షేర్ మణమ్మ ,భగత్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్, పడాల ఆనంద్ ఫోటో స్టూడియో యాకయ్య, చికెన్ షాప్ రెడ్డి, రవి నాయక్, దయానంద్ లు పాల్గొన్నారు.

సెయింట్ ఆంథోని పాఠశాలలో నాణ్యమైన విద్య



నవతెలంగాణ-కీసర

కీసర మండలం రాంపల్లి చుట్టు పక్కల గ్రామాల్లోని పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం కొంత మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నామని సెయింట్ ఆంథోని పాఠశాల కరస్పాండెంట్ శిల్పాకరుణాకర్‌రెడ్డి తెలిపారు. 2016 సంవత్సరం నుంచి నేటి వరకు పదో తరగతిలో 100 శాతం ఫలితాలను సాధిస్తూ కీసర మండలంలోనే ఆదర్శవంతంగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. తమ పాఠశాల విద్యను పూర్తిచేసిన విద్యార్థులు జాతీయ క్రీడాకారులుగా ఉన్నత స్థాయిలో ఉన్నారని చెప్పారు. అందుకు తాము ఎంతో గర్వపడుతున్నామని పేర్కొన్నారు. ప్రస్తుత సంవత్సరం 5మంది విద్యార్థులు రాష్ట్ర, అంతర్రాష్ట్ర క్రికెట్ క్రీడాకారులు మా పాఠశాలలో చదువుతున్నారని చెప్పారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రోత్సాహంతోనే ఇంతటి ఘనవిజయాలు సాధిస్తున్నామని పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ శిల్పాకరుణాకర్‌రెడ్డి కృషితో విద్యార్థులు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ఘన విజయాలు సాధించడానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

రాధిక ఎక్స్ రోడ్డులో ఆటో యూనియన్ సభ్యులకు మేడ్చల్ జిల్లా దళిత విభాగం చైర్మెన్ పత్తికుమార్ జాతీయ జెండాలని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీనివాస్, భాస్కర్, కాంగ్రెస్ నాయకులు కిరణ్, సందీప్ గౌడ్ పాల్గొన్నారు. -నవతెలంగాణ,కాప్రా





చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలో యూజీడీ, వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ అధికారులతో నూతన డ్రయినేజీ వ్యవస్థ ఏర్పాటు గురించి చర్చించారు. ఆమె వెంట అధికారులు రవీందర్, సిబ్బంది, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.
-నవతెలంగాణ,కాప్రా

నారాయణ కత్వాకు త్వరలోనే పరిష్కారం

- కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

అనునిత్యం కాలనీల మధ్యన దుర్గంధమైన వాసనతో జీవనదిలా ప్రవహిస్తూ ప్రజల, చిన్నారుల, వయోవృద్ధులకు శ్వాసకోస సంబంధిత ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని కాలనీల గుండా పారుతున్న నారాయణకత్వాకు త్వరలోనే పరిష్కారం చూపుతానని మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం పీర్జాదిగూడ నగర పరిధిలోని ఐదో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో పలు కాలనీల ప్రజలు బోయిన్‌పల్లిలోని మంత్రి మల్లారెడ్డి కార్యాలయంలో కలిసి ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. ప్రజలు కాలువ నుంచి వచ్చే కాలుష్యానికి గురవుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువచినట్లు తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీపీఎం (గ్రీన్‌లాండ్స్) కాలనీ అధ్యక్షులు మునుకుంట్ల నరేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రావునాగిరెడ్డి, సలహాదారులు గోవుల కృష్ణ, కోశాధికారి వెంకటరమణ, ఉపాధ్యక్షులు ఎం. ప్రదీప్ గౌడ్, రాపల్లి వేణు కార్యవర్గ సభ్యులు ఎస్. సుధాకర్, కుమారస్వామి, ఎస్. పరమేశ్వర్, ఎఫ్. రామకృష్ణ, వి.ఎస్. ప్రసాద్, ఎం.వెంకటేష్, జలంధర్ రెడ్డి, జే. రాజేష్, అవినాష్, ప్రభాకర్, రంజిత్, నవీన్ పతంగే, వివేక్, ఓం ప్రకాష్, రాజు, సయ్యద్, సోమయ్య, శ్రీనివాస్, భూలక్ష్మి నగర్ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు రమేష్, దుర్గా శంకర్, ఉపాధ్యక్షులు వెంకట సుబ్బారావు, సభ్యులు తిరుమలరెడ్డి, వెంకట్రాజం, మహేష్, లక్ష్మణ్, మహదేవ్, కృష్ణ గౌడ్, సందీప్, పవన్ పాల్గొన్నారు.



హరికృష్ణను కఠినంగా శిక్షించాలి

- ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్



నవతెలంగాణ-సిటీబ్యూరో

హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రత్యేక అధికారి హరికృష్ణను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడనే విషయం ఉన్నతాధికారుల దష్టికి వచ్చినా పట్టించుకోకపోవడం సిగ్గు చేటన్నారు. మంత్రి అండదండలు హరికృష్ణకు ఉండటంతోనే చర్యలకు ఉన్నతాధికారులు వెనుకాడినట్టు తెలిపారు. అధికారుల విచారణను అడ్డుకున్న మంత్రిపై కఠిన చర్య తీసుకోవాలని కోరారు. స్పోర్ట్స్ స్కూల్‌లో బాలిక, మహిళలను వేధిస్తున్నారని తెలిసినా ప్రోత్సహించిన మంత్రిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని కొందరు కోచ్‌లు, మహిళా ఉద్యోగినులు లేవనెత్తినట్టు తెలుస్తోందన్నారు. బాధిత బాలికలు అక్కడి మహిళా ఉద్యోగులతో తమకు జరిగిన అన్యాయంపై చెప్పుకోవడం వల్ల ఈ విషయం బయటికి వచ్చిందని అన్నారు. రాత్రి సమయాల్లో ఓఎస్‌డీ హరికృష్ణ బాలికల వసతి గృహం లోని గెస్ట్ హౌస్‌లోనే ఉంటున్నాడని అనేందుకు సీసీటీవీ ఫుటేజీ ద్వారా తెలిసిందన్నారు. అతన్ని పూర్తిగా ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. స్పోర్ట్స్ స్కూల్లోనే పని చేస్తున్న ఓ ఉద్యోగినితో సైతం ఓఎస్‌డీ వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడని, బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని, విచారణ కమిటీ న్యాయబద్ధంగా విచారణ చేసి మహిళలను వేధించిన కీచకులు ఎవరున్నా కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ తరుపున కోరారు. లేదంటే రాబోయే రోజుల్లో స్పోర్ట్స్ మంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ
- కలెక్టరేట్‌లో ప్రజావాణి.. 84 దరఖాస్తులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా సంక్షేమాధికారి కష్టారెడ్డి, ఎస్‌డీసీ (ఇండస్ట్రీస్) సైదులుతో కలిసి అర్జీదారుల నుంచి 84 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించాలని సూచించారు. ఇప్పటి వరకు శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సైదోనిగడ్డ తండాలో ఘనంగా తీజ్ ఉత్సవాలు





నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని సైదోనిగడ్డతండా గ్రామంలో సోమవారం తీజ్ పండగ ఉత్సవాలు గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారి ఆరాధ్యదైవమైన సేవాలాల్ మహారాజ్, నేరామయాడి, తీజ్ మహెూలి చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వరి పైరు బట్టలతో ఊరేగింపు నిర్వహించారు. గిరిజన సాంప్రదాయ పద్ధతిలో నృత్యాలు చేస్తూ ఊరువాడ ఒక్కటై వేడుకలు చేసుకున్నారు. పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ తరతరాల నుంచి సాంప్రదాయ బద్ధంగా బోనాల వండుగను ఎలా జరుపుకుంటారో తాము తీజ్ పండుగను ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో జరుపుకుంటామని తెలిపారు. పెండ్లి కాని ఆడపడుచులు 9రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉండి వారు కోరుకున్న వరుడు లభించాలని పూజలు చేస్తారని వెల్లడించారు. అలాగే పాడిపంటలు సమృద్ధిగా పండాలని, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు అందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని పండుగ జరుపుకుంటామని వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్ రెడ్డి,గ్రామస్తులు రాజేందర్,నాగేశ్వర్ రావు తదితరులున్నారు.

ప్రేమ్ దాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జగన్ గౌడ్



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపాల్టీ బీజేపీ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్ జన్మదినం సందర్భంగా సోమవారం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గౌరారం జగన్‌గౌడ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కన్వీనర్, తూప్రాన్ మాజీ వైస్ ఎంపీపీ రామ్మోహన్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, ఆబిడి రాజిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మహేష్, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్కారు భూముల ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

- ప్రజావాణిలో సీపీఐ నేతల ఫిర్యాదు



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని సర్కారు భూములను యథేచ్ఛగా అక్రమిస్తున్న ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ నేతలు మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ప్రజావాణి కార్యక్రమంలో భూ ఆక్రమణల వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సర్వే నెంబరు 63/28 నుంచి 63/39 వరకు గల ప్రభుత్వ భూమిలో కోర్టు ఆర్డర్ పేరుతో అక్రమ నిర్మాణం చేశారని తెలిపారు. గతంలో ఈ నిర్మాణాలపై రాత పూర్వకంగా ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. మేడిపల్లి మండల రెవెన్యూ అధికారులు కోర్టు ఆర్డర్ గడువు పేరుతో చర్యలు తీసుకోలేకపోతున్నామని, గడువు ముగిసిన వెంటనే చర్యలు తీసుకుంటామని చెబుతూ తప్పించుకుంటున్నారని వాపోయారు. గడువు ముగిసిన తర్వాత కూడా చర్యలు తీసుకోకపోవడంలో కబ్జాదారులకు రెవెన్యూ అధికారులకు లావాదేవీలు ఉన్నాయా అనే కోణంలో విచారణ జరిపించాలని కోరారు. ప్రభుత్వ భూమిలో 600 గజాలలో పెద్ద ఎత్తున జరిగిన నిర్మాణంపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, బీకేఎంయూ మండల అధ్యక్షులు భూతం ఐలయ్య, ఇంధిరానగర్ శాఖ కార్యదర్శి మాచర్ల కనకయ్య ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు జరిగితే చర్యలు తీసుకోరా?

- హెచ్.ఆర్. మోహన్



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్‌లో దళితులపై దాడి జరిగి 15 రోజులు అవుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని ఉప్పల్ ఎస్సీ సెల్ చైర్మెన్ హెచ్ఆర్. మోహన్ అన్నారు. సోమవారం ఉప్పల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించి సమావేశంలో మాట్లాడుతూ..15 రోజుల క్రితం దళితులపై జరిగిన అమానుషమైన భౌతికదాడిపై ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇంతవరకు దాడికి పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని వాపోయారు. 15 రోజులుగా పోలీసు వ్యవస్థపై ఉన్న నమ్మకంతో ఎలాంటి ధర్నాలు, నిరసనలు చేపట్టలేదన్నారు. ఈదాడిని దళితుల ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 2014 తర్వాత దళితులపై దాడులు, లైంగికదాడులు పెరిగిపోయాన్నారు. దాడి చేసిన వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కొడిడేటి నరేష్ ,గోల్లూరి ప్రభాకర్, రుక్మాజీ, రాకేష్, అనిల్, ప్రేమ్, ఆరిఫ్, బాలు ప్రసాద్, నాగరాజు, అరుణ్, వినీత్, రాజ్ కుమార్, శశి, దీపు, శ్రీకాంత్, స్వామి, సాయి, సురేష్, అఖిల్, విక్కీ, బాబు జానీ, రాజు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ముందు చేపడుతున్న..

నిర్మాణాన్ని ఆపివేయాలని వినతి



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు ఇంద్రానగర్ కాలనీలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఎదురుగా చేపడుతున్న నిర్మాణాన్ని ఆపాలని కోరుతూ కాలనీవాసులు సోమవారం తహశీల్దార్ శైలజ, మున్సిపల్ అధికారి విజయలక్ష్మి, మేడ్చల్ ఎస్సై నర్సింహ గౌడ్, జాతీయ రహదారి 44పై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంద్రానగర్ కాలనీలోని అంబేద్కర్ భవనం ముందు రోడ్డు కూడలిలో వాహనాలు తిరిగే ప్రదేశంలో ఏదో నిర్మాణం చేపడుతున్నారని అన్నారు. అట్టి నిర్మాణం ద్వారా ఎలాంటి ఉపయోగం లేక పోగా వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. అలాగే బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలు అక్కడే ఉండటంతో ప్రస్తుతం చేపడుతున్న నిర్మాణం సున్నిత అంశాలను రెచ్చగొట్టేలా ఉందని ఆరోపించారు. తక్షణమే ఆ నిర్మాణాన్ని ఆపివేయాలని కోరారు.

'రాజ్యాధికారం కోసం చైతన్య సదస్సు'

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

విజన్-2024 దిశలో బేడ బుడగ జంగాలు రాజ్యాధికారం కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని బేడ బుడగ జంగం చైతన్య వేదిక నేతలు పిలునిచ్చారు.డాక్టర్ ఎన్ఆర్.వెంకటేశం, తూర్పాటి జగదీశ్వర్, కోడిగంటి నరసింహ, గగనం మంతప్ప, నిదానకవి జయమ్మ, కడమంచి సహదేవుడు, చింతల యాదగిరి, పత్తి కుమార్, గగనం శేఖర్, కార్యక్రమ స్వమన్వయకర్తలు గిరి కోండపల్లి, సిరివాటి రమేష్, కడమంచి చెన్నయ్య, కళ్యాణం శరత్ చంద్ర అన్నారు.రాజ్యాధికారం కోసం త్వరలో రాజకీయ చైతన్య సదస్సు నిర్వహిస్తామని సోమవారం సైఫాబాద్ లోని శాంతి చక్ర కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో తెలిపారు. రాజకీయ అభివృద్ధికి త్వరలో రాష్ట్ర స్థాయిలో బేడ బుడగ జంగం రాజకీయ చైతన్య సదస్సును నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా బేడ బుడగ జంగం సమాజాన్ని ప్రభావితం చేసే వ్యక్తులు హాజరై చరిత్రత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు. సమిష్టి కార్యాచరణ విధానంతో బేడ బుడగ జంగం కులం రాజకీయ అడుగులు వేసే విధంగా క్షుణ్ణంగా ప్రతి అంశంపై చర్చించి భవిష్యత్తులో బలోపేతంగా పని చేసేందుకు సంఘాలకు, వర్గాలకు అతీతంగా కంకణ బద్ధులయ్యారు.



సైదాబాద్‌లో నేడు మెగా రక్తదాన శిబిరం



నవతెలంగాణ- సంతోష్ నగర్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నేడు (మంగళవారం) మెగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ స్వాభిమాన్ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ వినయ్ కిశోర్ యాదవ్ సోమవారం తెలిపారు. సైదాబాద్‌లోని సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసే ఈ శిబిరానికి యువకులు పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేయాలని ఆయన కోరారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఘనంగా ఆజాదీకా అమృత్ మహోత్సవం



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా సోమవారం అబ్దుల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు సర్పంచ్ కిరణ్ కుమార్ గౌడ్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చెరుకు కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం సిద్ధించిందని గుర్తుచేశారు. మహనీయుల బాటలో యువత నడవాలని సూచించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో మమతాబాయి, వార్డు సభ్యులు జీవన్ రెడ్డి, జంగయ్య, రాజేశ్వరి, బొడిగ రమాదేవి, గుండె కల్పన, మాచగోని సంతోష, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూల్‌కు రూ.లక్ష విరాళం



నవతెలంగాణ -అబ్దుల్లాపూర్ మెట్

మండలంలోని కవాడిపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన పునరుద్ధరణ కోసం (పెయింట్) పూర్వ విద్యార్థులు సోమవారం లక్ష రూపాయలను విరాళంగా అందజేసి ఆదర్శంగా నిలిచారు. గత నెల మార్చి 12న 1995-96 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాల పెయింట్ కోసం లక్ష రూపాయల విరాళం అందజేయడానికి నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయునికి హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే ఆ పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కందికంటి విజయ్ కుమార్, మందుగల శ్రీశైలం, బుర్ర వినోద్ కుమార్, బుర్ర శ్రీనివాస్, రాములు బొడిగ శంకర్, దాసరి యాదిరెడ్డి, బొడిగే యాదగిరి, రమాదేవి, ధనలక్ష్మి, బుర్ర అమరావతి, బొడిగే బాలజ్యోతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

స్టామ్ వాటర్ డ్రైన్స్ పనుల పరిశీలన



నవతెలంగాణ- సంతోష్ నగర్

చంపాపేట్ డివిజన్ మారుతీ నగర్ కాలనీ నందు నూతనంగా నిర్మిస్తున్న స్టామ్ వాటర్ డ్రైన్స్ పనులను, సీసీ రోడ్ నిర్మాణ పనులు జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ అధికారులతో సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతీ నగర్ రోడ్డు నెంబర్ 1 స్ట్రీట్ 13 నందు వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు ఇండ్లలోకి ప్రవేశించడం జరుగుతుందని..2 ఫీట్ స్టామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం పనులు దాదాపు 200 మీటర్ల వరకు పూర్తైనట్లు తెలిపారు. చంపాపేట్ డివిజన్ పరిధిలో బంగారు ఎన్క్లేవ్ నందు రూ.60 లక్షలతో జరుగుతున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. వీలైనంత త్వరగా సీసీ రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఏఈ సురేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, వాటర్ వర్క్స్ డీజీఎం నాగరాజ్, మేనేజర్ రమ్య భారతి, మీనాజ్, శరత్ బాబు కాలనీ ప్రెసిడెంట్ నరసింహాచారి, సుధాకర్, పురుషోత్తం రెడ్డి, రఘునందన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పతాంజలి శ్రీనివాస్, టీ.వీ.ఎన్ కృష్ణ, శివరామకృష్ణ చౌదరి, సుఖ జీవన్ రెడ్డి, జ్యోతి నగర్ కాలనీ వాసులో బాబు గౌడ్, విష్ణు, దేవేందర్, నర్సింగ్ రావు, శ్రీనివాస్ గౌడ్, భరత్, బంగారు ఎన్క్లేవ్ కాలనీవాసులు మోహన్ రెడ్డి, తిరుపతిరెడ్డి, విష్ణువర్ధన్, సుదర్శన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, విజయ్ పాల్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయుడు, శ్రీధర్ గౌడ్, వేణు గౌడ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలని వినతి



నవతెలంగాణ-సంతోష్ నగర్

సీపీఎం పార్టీ హైదరాబాద్ సౌత్ జిల్లా ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించబోయే రిలే నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలని సీపీఎం పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ సౌత్ జోనల్ డీసీపీ సాయి చైతన్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు కృష్ణ నాయక్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ప్రభుత్వం చేయిస్తున్న సర్వేలో అర్హులైన వారిని తిరస్కరించకుండా ఇండ్లు వచ్చే విధంగా విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ నెల 19న ఉదయం11గంటలకు బండ్లగూడ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిర్వహించే రిలే దీక్షకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా నాయకులు కోటిరెడ్డి, అబ్దుల్, సత్తార్, కృష్ణ, కిషన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన గ్రేట్ వుడ్ స్కూల్ విద్యార్థులు



నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో పోలీసుల విధులు, పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను సందర్శించడానికి సోమవారం గ్రేట్ వుడ్ స్కూల్ విద్యార్థులు విచ్చేశారు. ఈ సందర్భంగా వనస్థలిపురం పోలీస్ స్టేషన్ సీఐ డి. జలేందర్ రెడ్డి.. వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో పోలీస్ సిబ్బంది యొక్క పని తీరును విద్యార్థులకు వివరించారు. ఫిర్యాదు దారులకు న్యాయం చేయడానికి పోలీసులు అనుక్షణం కృషి చేస్తున్నారని తెలిపారు. మనం ఉన్న పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే మనం నిర్వహిస్తున్న విధులు సక్రమంగా నిర్వహించగలమని సూచించారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సీఐ సానుకూలంగా వారికి వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఎస్ఐలు నర్సింగ్ రాథోడ్, ఏడుకొండలు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ శ్రీనివాస్ గౌడ్, హెూంగార్డులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వృత్తిపరమైన శిక్షణ ఎంతో ఉపయోగం

- సమగ్ర శిక్షణ
- స్టేట్ ఒకేషనల్ కో ఆర్డినేటర్ పవన్



నవతెలంగాణ-నాగోల్

వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని సమగ్ర శిక్షణ స్టేట్ ఒకేషనల్ కో ఆర్డినేటర్ పవన్ అన్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 9 ,10వ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఒకేషనల్ స్టాల్ ఫెస్ట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భవిష్యత్‌లో వృత్తిపరంగా, స్వయం ఉపాధి స్కీముల ద్వారా ఎదగడానికి, ఎంతో మందికి జీవనోపాధి కల్పించడానికి ఉపయోగపడతాయన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రం ఒకేషనల్ కోర్సులను ఏర్పాటు చేసిందని తెలిపారు. అందులో భాగంగానే నాగోల్‌లోని జిల్లా ఉన్నత పాఠశాలకు బ్యూటీ అండ్ వెల్నెస్, ఆపరేట్ ట్రేడ్‌లను ఇవ్వడమైందని పేర్కొన్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి మాట్లాడుతూ గత సంవత్సరం నుండి పాఠశాలలో ఒకేషనల్ కోర్సులను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడానికి ఇలాంటి ఫెస్టులు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. విద్యార్థులు ప్రభుత్వ ,ప్రైవేటు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయంగా ఎదగడానికి ఒకేషనల్ కోర్సులను అందరికీ అందుబాటులో ఉండే విధంగా నాగోలు పాఠశాలలో ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమైన విషయమని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఒకేషనల్ కోర్స్ ఉపాధ్యాయులు స్వాతి, శ్వేతలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం రఘునాథ్, రవికుమార్, కోఆర్డినేటర్లు స్వామి, సురేందర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల బృందం తదితరులు పాల్గొన్నారు.

అమితాబా ఆదరణ విద్యాలయానికి బస్ అందజేత



నవతెలంగాణ -చైతన్యపురి

అమితాబా ఆదరణ విద్యాలయానికి ఎల్ఐసీ జూబ్లీ ఫౌండేషన్ పేద, అనాథ విద్యార్థుల సౌకర్యార్థం 52 సీట్ల గల బస్సును అందజేసింది. ఈ మేరకు సోమవారం ఎల్ఐసీ సౌత్ సెంట్రల్ జోన్ మేనేజర్ శ్యాం సుందర్ ఆ బస్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఎల్ ఐ సీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఆశ్రమంలో నివసించే 150 మంది విద్యార్థులకు ఈ బస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం ఆధరణ ఫౌండేషన్ చైర్మన్ జాడి మాధవరావు మాట్లాడుతూ మా ఆశ్రమంలో 150 మంది విద్యార్థులు చదువుతున్నారని.. మా విద్యార్థుల కోసం బస్సు అందజేసిన ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ స్కూల్స్

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ - మీర్ పేట్

మన ఊరు మనబడి కార్యక్రమంతో తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ స్కూల్స్‌లో విద్యనందిస్తున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో ఎంపికైన మీర్‌పేట్ ప్రాథమికోన్నత పాఠశాలలో పునర్నిర్మాణం చేసిన తరగతి గదులను సోమవారం విద్యాశాఖ డైరెక్టర్ దేవసేనతో కలిసి మంత్రి ప్రారంభించారు. తర్వాత దివ్యాంగులకు సహాయ పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, సదుపాయాలు కల్పించేందుకు సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన, సులభతరమైన అభ్యసన బోధనాల కోసం తొలి మెట్టు అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. కేవలం ఉపాధ్యాయుల బోధనే కాకుండా విద్యార్థుల చదువు పట్ల వారి తల్లిదండ్రులు కూడా శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన, రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్, రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుసింధర్ రావు, మున్సిపల్ కమిషనర్ వాణి, మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిద్దాల లావణ్య, ఎంఈఓ కృష్ణ, స్థానిక కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో సరూర్ నగర్ డివిజన్ ..

ఎల్బీనగర్ :

సరూర్ నగర్ డివిజన్‌లో అభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. విజయపురి కాలనీలో రూ.5 కోట్లా 98 లక్షలతో ట్రంక్ లైన్ నిర్మాణ పనులు, విజయపురి కాలనీలో రూ.31 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో గ్రేటర్ హైదరాబాద్ నగరం విశ్వనగరంగా మారుతుందని కొనియాడారు. 9 ఏండ్ల కిందట ఎల్బీ నగర్ ప్రాంతం అప్పుడు ఎట్లుండెనో, ఇపుడు ఎలా మారిందో చూస్తేనే నగర అభివృద్ధి తెలుస్తుందన్నారు. అండర్ పాస్ లు, ఫ్లై ఓవర్ లు, వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి, తదితర కార్యక్రమాలతో రానున్న కాలంలో పెరగనున్న జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మెట్రో విస్తరణతో అభివృద్ధి శరవేగంగా జరగనుందని, శివారు ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు పెరుగుతాయన్నారు. నాలాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా వరద నీరు సాఫీగా వెళ్లడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఒక ప్రత్యేక విజన్‌తో గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు శివారు మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. మంత్రి వెంట ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 5న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

- 23వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి విజయకుమారి



నవతెలంగాణ-సిటీబ్యూరో

సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి అవార్డులను ప్రదానం చేయడానికి జిల్లాలోని అన్ని కేటగిరీల, అర్హులైన ఉపాధ్యాయులు ఈ నెల 23వ తేదీన సాయంత్రం 5 గంటల లోపు జిల్లా విద్యాధికారి కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి విజయకుమారి తెలిపారు. 23వ తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులను స్వీకరించబోమని పేర్కొన్నారు. డీడీఓ (డ్రాయింగ్ ఆఫీసర్) ధ్రువీకరించని దరఖాస్తులను తీసుకోబోమని తెలిపారు.

ఉపాధ్యాయ, అధ్యాపక

పోస్టుల భర్తీకి 17న డెమో

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ సాంఘీక గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో పాఠశాల, కళాశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టుల భర్తీకి పార్ట్ టైం ఫ్యాకల్టీగా, ఆంగ్ల భాషలో బోధించడానికి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల రీజినల్ కో-ఆర్డినేటర్ ఎస్.రజిని, జిల్లా కో-ఆర్డినేటర్ పి.సుధాకర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శామీర్‌పేట, పెద్ద పర్వతాపూర్ పాఠశాల, కళాశాల (బాలుర)లో జేఎల్-కెమిస్ట్రీ పీజీటీ-ఇంగ్లీష్, మేడ్చల్, కిష్టాపూర్ పాఠశాల, కళాశాల (బాలికల)లో జేఎల్-తెలుగు, టీజీటీ-సోషల్ స్టడీస్, ఉప్పల్, ఎదులాబాద్ పాఠశాల, కళాశాల (బాలుర)లో పీజీటీ-ఫిజికల్ సైన్స్, మల్కాజిగిరి, ఎదులాబాద్ పాఠశాల, కళాశాల (కో-ఎడ్)లో టీజీటీ-మ్యాథ్స్, బయో-సైన్స్, పీఈటీ, జగద్గిరిగుట్ట, అంకుషాపూర్ పాఠశాల, కళాశాల (బాలికల)లో జేఎల్-మ్యాథమిటిక్స్, తెలుగు, కెమిస్ట్రీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ చేయడంతోపాటు బీఎడ్ చేసిన అభ్యర్థులు (బీఎడ్ చేసిన అభ్యర్థులు లేకపోతే పీజీ ఉన్న అభ్యర్థులను పరిగణలోకి తీసుకుంటారు). ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 17వ తేదీన ఉదయం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం, ఎదులాబాద్ క్రైట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉన్న ఉప్పల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఉదయం 11 గంటలకు డెమోకు హాజరు కావాలని కోరారు.

మైసమ్మ తల్లికి

బోనాలు సమర్పించిన భూ బాధితులు



నవతెలంగాణ- బడంగ్ పేట్

బడంగ్‌పేట్ దళితులు మా భూమి మాకే ఇవ్వాలని కోరుతూ మైసమ్మ తల్లికి మహిళలు సోమవారం బోనాలు సమర్పించారు. 15వ రోజు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న దావూద్ ఖాన్ గూడ సర్వే 2లో భూమిలో మైసమ్మ తల్లికి బోనాలను సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత భూ బాధితులు చిత్రం వంశీకులు మా భూములు మాకే కావాలని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం భూ బాధితులు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి.. దళితుల భూములను దళితులకే ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

'పుస్తక పఠనాన్ని విధిగా అలవర్చుకోవాలి'



నవతెలంగాణ - ధూల్ పేట్

పుస్తక పఠనాన్ని విధిగా అలవర్చుకోవాలని సిటీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బాల భాస్కర్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల గ్రంథాలయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. తర్వాత డాక్టర్ రంగనాథన్ భారతదేశ గ్రంథాలయాలకు, గ్రంథాలయ శాస్త్రానికి చేసిన సేవలకు గుర్తుగా ఆయన చిత్ర పటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగనాథన్ సేవలను కొనియాడుతూ..గ్రంథాలయంలో ఉన్న అమూల్య పుస్తక సంపదను వినియోగించుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ విప్లవ దత్ శుక్లా, డాక్టర్ రత్న ప్రభాకర్, డాక్టర్ నీరజలు మాట్లాడుతూ..కళాశాలలో ఇలాంటి మహనీయుల జయంతి, వర్ధంతీలను నిర్వహిస్తూ వారు చేసిన సేవలను గుర్తుచేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. వారి ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. గ్రంథ పాలకులు డాక్టర్. రవి కుమార్ చెగోని నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ఏలూరు యాదయ్య, అవధానం సుజాత, కోయి కోటేశ్వరరావు, ఆనంద్, ఝాన్సీ, అనిల్, అనంతలక్ష్మి, సుజాత, కేథరిన్, డాక్టర్ సారయ్య దొర, తబుసం తదితర అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సరికొత్త ట్రయంఫ్ షోరూమ్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ట్రయంఫ్ షోరూమ్ కూకట్‌పల్లి, గచ్చిబౌలిలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా కొత్త ట్రయంఫ్ స్పీడ్ 400 బైక్‌ను మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రోబైకింగ్ ప్రెసిడెంట్ సుమీత్ నారంగ్ ట్రయంఫ్ షోరూమ్‌ను ప్రారంభించగా, వర్క్‌షాప్‌ను ప్రోబికింగ్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ పింగ్లే ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమీత్ నారంగ్ మాట్లాడుతూ "ఈ ఈవెంట్ భారతీయ మోటార్‌సైకిల్ పరిశ్రమకు ప్రతిష్టాత్మకమైన రోజుగా నిలుస్తుంది. బలమైన బైకింగ్ సంస్కృతిని, బలమైన సమాజాన్ని పెంపొందించడానికి ఇది మా మొదటి అడుగు. స్పీడ్ 400 బైక్‌తో, మేం కలిసి మా డీలర్ భాగస్వామి, ఔత్సాహిక రైడర్‌లకు ట్రయంఫ్ బ్రాండ్‌ను సరసమైన ఎంపికగా మార్చడానికి ఒక ప్రయాణాన్ని ప్రారంభించాం" అని పేర్కొన్నారు. కొత్త ట్రయంఫ్ యజమానులు తమ బైక్‌లను అసలైన ట్రయంఫ్ ఉపకరణాలతో అనుకూలీకరించవచ్చు. స్పీడ్ 400 కోసం 25 కంటే ఎక్కువ అసలైన ఉపకరణాలు డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉన్నాయి. స్టైలింగ్, సౌకర్యం నుంచి సామాను, భద్రత వరకు, బైక్‌ను విస్తత శ్రేణి రైడర్‌ల అవసరాలకు అనుగుణంగా యాక్సెస్ చేయవచ్చు. ట్రయంఫ్ స్పీడ్ 400 రూ.2.33 లక్షల ఎక్స్-షోరూమ్ ధర వద్ద అందుబాటులో ఉంది. కొత్త కస్టమర్‌లు ఏడాదికి 16వేల కి.మీల నుంచి సర్వీస్ విరామాలతో రెండేండ్ల అపరిమిత మైలేజ్ వారంటీని పొందుతారు. సంబంధిత విలువతో మూడేండ్ల పొడిగించిన వారంటీని ఎంచుకోవచ్చు. ఈ కార్యక్రమంలో ప్రోబైకింగ్ సర్కిల్ హెడ్ గౌతమ్ మోడీ, ప్రోబైకింగ్ రీజినల్ సర్వీస్ మేనేజర్ రాహుల్ హవల్దార్, ప్రోబైకింగ్ హెడ్ సేల్స్ ప్లానింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సిద్ధి వినాయక గ్రూప్ చైర్మెన్ కేవీ.బాబుల్ రెడ్డి సైతం పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పడం ఖాయం



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్ పేట్

రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలో కంటెస్టెంట్ ఎమ్మెల్యే కొత్త మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ తోపాటు డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మెరుగైన జీవన విధానం అన్ని వసతులు కలగాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి పేరుతో కేసీఆర్ పేదల భూములను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం ధీమా వ్యక్తం చేశారు. ఈ సమ్మేళనంలో డీసీసీ ప్రధాన కార్యదర్శులు బంగారు బాబు, బొక్క భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు పందుల వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ మర్రి మన్మంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కందాడి శ్రీరామ్ రెడ్డి, సీనియర్ నాయకులు పెత్తుల ఆనంద్ రెడ్డి, బడంగ్‌పేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లప్ సుబాన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ఉద్యమకారుల కన్వీనర్‌గా శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గం ఉద్యమకారుల కన్వీనర్‌గా ఆర్కేపురం డివిజన్ సిరినగర్ కాలనీకి చెందిన న్యాలకొండ శ్రీనివాసరెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు సోమవారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నియామక పత్రాన్ని శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 మందితో నియోజకవర్గ ఉద్యమకారుల కమిటీ వేయబడిందని తెలిపారు. కన్వీనర్, కో కన్వీనర్, 16 మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఈ కమిటీలో ఉన్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారుల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. కొంతమంది నాయకులు స్వలాభం కోసం పార్టీలు మారినా..ఉద్యమం కోసం పనిచేస్తామని ఎల్లప్పుడూ కేసీఆర్ వెంట నిలబడ్డామని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఉద్యమకారులను గుర్తించి..ఎంతో మందికి పదవులు ఇచ్చిందిని అన్నారు. నియోజకవర్గంలో మంత్రి గెలుపునకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ చైర్మన్ గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీమన్నారాయణ, కంచర్ల శేఖర్, వల్లారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హఫీజ్ బాబానగర్‌లో కార్డన్ సెర్చ్

- 46 వాహనాలు సీజ్
- రౌడీ షీటర్లకు సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ రూపేష్ కౌన్సెలింగ్

నవతెలంగాణ - సంతోష్ నగర్

కంచన్బాగ్ పోలీస్ స్టేషన్ పరిధి హఫీజ్బాబానగర్ లోని సీ బ్లాక్ లో సోమవారం సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ రూపేష్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. దీంట్లో సరైన ధ్రువపత్రాలు లేని 43 ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల సోదాల్లో దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని గుర్తించి..అతని నుంచి రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం 20 మంది రౌడీషీటర్లకు డీసీపీ రూపేష్ కౌన్సెలింగ్ ఇచ్చారు. సత్ప్రవర్తనతో మెలగాలని డీసీసీ రౌడీషీటర్లకు సూచించారు. ఈ కార్డన్ సెర్చ్‌లో చంద్రాయణగుట్ట, సంతోష్ నగర్ ఏసీపీలు మనోజ్ కుమార్, మహమ్మద్ గౌస్, కంచన్బాగ్ ఇన్‌స్పెక్టర్ శేఖర్ రెడ్డి, పలువురు ఎస్ఐలు, రెండు వందల మంది పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

దేశ్ కా గర్వ్ టాటా టీ ప్రీమియం : అర్నాబ్ ఛటర్జీ

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

టాటా టీ ప్రీమియం తమ 'దేశ్ కా గర్వ్' కార్య క్ర మంలో ప్రతి ఏడాది స్వాతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకుంటుందని ట్రీ డిజైన్ సహా వ్యవస్థాపకుడు అర్నా బ్ ఛటర్జీ, ముల్లెన్ లింటాస్ సీఈఓ హరి కృష్ణన్ సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. మనందరిని ప్రేమ, ఐక్యత, గౌరవంతో మిళితం చేసిన కప్పుతో టాటా టీ ప్రీ మియం 'దేశ్‌కీచాయ్' సారాంశాన్ని తీసుకొ స్తుందన్నారు. ఒక కళా రూపానికి నివాళిగా తమ బ్రాండ్, ప్యాకేజింగ్‌ను మళ్లీ తయారు చేయడం అనేది చాలా అరుదుగా చూ స్తారన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేళ భార తదేశపు మహోన్నతమైన, శక్తివంతమైన చేనేత వార సత్వానికి తమ 'దేశ్ కే ధాగే' ప్రచారంతో టాటా టీ ప్రీమి యం నివాళులర్పిస్తోన్నదన్నారు. పోచంపల్లి చీరలకు వందనం చేస్తూ "తెలంగాణ" ప్యాక్‌తో దేశ్ కా గర్వ్-భారతదేశపు చేనేతను వేడుక చేసిన దేశ్ కీ చాయ్, తెలంగాణ పోచం పల్లి చీరల వైభవాన్ని ఆ ప్రాంతం కోసం ప్రత్యేకంగా తీర్చిదిద్దిన ప్రోడక్ట్ ప్యాక్‌ను ప్రదర్శించడానికి ఒక్రైతో భాగస్వామ్యం చేసుకుందని, దీంతో ఆన్‌లైన్ చేనేత వస్త్రాలు కొనుగోలు చేయవచ్చాన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించాలి : సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ - అడిక్‌మెట్

దేశ ప్రజలు స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించాలని సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో సంయుక్తా కిషన్ మోర్చా నాయకులు పశ్యపద్మ హాజరై మాట్లాడుతూ.. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ ప్రజల స్వాతంత్రాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. దేశ రైతంగానికి ప్రధానమంత్రి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. మద్దతు ధర, రుణమాఫీ చట్టం, పంటల బీమా పథకంలో కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే విధానాన్ని సవరించి రైతులకు అనుకూలంగా చట్టాలు చేయాలన్నారు. కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు పశ్యపద్మ, టీ సాగర్, వి. కోటీశ్వరరావు, మామిడాల భిక్షపతి, పుస్తెల సృజన, మూడు శోభన్ ,ప్రభు లింగం, అంజయ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ బస్తీలో అంబేద్కర్ విగ్రహానికి నివాళి



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలోని మాసబ్ ట్యాంక్ పోచమ్మ బస్తీలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి 50 వారాలు పూర్తయిన సందర్భంగా సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఉత్సవ కమిటీ-2023 అధ్యక్షుడు కె. రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్‌కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి విజయకృష్ణ, కోశాధికారి వెంకటేష్, సలహాదారు మోహన్, వారి కార్యవర్గం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి భారీ గజమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిటీ గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ప్రసన్న రామ్మూర్తి, జాతీయ మలాల ఐక్యవేదిక తెలంగాణ అధ్యక్షుడు కన్నన్ కృష్ణన్, టీఎస్ మలాల జాక్ చైర్మెన్ రాంచందర్, గ్రేటర్ హైదరాబాద్ చైర్మెన్ సుమన్‌తో పాటు పలువురు ముఖ్యఅతిథులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిలతో పాటు ఉత్సవ కమిటీ సమక్షంలో పలువురిని శాలువాతో సత్కారించి.. జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సర్వోత్సవ వేడుకల్లో ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు ఆర్.శివ, జి.గిరి, సంయుక్త కార్యదర్శులు పి.ఆనంద్, జి.మహేష్ గౌడ్, సాంస్కృతిక కార్యదర్శి పి.శ్రీనివాస్, పబ్లిక్ సెక్రటరీలు జె.రవి ప్రసాద్, జి.నరేష్ గౌడ్, జి.యాదయ్య, డి.నవనీత్ రావు, శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు టి.యాదయ్య, దాసరి యాదయ్య, కమిటీ సభ్యులతో పాటు పోచమ్మ బస్తీ, నెహ్రూనగర్, ఎంజీ నగర్, హుమాయున్ నగర్, చింతల్ బస్తీ, గన్‌ఫౌండ్రీ, తుమ్మలబస్తీ, మక్తా, సరూర్‌నగర్, జంగంబస్తీ, కంచన్‌బాగ్, దేవరకొండబస్తీ, బంజారాహిల్స్, షేక్‌పేట్, సైఫాబాద్, పీఎస్ నగర్, బంజారాహిల్స్ గౌరీ శంకర్ నగర్, రోడ్ నెం12, షేక్‌పేట్‌కు చెందిన అధ్యక్ష, కార్యదర్శులతో పాటు పెద్దసంఖ్యలో బస్తీ వాసులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్టీల్‌బ్రిడ్జిపై లోడ్ టెస్టింగ్..

నవతెలంగాణ-సిటీబ్యూరో

స్టీల్ బ్రిడ్జి త్వరలో అందుబాటులోకి రానుంది. ఈ స్టీల్‌బ్రిడ్జ్‌పై 10రోజులపాటు అధికారులు లోడ్ టెస్టింగ్‌ను పరిశీలించనున్నారు. నగరంలో సులువైన ప్రయాణాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు సర్కారు అమలు చేస్తున్న ఎస్ఆర్ డీపీ కార్యక్రమంలో భాగంగా ఈ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టారు. సుమారు రూ.450 కోట్ల వ్యయంతో 2.81కిలోమీటర్లు, 26.54ఎత్తులో, 16.60 వెడల్పుతో బ్రిడ్జ్‌ను నిర్మించిన విషయం తెలిసిందే. ఇందిరాపార్కు నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్డు, వీఎస్టీ వరకు (ఆజామాబాద్ మీదుగా) నాలుగు లేన్లుగా ఈ స్టీల్ బ్రిడ్జిను నిర్మించారు. బ్రిడ్జిపై బీటీ రోడ్డు పనులను సైతం జీహెచ్ఎంసీ అధికారులు పూర్తి చేశారు. ఈ నెల మొదటి వారంలోనే బ్రిడ్జి ప్రారంభిస్తారని అందరుభావించారు. అయితే మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అపాయింట్ మెంట్ దొరకకపోవడంతో బ్రిడ్జి ప్రారంభం అలస్యమైందని సమాచారం. ఇదిలావుండగా ఈ బ్రిడ్జ్ త్వరలో అందుబాటు లోకి రానుండడంతో లోడ్ టెస్టింగ్‌ను నిర్వహిం చాలని అధికారులు భావించారు. ఇందులో భాగంగా 10రోజులపాటు స్టీల్‌బ్రిడ్జ్‌పై లోడ్ టెస్టింగ్ కోసం వాహనాలను అనుమతిస్తారు. 81 స్టీల్ పిల్లర్లతో ఈ స్టీల్ బ్రిడ్జి పనులు ఎంవీఆర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ చేపట్టింది. ఈ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే ఆర్టీసి క్రాస్ రోడ్ జంక్షన్‌తో పాటు ఇందిరాపార్కు జంక్షన్‌తో పాటు అశోక్ నగర్ చౌరస్తాతో పాటు వీఎస్టీ మెయిన్ రోడ్డులో కూడా ట్రాఫిక్ తగ్గుతుంది. ఈ బ్రిడ్జి వినియోగంలోకి వస్తే వీఎస్టీ నుంచి లక్డీకాపూల్ వైపు ప్రయాణికి ఇపుడున్న అడ్డంకులు తగ్గే అవకాశాలు సైతం లేకపోలేవు.



సనత్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

- టీపీసీసీ కార్యదర్శి కోట నీలిమ



నవతెలంగాణ-బేగంపేట్

సనత్‌నగర్ నియోజకవర్గంలో మార్పు కోసమే, బారాస బాధితులకు అండగా ఉండేందుకు తన కార్యాల యాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమ అన్నారు.సనత్ నగర్ నియోజకవర్గంలోని రామ్‌గోపాల్ పేటలో తెలం గాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమ డివిజన్ కార్యాలయంలో సోమవారం స్థానిక నా యకులు, కార్యకర్తలతో కలిసి కార్యాలయాన్ని ప్రారం భిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యాల యం నియోజకవర్గంలో నూతన మార్పుకి గుర్తుగా నిలు స్తుందని, ఈ ప్రాంతంలోని ప్రతి ఒక్కరికి అండగా ఉం డేందుకు కార్యాలయం ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఇక్కడి బస్తీలో చిన్న చిన్న గల్లీలలో బడానాయకులు వస్తు ఉం టారని, ప్రజల, కార్యకర్తలకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు తన కార్యాలయం పని చేస్తుందని తెలిపారు. స్థానిక నాయకులు కార్యాల యానికి ఉచితంగా స్థలం కేటాయించడం సంతోషకరమన్నారు. ఈ బస్తీలో రెండు నెలల క్రితం నాలాలో పడి ఒక చిన్నారి మృతి చెందిన ప్రభుత్వం ఇప్పటికీ స్పందించ లేద ని ఆవేదన, ఆ నాలాను కనీసం ఇప్పటికీ మరమ్మతు లు చేయక పోవడం దారుణ మన్నారు. బస్తీలోని అనేక మందికి అన్ని అర్హతలు ఉన్నా కనీసం పింఛన్ గాని, రేష న్ కార్డు ఇవ్వడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా అధి .కారులు స్పందించి అర్హులకు పింఛను, తెల్ల రేషన్ కార్డు మంజూరు చేయాలని డిమాం డ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సందీప్ ముదిరాజ్,ఘన్ శ్యామ్, రాజు, ఉషా, సురేష్ ఉన్నారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-నాగోల్

ఆస్పత్రికి వెళ్లి ఇంతవరకు ఇంటికి రాని బాలరాజ్ అనే వ్యక్తి అదృశ్య మైన ఘటన అబ్దు ల్లా పూర్‌మెట్ మం డలం పరిధిలోని మత్తుగూడ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 5వ తేదీన మం.12:30 గంటల ప్రాంతంలో బాలరాజ్ అనే వ్యక్తి ఆస్పత్రికి వెళ్లి, మళ్లీ ఇం టికి తిరిగి రాలేదని, గతంలో కూడా ఇలాగే వెళ్లే వారని కానీ రెండు మూడు రోజుల్లో తిరిగి వచ్చే వారని బంధువులు తెలిపారన్నారు. కుమారుడు బద్దం ప్రసాద్‌గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నాగోల్ పోలీసులు తెలిపారు.

ఓయూలో ఆజాద్ కా అమృత్ మహోత్సవం



నవతెలంగాణ-ఓయూ

ఆజాదీకాఅమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పచ్చని, పరిశుభ్ర ఉస్మానియా పేరుతో కార్యక్రమాన్ని చేపట్టారు. స్వచ్ఛత కో సం మరో అడుగు అంటూ ఉదయం ఎన్‌సీసీ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఓయూ వీసీ ప్రొ.రవీంద ర్ పాల్గొన్నారు. అధ్యాపకులు, విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ పరిసరాల ను శుభ్రంగా చూసుకోవాలని, ఆరోగ్యానికి, స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పరిసరాల్లో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వ్యర్థా లతో పర్యావ రణానికి నష్టం కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను వాడకం మానుకునేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెలగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీనారాయణ, శ్రీరాం వెంకటేష్, సవిన్ సౌడ, రాములు,ప్యాట్రిక్ ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, డైరెక్టర్లు, విద్యార్థులు శ్రమదానం చేసి ఓయూ పరిసరాల్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను తొలగించారు.

సింగరాచార్య మృతికి సారస్వత పరిషత్తు సంతాపం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రముఖ సంస్కృత పండితుడు అళహ సింగరాచార్య మరణం పట్ల తెలంగాణ సారస్వత పరిషత్తు సోమవారం ప్రగాఢ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా సింగరాచార్య పరిషత్తు ప్రాచ్య కళాశాల సంస్కృత అధ్యాప కులుగా, తెలుగు పండిత శిక్షణ కళాశాల ప్రధానా చార్యులుగా అం దించిన సేవలు ఎనలేనివని పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మహాభారతంలో వ్యాకరణాంశాలపై పీహెచ్‌డీ పరిశోధన చేసిన సింగరాచార్య మేఘసందేశం వ్యాఖ్య రచించారని, సుందరాచార్యతో కలిసి హర్ష నైషధంపై రాసిన వ్యాఖ్య త్వరలో వెలుగు చూడనుందని పేర్కొన్నారు. సంప్రదాయ శాస్త్ర పాండిత్యం కలిగిన సింగరాచార్య ఆధునికతను ఆహ్వానించారని వివరించారు. సింగరాచార్య కుటుంబ సభ్యులకు పరిషత్తు తరఫున సానుభూతి తెలిపారు.

డ్రయినేజీ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తాం



- ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-అడిక్‌మెట్

ముషీరాబాద్ నియోజకవర్గంలో డ్రైనేజీ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు నియో జకవర్గంలోని అడిక్ మెట్ డివిజన్ రామాలయం వీధిలో సేవరేజ్ పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ సునీత ప్రకాష్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గత పాలకుల నిర్లక్ష్యం వలన సేవరేజ్ వ్యవస్థ పూర్తిస్థా యిలో అస్తవ్యస్తమైందన్నారు. డ్రయినేజీ పైప్‌లైన్‌లు శిథిలావస్థకు చేరి తరచూ డ్రయినేజీ లీకేజ్ జరుగుతుందని తెలిపారు.ఈ సమస్యను శాశ్వత పరిష్కారానికి అత్యధిక నిధులతో నూతన పైప్ లైన్ పనులు ప్రారంభిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో అభివృద్ధి పనులు చక చక జరుగుతున్నాయని త్వరలోనే పూర్తిస్థాయిలో పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేస్తామని తెలిపారు. ప్రజలు ఏమైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో యువ నాయకులు ముఠా జై సింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ బల్ల శ్రీనివాస్ రెడ్డి, మత్స్యకుర్తి ప్రభాకర్, సురేందర్, రవి యాదవ్, శ్రీధర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, బొట్టు శ్రీను, గురుదీప్ సింగ్, ప్రవీణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

సట్టా ఆడుతున్న వారిపై కేసు

నవతెలంగాణ-ఓయూ

సోమవారం తెల్లవారుజామున సీతాఫల్‌మండి రైల్వే స్టేషన్‌లోని బ్రిడ్జి దగ్గర 10మంది సట్టా ఆడు తున్న వారిని పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. ప్రధాన నిర్వాహకులు మహేష్, ప్రీతి పరారీలో ఉన్న ట్లు వారు తెలిపారు. నిర్వాహకులతో పాటు మరో 10 మంది సభ్యులపై కేసు నమోదు చేసినట్లు, ఘట నాస్థలంలో మొబైల్ ఫోన్లు, 15,360/- నగదు స్వాధీ నం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

అడ్డగుట్టలో ప్రభుత్వ ఆస్పత్రికి నిధులు మంజూరు

- త్వరలో లాలాపేటలో కొత్త ఆస్పత్రి భవనాల నిర్మాణం
- డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ వెల్లడి



నవతెలంగాణ-ఓయూ

అడ్డగుట్టలో ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి రూ.13 కోట్ల మేరకు నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ వెల్లడించారు. సితాఫలమండీలోని తన క్యాంపు కార్యాలయంలో సోమ వారం విలేఖరుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో చిరకా లంగా పరిశీలన దశల్లో ఉన్న వివిధ అంశాల పై దృష్టి సాధించి వాటిని గత 9 సంవత్సరాల్లో పరిష్కరించామ న్నా రు. ఈ క్రమంలో అడ్డగుట్టలోని అర్బన్ కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ ప్రాంగణంలో 30 పడకల అధునాతన హంగుల ప్రభుత్వ ఆస్ప త్రి ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతిని సాధించామని, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావును సంప్రదించగా రూ.13.05 కోట్ల మేరకు నిధులు మంజురైనట్లు తెలిపారు. లాలాపేటలో అర్బన్ కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్ ప్రాంగణంలో 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటుకు అనుమతిచ్చి, నిధు లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇక మనికేశ్వరి నగ ర్‌లో ఆసుపత్రిని నిర్మించాలన్న స్థానికుల అభిమతాన్ని మంత్రి కేటీఆర్ సమక్షంలో ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్‌తో చర్చలు నిర్వహి ంచినట్లు, ఉస్మానియా యూనివర్సి టీ నుంచి ఈ ఆస్పత్రి ఏర్పాటుకు లాంఛనంగా అనుమతిని సాధించామని పద్మారావుగౌడ్ వివరించారు. ఈ ఆసుపత్రి ఉస్మానియా యూనివ ర్సిటీ విద్యార్థులు, సిబ్బందికి ఉపకరించేలా తీర్చి దిద్దుతామన్నారు. అదే విధంగా ఉస్మానియా యూని వర్సిటీలో ట్రాఫిక్ రద్దీని నివారించే ందుకు యూనివర్సిటీ అధికారులు వివిధ ప్రతిపాదనలు చేశారని, అడిక్‌మెట్ నుంచి విద్యానగర్ వైపు దాదాపు 1.20 కిలోమీటర్ల దూ రంలో రూ.16 కోట్ల ఖర్చుతో కొత్త అప్రోచ్ రోడ్డు నిర్మించాలని విజ్ఞప్తి మేరకు మంత్రి కేటీఆర్‌ను సంప్ర దిం చామని దానికి ఆయన ఆమోదాన్ని తెలిపినట్లు, నిధు లు కూడా మంజూరు చేశామని తెలిపారన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ సదుపాయాలను కల్పిస్తున్నామని, కొన్ని రోజుల క్రితమే సితాఫలమండీ కుట్టి వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రి కొత్త భవనాల నిర్మాణానికి రూ.12 కోట్లు, సితాఫలమండీ ప్రభుత్వ స్కూల్, కాలేజి భవనాల నిర్మాణానికి రూ.30 కోట్ల మేరకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు సామల హేమ, యువ నేతలు కిషోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్(ఎల్ఓసీ) అందజేత

అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన కె.శిరీష గత కొంత కా లంగా అనారోగ్యంతో బాధపడుతుంది. నిరుపేదలకు మంచి వైద్యాన్ని అందించేందుకు తన వంతు కృషిలో భా గంగా పద్మారావు గౌడ్ సోమవారం శిరీషకు సీఎం ఆర్ ఎఫ్ ద్వారా మంజురైన నిధుల పత్రం (ఎల్ఓసీ) రూ.2 లక్షల 50 వేలను లబ్దిదారురాలికి అందించారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు తీగుళ్ళ త్రినేత్ర గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వర్ష బీభత్సం

హిమాచల్ ప్రదేశ్‌లో 50మంది మృతి

- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- కొట్టుకుపోయిన రైల్వే లైన్లు
- కూలుతున్న కొండచరియలు



షిమ్లా : భారీ వర్షాలు, వరదలు హిమాచల్ ప్రదేశ్‌లో బీభత్సం సృష్టిస్తున్నాయి. కొండ చరియలు ఎక్కడికక్కడ కూలుతున్నాయి. నదులు, వాగులు పొంగుతుండటంతో పలు ప్రాంతాల్లో రైల్వే లైన్లు కొట్టుకుపోయాయి. అధికారిక సమాచారం ప్రకారం సోమవారం సాయంత్రానికి వర్షాలు, వరదలు బారిన పడి 50 మంది మరణించారు. ఇరవై మంది ఆచూకీ తెలియలేదు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. వర్ష బీభత్సం నేపథ్యంలో స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మంగళవారం నాడు ఎటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాజధాని నగరం సిమ్లాలోని సమ్మర్‌హిల్ వద్ద సోమవారం ఉదయం శివాలయం ఒకటి కూలిపోయింది. ఈ ఆలయ శిధిలాల్లోంచి సాయంత్రానికి తొమ్మిది మంది మృత దేహాలను వెలికి తీశారు. మరికొందరు శిధిలాల కింద ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఫాగ్లి ప్రాంతంలోని రబల్ వద్ద మరో ఆలయం కూడా కూలిపోయింది. ఈ శిధిలాల కింద చిక్కుకుని ఐదుగురు మరణించారు. రెండు చోట్ల పెద్ద ఎత్తున సహాయ చర్యలు చేపట్టారు. ఎస్‌డిఆర్‌ఎఫ్, ఎన్‌డిఆర్‌ఎఫ్,ఐటిబిపిలతో పాటు రాష్ట్ర పోలీసులు ఈ కార్యక్రమాల్లో నిమగ్నమైనారు. శనివారం రాత్రి నుండి ఇక్కడ వర్షాలు ప్రారంభం కాగా, 18వతేది వరకు తీవ్ర స్థాయిలో కురిసే అవకాశం ఉందని ఐఎండి హెచ్చరించింది. హిమాచల్ ప్రదేశ్‌లోని 12 జిల్లాలకు గానే 9 జిల్లాల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఈ హెచ్చరికల్లో ఐఎండి పేర్కొంది. ఐదు జిల్లాలకు మంగళవారం నాటికి ఎల్లో వార్నింగ్‌ను జారీ చేసింది.

భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో రాజధానికి దారితీసే ప్రధాన రహదారితో పాటు 621 రోడ్లు దెబ్బతిన్నాయి. కొండ రాళ్లను తొలగించడం సాధ్యంకాకపోవడంతో ఈ అన్ని రోడ్ల మీద రాకపోకలు నిలిచిపోయాయి. రాష్ట్ర వ్యాప్తంగా 752 రోడ్లను మూసివేసినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి సుఖ్‌విదుర్ సింగ్ ఉన్నతాధికారులతో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొద్దిరోజుల పాటు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం సాయంత్రం వరకూ కాంగ్రా ప్రాంతంలో 273 మీమీ వర్షపాతం నమోదయింది. ధర్మశాలలో 250 మీమీ వర్షపాతం, సుందర్‌నగర్‌లో 168 మీమీ, మండిలో 140 మీమీ, జుబర్హత్తిలో 132 మీమీ, షిమ్లాలో 126 మీమీ, బెర్తిన్‌లో 120 మీమీ, ధౌలకొంలో 111 మీమీ, నహన్‌లో 107 మీమీ వర్షాపాతం నమోదయింది.

7వేల కోట్ల ఆస్తి నష్టం

ప్రస్తుత వర్షా కాలం ప్రారంభమైన తరువాత ఇప్పటివరకు తమ రాష్ట్రంలో 7,171 కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్లు హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. జూన్ 24 నుంచి ఇప్పటి వరకూ ఈ మేరకు నష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. 170 వరకూ కొండచరియలు విరిగిపడిన, పిడిగులు పడిన సంఘటనలు జరిగినట్లు చెప్పారు. ఈ వర్ష కాలంలో 9,600 ఇళ్లు పాక్షికంగా లేదా పూర్తిగా ధ్వంసమయ్యాయని తెలిపారు.

బీహార్ కుల ప్రాతిపదిక సర్వేపై 18న సుప్రీం విచారణ

న్యూఢిల్లీ : బీహార్‌లో కులాల ప్రాతిపదికన సర్వే చేపట్టడానికి అనుమతిస్తూ ఆగస్టు 1వ తేదీన పాట్నా హైకోర్టు జారీ చేసిన ఆదేశాలపై విచారణను సుప్రీం కోర్టు ఆగస్టు 18కి వాయిదా వేసింది. ఈ ఆదేశాలను సవాలు చేస్తూ దాఖలైన అన్ని పిటిషన్లను ఒకే రోజు అంటే 18న విచారిస్తామని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టిలతో కూడిన బెంచ్ పేర్కొంది. ఎన్‌జిఓ 'ఏక్ సోచ్ ఏక్ పార్యాస్' సంస్థ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. మూడు రోజుల్లోగా కులాల ప్రాతిపదిక సర్వేను పూర్తి చేయాల్సిందిగా ఆగస్టు 1వ తేదీ అర్ధరాత్రి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని పిటిషనర్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. అన్నిఅంశాలను అదే రోజు విచారిస్తామని, అప్పటికల్లా న్యాయమూర్తులు కూడా హైకోర్టు తీర్పును కూలంకషంగా పరిశీలించాలని బెంచ్ కోరింది. పిటిషనర్ల తరపు న్యాయవాది అయిన సీనియర్ అడ్వకేట్ ముకుల్ రోహతగి మాట్లాడుతూ, ఈ అంశం కోర్టు పరిశీలనలో వున్నందున ఈలోగా సర్వే వివరాలు ప్రచురించవద్దని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాల్సిందిగా కోరారు. అలా చేసినట్లైతే ఎదుటి పక్షం వాదనలు వినకుండా సర్వేపై పరోక్షంగా స్టే విధించినట్లవుతుందని జస్టిస్ ఖన్నా పేర్కొన్నారు.

నియంత పాలనను అంతం చేస్తాం

- ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం కేసీఆర్ నియంత పాలనను అంతం చేస్తామని స్వాతంత్ర్య దినోత్సవం వేళ శపథం చేయాలని బీయస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొన్ని మీడియా సంస్థలపై ప్రభుత్వం ఆంక్షలు విధించడాన్ని ఆయన ట్విట్టర్ వేదికగా ఖండించారు. చీకటి జీవోలు తెచ్చి, చీకటి పాలన సాగిస్తున్న కేసీఆర్‌ను వచ్చే ఎన్నికల్లో గద్దె దించాలని కోరారు.

ఎంవీఏ ఐక్యంగా ఉంది : శరద్ పవార్

ముంబయి : మహారాష్ట్రలోని ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అఘాడి (ఎంవీఏ)లో ఎలాంటి గందరగోళం లేదని, ఐక్యంగా ఉందని ఎన్సీపీ అధ్యక్షులు శరద్ పవార్ సోమవారం స్పష్టం చేశారు. ఈ నెల 31, సెప్టెంబరు 1 తేదీల్లో ముంబయిలో జరిగే ఇండియా కూటమి సమావేశాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. సమావేశం నిర్వహించే బాధ్యతలను తను, ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర పీసీసీ అధ్యక్షులు నానా పటోలే తీసుకున్నట్లు చెప్పారు. సమావేశం విజయవంతంగా జరిగేటట్లు చూస్తామని అన్నారు. ఇటీవల శరద్ పవార్‌తో ఎన్సీపీ చీలక నేత, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ భేటీ జరిగిన తరువాత నుంచి వస్తున్న అనేక ప్రశ్నలకు శరద్ పవార్ పై విధంగా సమాధానం ఇచ్చారు.

మయన్మార్‌లో విరిగిపడిన కొండచరియలు

- 30మంది గల్లంతు
- కొనసాగుతున్న సహాయ చర్యలు

యాంగాన్ : ఉత్తర మయన్మార్‌లోని పచ్చల గనిలో కొండచరియలు విరిగిపడడంతో 30మంది గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. మయన్మార్‌లో అతిపెద్ద నగరమైన యాంగాన్‌కు 950కిలోమీటర్ల దూరంలో పర్వత ప్రాంతమైన హప్‌కంత్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ ఏరియాలో అతి పెద్దవైన, ఆకర్షణీయంగా వుండే పచ్చల గనులు వున్నాయి. పచ్చలు తవ్వేందుకు మొత్తంగా 30మంది గనుల్లోకి వెళ్ళారు. ఆదివారం తెల్లవారు జామున 3.30గంటలకు ఈ ప్రమాదం సంభవించింది. ఆదివారం రాత్రి ఆ పక్కనే గల మన్నా గ్రామంలో కొండచరియలు విరిగిపడడంతో కూలీలందరూ ఆ ధాటికి సరస్సులోకి కొట్టుకుపోయారు. గ్రామానికి సమీపంలో మట్టి పెళ్ళలు, శిధిలాలు, పెద్ద మొత్తంగా పడ్డాయని, వాటితో కలిసి దాదాపు వెయ్యి అడుగుల లోతు వున్న ఆ సరస్సులోకి కార్మికులు కొట్టుకుపోయారని చెప్పారు. 34 మంది గల్లంతైనట్లు నిర్ధారించినట్లు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న అధికారి తెలిపారు. సోమవారం చెరువు దగ్గర స్థానిక సహాయ బృందాలు పనిచేస్తున్నాయి. 8మంది కార్మికులు గాయపడ్డారు, వారిని ఆదివారం స్థానిక ఆస్పత్రికి తరలించారు. గల్లంతైన వారిలో ఎక్కువమంది పురుషులే. ఇలాంటి సంఘటనలు ఏడాది పొడవునా ఇక్కడ జరుగుతునే వుంటాయి. మైనింగ్ కంపెనీలు భారీ యంత్రాలతో తవ్వి వదిలివేసిన ప్రాంతాల్లో ఈ కార్మికులు సొంతంగా తవ్వకుంటూ వుంటారు. పచ్చల ముక్కలు ఏరుకోవడమే వారి జీవనాధారంగా వుంటుంది. ఆ ప్రాంతాల్లోనే వారు నివాసముంటారు. 2020 జులైలో ఇదే ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి 162మంది చనిపోయారు.

17 నుంచి ల్యాబ్ టెక్నీషియన్ల సమ్మె

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ల్యాబ్ టెక్నీషియన్లు ఈనెల 17 నుంచి సమ్మె చేయబోతున్నారు. ఈ మేరకు సోమవారం ఎన్‌హెచ్‌ఎం ల్యాబ్ టెక్నీషియన్ల అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ ఆరోగ్య పథకం పరిధిలో 620 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 550 మంది ఫార్మాసిస్టులు, 2,600 మంది స్టాఫ్ నర్సులు, 4,500 మంది సెకెండ్ ఏఎన్‌ఎంలు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎన్‌హెచ్‌ఎం డాక్టర్లకు వెయిటేజీ ఇచ్చి రెగ్యులర్ చేసినట్టుగానేతమను కూడా చేయాలని పలుమార్లు అధికారులు, మంత్రులను కోరినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సమ్మె చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇక రోగులకు వివిధ రకాల రక్తపరీక్షలు, టీబీ, మలేరియాతో పాటు కోవిడ్ టెస్టులను కూడా నిర్వహించబోమని స్పష్టం చేశారు.

జహీరుద్దీన్ అలీఖాన్ మృతి తీరని లోటు

- సంతాపసభలో అజీజ్‌పాషా, కె.శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



అభ్యుదయ, లౌకికవాది సీనియర్ జర్నలిస్టు సియాసత్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్ మరణం సమాజానికి తీరని లోటని 'తన్ ఇన్సాఫ్' జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్ పాషా, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. 'జహీరుద్దీన్ అలీ ఖాన్' సంతాప సభను సోమవారం హైదరాబాద్‌లోని మగ్దుం భవన్ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అజీజ్ పాషా మాట్లాడుతూ.. జహీరుద్దీన్ అలీఖాన్ ఒక సామాజిక సేవకుడనీ, ఆయనకు విస్తృతమైన సంబంధాలుండేవని చెప్పారు. రవీశ్ బర్కాదత్ లాంటి ప్రముఖ జర్నలిస్టులతో నిత్య సంబంధాలుండేవన్నారు. సమాజ అభ్యున్నతి కోసం ఆయన పరితపించేవారనీ, వేలాది మంది యువతకు కంప్యూటర్, స్వయం ఉపాధి శిక్షణ ఇప్పించారని కొనియాడారు. దేశానికి కమ్యూనిస్టుల అవసరం ఎంతో ఉందని ఆయన విశ్వసించేవారన్నారు. భారతదేశం అభ్యున్నతి చెందాలనీ, మతోన్మాద రాజకీయాలను తీవ్రంగా వ్యతిరేకించేవారని గుర్తుచేశారు. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు లభించాలని పరితమించేవారన్నారు. మణిపూర్ ఘటనపై ప్రధాని మోడీ పార్లమెంట్‌కు ఇచ్చిన సమాధానాన్ని అందరూ చూశారనీ, ప్రతిపక్షాలను అవహేళ న చేస్తూ మాట్లాడారని విమర్శించారు. దేశానికి మంచిరోజులు రావాలంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అబిద్ అలీ ఖాన్ ప్రారంభించిన సియాసత్ ఉర్దూ దినపత్రిక లౌకక వాదానికి కట్టుబడి ఉన్నదన్నారు. అబీద్ అలీ ఖాన్ తర్వాత జాహెద్ అలీఖాన్, ఆ తర్వాత జహీరుద్దీన్ అలీఖాన్ ఆ విలువలను కొనసాగించారని కొనియాడారు. ఆయన నిరంతరం ప్రజల కోసం పరితపించేవారన్నారు. పత్రికలన్నీ ఏకపక్షంగా వార్తలు ప్రచురించడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేసేవారన్నారు. ఆయన అందరికీ మంచి స్నేహితుడనీ, ఆయన మరణం సామాజిక ఉద్యమాలకు, ప్రజాస్వామ్యానికి పూడ్చలేని లోటని అభివర్ణించారు. కార్యక్రమంలో అవాజ్ నాయకులు అబ్దుల్ సత్తార్, ఇన్సాఫ్ హైదరాబాద్ అధ్యక్షుడు షేక్ నదీమ్, సలాం ఉల్లాఖాన్, నవాజ్, మునీర్, తదితరులు పాల్గొన్నారు.

కుకీలకు ప్రత్యేక పరిపాలనకు వ్యతిరేకంగా

- ఈ నెల 21న మణిపూర్ అసెంబ్లీలో తీర్మానం?
- సీఎం బీరేన్‌కు ఎనిమిది మంది నాగా ఎమ్మెల్యేల మద్దతు

ఇంఫాల్ : ఈ నెల 21న జరిగే మణిపూర్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశానికి ముందు ఎనిమిది మంది నాగా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి ఎన్ బీరేన్ సింగ్‌కు తమ మద్దతును ప్రకటించడం విశేషంగా మారింది. కుకీలకు ప్రత్యేక పరిపాలన అనే డిమాండ్‌కు వ్యతిరేకంగా ఈ అసెంబ్లీ సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టనున్నట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రికి నాగా ఎమ్మెల్యేలు మద్దతు ప్రకటించారు. మూడు నెలలు పై నుంచి మణిపూర్‌లో హింసాకాండ చెలరేగుతున్న సంగతి తెలిసిందే. ఇలాంటి పరిస్థితుల్లో కుకీలకు ప్రత్యేక పరిపాలన కావాలనే డిమాండ్ ఊపందుకుంది. దీనిని మెయితేలు వ్యతిరేకిస్తున్నారు. కుకీల డిమాండ్‌కు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం పెట్టాలని మెయితే గ్రూపునకు చెందిన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ భావిస్తున్నారు. బీరేన్ సింగ్‌కు ఎనిమిది మంది నాగా ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. కుకీలకు ప్రత్యేక పరిపాలన వద్దని పేర్కొంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి వినతిపత్రం కూడా అంద చేశారు. అసెంబ్లీల్లో వివిధ పార్టీల నుంచి మొత్తం 10 మంది నాగా ఎమ్మెల్యేలు ఉన్నారు. నాగా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి మద్దతు తెలపడంపై నాగాల సంఘాలు ఎమ్మెల్యేలపై విరుచుకుపడుతున్నాయి. ఎమ్మెల్యేల చర్య 'నాగా ప్రజల సామూహిక మనోభావాలను తిరస్కరించింది' అని యూఎన్‌సీ విమర్శించింది. ఎమ్మెల్యేల చర్య బాధ, దిగ్భ్రాంతి కలిగించిందని మరో సంస్థ తెలిపింది.

బతుకమ్మ సంబురాలకు భారత జాగృతి సన్నాహాలు

- గాయకులతో కలిసి బతుకమ్మ పాటను పాడిన కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బతుకమ్మ సంబరాలకు భారత్ జాగృతి సన్నాహాలు మొదలుపెట్టింది. ఆ సంస్థ ఆధ్వర్యంలో రాబోతున్న బతుకమ్మ పాటకు సంబంధించిన ఒక వీడియోను బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సామాజిక మాధ్యమాల్లో సోమవారం విడుదల చేశారు. ప్రముఖ గాయకులు తేలు విజయ, పద్మావతి, మౌనిక యాదవ్, సౌమ్యతోపాటు భారత్ జాగృతి సాంస్కృతిక విభాగం జాతీయ కన్వీనర్ కోడారి శ్రీనుతో కలిసి కవిత పాట పాడడం వీడియోలో కనిపించింది. ఆ యాప్‌లో ఇప్పటికే దాదాపు 150 బతుకమ్మ పాటలు ఉన్నాయి. ప్రజల సహకారంతో అరుదైన , ప్రాచీన, కొత్తగా పూర్తి చేసిన బతుకమ్మ పాటలను సేకరిస్తోంది. అలాంటి పాటలను భారత్ జాగృతితో పంచుకోవడం కోసం ప్రత్యేక వాట్సాప్ నంబర్ కూడా కేటాయించింది. 89856 99999 నెంబర్‌కి వాట్సాప్ ద్వారా ఆ పాటలను పంపించాలని కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. అంతేకాక తమకు ఇష్టమైన బతుకమ్మ పాటలను సామాజిక మాధ్యమాల్లో భారత్ జాగృతికి ట్యాగ్ చేస్తూ పోస్టులు చేయాలని పిలుపునిచ్చారు. బతుకమ్మ పాటలు సేకరణ, రూపకల్పనలో క్రియాశీలకంగా వ్యవహరించిన భారత్ జాగృతి సాంస్కృతిక విభాగం జాతీయ కన్వీనర్ కొడారి శ్రీనును ఆమె అభినందించారు.

ఐటీ చెల్లించే వారి సంఖ్య పడిపోయింది

- నాలుగేండ్లలో 1.3 కోట్లకు తగ్గిన వైనం
- కేంద్ర గణాంకాల్లో వెల్లడి

న్యూఢిల్లీ : దేశంలో ఆదాయపు పన్ను(ఐటీ) చెల్లించే వారి సంఖ్య గణనీయంగా పడిపోయింది. గత నాలుగేండ్లలో ఆదాయపు పన్ను రిటర్న్‌లు దాఖలు చేసిన వారి సంఖ్య పెరగగా, వాస్తవానికి ఆదాయపు పన్ను చెల్లించే వారి సంఖ్య తగ్గింది. కేంద్ర ప్రభుత్వ గణాంకాలే దీనిని వెల్లడిస్తున్నాయి. గతనెల 24న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గత నాలుగేండ్లలో ఆదాయపు పన్నును దాఖలు చేసిన వ్యక్తుల సంఖ్య జీరో లయబిలిటీ ఉన్న రిటర్న్‌ల సంఖ్యపై డేటాను లోక్‌సభ ముందు సమర్పించారు.కేంద్ర గణాంకాల ప్రకారం.. ఐటీ రిటర్న్‌లు దాఖలు చేసిన వ్యక్తుల సంఖ్య 2019-2020లో 6.47 కోట్ల మంది నుంచి 2022-23 నాటికి 7.40 కోట్లకు పెరిగింది. అయితే, 2020-21లో ఆదాయపు పన్ను రిటర్నులు జీరో లయబిలిటీ ఉన్న వ్యక్తుల సంఖ్య బాగా పెరిగింది. తర్వాతి సంవత్సరాల్లో కూడా ఇదే ధోరణి కొనసాగింది. ఇది 2019-20లో 2.90 కోట్ల మందికి పైగా ఉంటే, 2022-23లో 5.15 కోట్ల మందికి పైగా చేరారు. 2019-20లో 3.57 కోట్ల మంది ఆదాయపు పన్ను రూపంలో డబ్బు చెల్లించగా, 2022-23 నాటికి ఆ సంఖ్య 2.23 కోట్లకు తగ్గింది

.కోవిడ్ -19 మహమ్మారి ఆదాయాన్ని తగ్గించిందనీ, వ్యాపారాలు మందగించాయనీ, దీని కారణంగా 2020-21 నుంచి జీరో పన్ను దాఖలు సంఖ్య పెరగవచ్చని చెన్నైకి చెందిన పన్ను నిపుణుడు విక్రమ్ ఆర్ చెప్పారు. గ్రాంట్ థార్న్‌టన్ భారత్‌లో భాగస్వామి అయిన అఖిల్ చందనా మాట్లాడుతూ.. పన్ను పరిధిలోకి రాని మొదటిసారి పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరగడం వల్ల ఆదాయపు పన్ను చెల్లించే వ్యక్తుల సంఖ్య తగ్గిందని అన్నారు.

బలవంతపు చర్యలు చేపట్టవద్దు !

హైదరాబాద్ వర్సిటీ ప్రొఫెసర్‌కు రక్షణ కల్పించిన సుప్రీం

న్యూఢిల్లీ : హైదరాబాద్ యూనివర్సిటీ ప్రొఫెసర్, విద్యావేత్త ఖామ్ ఖాన్ సువాన్ హసింగ్‌పై ఎలాంటి బలవంతపు చర్యలు చేపట్టకుండా సుప్రీం కోర్టు సోమవారం ఆయనకు రెండు వారాలు రక్షణ కల్పించింది. మణిపూర్‌లో చోటు చేసుకుంటున్న పరిణామాలపై ఆన్‌లైన్ వార్తా పోర్టల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చిన నేపథ్యంలో ఆయనపై నేరపూరితమైన చర్యలు తీసుకోకుండా సుప్రీం ఈ ఆదేశాలు జారీ చేసింది. మణిపూర్‌లోని సంబంధిత కోర్టు నుండి తగు రీతిలో ఉపశమనం పొందడానికి హసింగ్‌కు ఊపిరి పీల్చుకోవడానికి కొంత సమయం దొరుకుతుందని ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ పేర్కొంది. శతృత్వాన్ని పెంపొందించడం, తప్పుడు ప్రకటనలు చేయడం, మతపరమైన మనోభావాలను రెచ్చగొట్టడంతో సహా ఐపిసి కింద పలు అభియోగాలను ఆయనపై మోపారు. మీడియ ఇంటర్వ్యూ ప్రాతిపదికగా తనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారని జులై 6న సోషల్‌మీడియా ద్వారా తెలుసుకుని దిగ్భ్రాంతికి లోనయ్యానని హసింగ్ చెప్పారు. ఆ తర్వాత ఇంఫాల్ ఈస్ట్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ (సిజెఎం) హసింగ్‌కు సమన్లు జారీ చేసింది. తాను భారత పౌరుడిని కానని అంటూ తనపై వచ్చిన నిరాధార ఆరోపణలనుండి రక్షణ కల్పించాల్సిందిగా ప్రొఫెసర్, న్యాయ స్థానాన్ని అర్థించారు.

డిప్రెషన్‌లో ఉన్న పిల్లలకు ప్రత్యేక హెల్ప్ లైన్

- జస్టిస్ అభినంద్ కుమార్ షావలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డిప్రెషన్‌లో ఉన్న పిల్లల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని హైకోర్టు న్యాయమూర్తి, తెలంగాణ జుడీషియల్ అకాడమీ అధ్యక్షులు జస్టిస్ అభినంద్ కుమార్ షావలి సూచించారు. సోమవారం సికింద్రాబాద్‌లో తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ తెలంగాణ స్టేట్ జుడీషియల్ అకాడమీ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన ఒక రోజు రిఫ్రెషర్ ట్రెనింగ్ ప్రోగ్రాంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, నివాస ప్రాంతాల్లో క్రీడా మైదానాలకు ప్రాధాన్యతనివ్వాలని కోరారు. పిల్లలకు విద్యతో పాటు నైతిక విలువలను బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.శ్యామ్ కోషి, జస్టిస్ టి.వినోద్ కుమార్, తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎస్.గోవర్ధన్ రెడ్డి, జుడీషియల్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.వెంకట్ రామ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ భారతి హోళీకేరి తదితరులు పాల్గొన్నారు.

పురుష అభ్యర్థులకు అర్హత కల్పించాలి

- టీఎన్ఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఎంపీహెచ్‌ఏ) ఉద్యోగ నియామకాల్లో పురుష అభ్యర్థులకు కూడా అవకాశం కల్పించాలని తెలంగాణ నర్సింగ్ సమితి (టీఎన్ఎస్) కోరింది. ఈ మేరకు సమితి రాష్ట్ర అధ్యక్షులు కె.ధనుంజయ తెలంగాణ మెడికల్, హెల్త్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మెన్‌కు వినతి పత్రం సమర్పించారు. ఎంపీహెచ్‌ఏ (మేల్) అభ్యర్థులు 2004 నుంచి శాశ్వత ఉద్యోగాల ప్రకటన కోసం ఎదురు చూస్తున్నారని గుర్తుచేశారు. ఇటీవల బోర్డు నుంచి వచ్చిన నోటిఫికేషన్‌లో పురుష అభ్యర్థులకూ అవకాశం కల్పించాలని కోరారు.

గ్రూప్-3 దరఖాస్తుల సవరణకు అవకాశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-3 దరఖాస్తుల్లో సవరణలకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) అవకాశం కల్పించింది. ఈనెల 16 నుంచి 21వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను సవరణ చేసుకోవచ్చని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక అభ్యర్థి ఒకసారి మాత్రమే సవరణ చేసుకోవాలని సూచించారు. తెలంగాణ తొలి గ్రూప్-3 ద్వారా 1,388 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ గతేడాది డిసెంబర్ 30న నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,36,477 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు.

ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మెన్‌గా డాక్టర్ డీ.ఎన్.సుధాకర్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మెన్‌గా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ డీ.ఎన్.సుధాకర్ రావు నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. 1974లో ఎంబీబీఎస్ పూర్తి చేసిన ఆయన పలు కోర్సుల్లో ఉన్నతాభ్యసం చేశారు. ప్రస్తుతం గాంధీ మెడికల్ కాలేజీ ఎండోక్రెనాలజీ విభాగాం అధిపతిగా సేవలందిస్తున్నారు. 2014లో ఎండక్రెనాలజీలో లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డుతో పాటు 2016 జులైలో డయాబెటీస్ లో లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డును ఆయన అందుకున్నారు.

మోడీ సర్కారు చేసిన అప్పు కనిపించట్లేదా?

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ అప్పులపై మాట్లాడుతున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డికి తొమ్మిదేండ్లలో మోడీ సర్కారు చేసిన రూ.100 లక్షల కోట్ల అప్పు కనిపించడం లేదా? అని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ ప్రశ్నించారు. సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ సర్కారుకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూడలేకే బీజేపీ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రానికి ఒక్క రూపాయి నిధులు తీసుకురావడం తెలియని కిషన్‌రెడ్డికి.. నిందలేయడం మాత్రం బాగా వచ్చని ఎద్దేవా చేశారు. రాష్ట్ర సర్కార్ తీసుకువచ్చిన అప్పుతో ప్రపంచమే అబ్బురపడేలా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి సాగునీరు అందిస్తున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అప్పుతో ఏం సాధించారో చెప్పగలరా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సర్కార్ రూ. 7వేల కోట్ల భూములు అమ్మిందని గగ్గోలు పెట్టే బీజేపీ నేతలకు లక్ష కోట్ల ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ అమ్మితే కనిపించడం లేదా? అని నిలదీశారు. 14 మంది ప్రధాన మంత్రులు రూ.55 లక్షల కోట్ల అప్పు చేస్తే.. తొమ్మిదేండ్లలో ప్రధాని మోడీ ఒక్కడే 100లక్షల కోట్ల అప్పు చేశాడనే విషయం కండ్లకు కనబడటం లేదా? అని ప్రశ్నించారు.

ఎడెల్విస్ టోక్యో లైఫ్ వారి 12-సంవత్సరాల అభివృద్ధి, కస్టమర్ సెంట్రిసిటీ ఆవిష్కరణల ప్రయాణం

నవతెలంగాణ-హైదరాబాద్ : ప్రజల కలలు మరియు ఆకాంక్షలను రక్షించడముపై అచంచల దృష్టితో, కొత్త-తరం జీవిత బీమా సంస్థ అయిన ఎడెల్విస్ టోక్యో లైఫ్, వ్యాపారములో గత 12 సంవత్సరాలకు పైగా అభివృద్ధి, ఆవిష్కరణ మరియు కస్టమర్ సెంట్రిసిటీలకు సంబంధించి ఆకట్టుకునే ట్రాక్ రికార్డ్ ను ఏర్పరచుకుంది. ఎఫ్?వై 2022-2023లో, ఈ సంస్థ రూ. 502 కోట్ల వ్యక్తిగత ఏపిఈ పోస్ట్ చేయటానికి ఒక్కోసంవత్సరం 20% అభివృద్ధి రికార్డ్ చేసింది. ప్రారంభం నుండి, ఈ సంస్థ 44% సిఏజిఆర్ తో అభివృద్ధి చెందింది.

బహుభాషా జూణ కోర్సులను ప్రారంభించడానికి IITM ప్రవర్తక్‌తో GUVI భాగస్వాములు

నవతెలంగాణ-హైదరాబాద్ : UVI గీక్ నెట్‌వర్క్ ప్రైవేట్ లిమిటెట్ అనేది HCL గ్రూపు యొక్క ప్రముఖ ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్, ఇదిసివిల్, మెకానికల్ ఇంజనీర్ల కోసం ప్రత్యేకంగా క్రమబద్ధీకరించిన రెండు అద్భుతమైన కంప్యూటర్-ఎయిడెడ్ డిజైన్ కోర్సులను పరిచయం చేస్తుంది. ఈ ఇండస్ట్రీ-సర్టిఫైడ్ ప్రోగ్రామ్‌లుIITM ప్రవర్తక్ మరియు ఆటోడెస్క్‌లచే ఆమోదించబడ్డాయి అదేవిధంగా తగు పైథాన్ నైపుణ్యాలను ఉపయోగించి రూపొందించిన అత్యాధునిక CAD ఆటోమేషన్‌తో అభ్యాసకులను వారి వారి రంగాలలో ఉన్నతస్థాయికి చేరుకునేందుకు సన్నద్ధం చేస్తాయి. GUVI యొక్క వినూత్న విధానమైన భాషా సమ్మేళనం అనేది ఈ కోర్సులలోఉన్నప్రత్యేకత, ఈ ప్రత్యేకతే అభ్యాసకులు ఆంగ్లం, తమిళంలో కోడింగ్‌తో నిమగ్నమయ్యేలానిజమైన బహుభాషా అభ్యసన అనుభవాన్ని ప్రోత్సహిస్తుంది.

భారతదేశ ఆర్థిక వ్యవస్థ సృష్టికర్త తదుపరి విజయ తరంగాన్ని నడిపిస్తుంది: యూట్యూబ్

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలో స్థానికీకరించిన సంస్కరణలను జారీ చేస్తున్న గత 15 ఏళ్లను స్మరించుకుంటూ, భారతీయ సృష్టికర్తల చాతుర్యం మరియు అభివృద్ధి చెందుతున్న అభిమానుల ప్రాధాన్యతలతో పాటు సృష్టి, వినియోగం మరియు పాప్ సంస్కృతిలో గణనీయమైన పోకడలను ఎలా రూపొందించిందనే అంశమై యూట్యూబ్ ప్రత్యేకమైన అభిప్రాయాలను పంచుకుంది. ఇది 2008 నుంచి, క్రియేషన్ సాధనాల విస్తరణ, పర్సనలైజ్ వీక్షణకు ప్రాధాన్యత పెరగడంతో, భారతదేశంలో సృజనాత్మక ఎంటర్‌ప్యూనర్లు సృజనాత్మక వ్యక్తీకరణలకు కొత్త సరిహద్దులను అన్వేషించి, విజయాలను దక్కించుకుంటున్నారు.

భారతదేశంలో లుపిన్ డిజిటల్ హెల్త్ డిజిటల్ హార్ట్ ఫెయిల్యూర్ క్లినిక్

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలోని ప్రముఖ కార్డియాక్ డిజిటల్ థెరప్యూటిక్స్ కంపెనీగా పేరు తెచ్చుకుంది లుపిన్ డిజిటల్ హెల్త్ . లుపిన్ డిజిటల్ హెల్త్ ఇవాళ.. భారతదేశంలోనే తొలిసారిగా లైఫ్ ను (LyfeTM) డిజిటల్ హార్ట్ ఫెయిల్యూర్ క్లినిక్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. గుండెకు సంబంధించిన వ్యాధులతో ఇబ్బంది పడుతూ, అకస్మాత్తుగా వచ్చే గుండెపోటుకు గురయ్యే బాధితుల్ని రక్షించేందుకు ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. దీనిద్వారా హృద్రోగులకు గుండెపోటు రాగానే వారి ఇళ్లలోనే కార్డియాలజిస్ట్ లు మరియు సంరక్షకుల ఆధ్వర్యంలో వైద్యాన్ని అందించేవే ఈ అద్భుతమైన ఈ-క్లినిక్స్.